మాన్యుల్ గత నాటకరంగం పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

4 రాష్ట్రాల్లోనూ గెలుస్తాం: -మల్లికార్జున ఖర్గే 5లో

ఎథిక్స్ కమిటీ సిఫారసుల లీక్‌పై విపక్షాల ఫైర్

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 303 పేజీలు : 8+16 వెల : 8.00

## చౌహాన్, గెహ్లాట్, భాగేల్ భవిత తేలేది నేడే



### రాజస్థాన్, మధ్యప్రదేశ్ ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ

### రిసార్టు రాజకీయాలు షురూ

### మూడు రాష్ట్రాలలో తమదే విజయమంటున్న బిజెపి.. అదే ధీమాతో కాంగ్రెస్

**న్యూఢిల్లీ,డిసెంబరు 2:** దేశంలోని ఐదురాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీల ఎన్నికల్లో కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఆదివారం జరిగే కౌంటింగ్ నాలుగు రాష్ట్రాల్లోని అభ్యర్థుల్లో ఉత్కంఠను రేపుతోంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, ఛత్తీస్‌ఘర్, మిజోరమ్ రాష్ట్రాలకు పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఆదివారం ఓట్లలెక్కింపు నిర్వహించడాన్ని మిజోరమ్ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. క్రైస్తవులకు అత్యంత పర్వదినంగా మారిన ఆదివారం కాకుండా మరోరోజు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేయడంతో మిజోరమ్ ఓట్లలెక్కింపును నాలుగో తేదీకి మారుస్తు కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. కాంగ్రెస్‌కు ఛాన్స్ ఉన్న రాష్ట్రాల్లో రిసార్టు రాజకీయాలుప్రారంభం అయ్యాయి. తమతమ అభ్యర్థులందరినీ కేంద్రస్థావరాలకు రావాలని పార్టీలు ఆహ్వానాలు పంపించాయి. ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీకి ఛాన్స్ ఉన్న మధ్యప్రదేశ్; రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్‌లలో ఈసారి శిబిరాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. రిసార్టు రాజకీయాలు లేవని కర్ణాటక డిప్యూటిసిఎం డికె శివకుమార్ చెపుతున్నప్పటికీ బిజెపిని బిఆర్ఎస్‌ను అంత తక్కువగా అంచనా వేయకపోవడంతో శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇక ఫలితాల పరంగాచూస్తే ఐదోసారి ముఖ్యమంత్రి పదవిని చేపట్టేందుకు మధ్యప్రదేశ్‌లో ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఎంతో ధీమాతో ఉన్నారు. మబొత్తం 230 స్థానాల్లో మెజార్టీమార్కు 116 దాటి తమకు సీట్లు లభిస్తాయని చెపుతున్నారు. అలాగే రాజస్థాన్‌లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఎడ్జ్ ఉన్నప్పటికీ ఈసారి బిజెపి పుంజుకుంటుందన్న వాదనలున్నాయి. రాజస్థాన్ పార్టీలో ఉన్న కుమ్ములాటలు ఒకింత పార్టీ విజయావకాశాలను దెబ్బతీస్తాయని భావిస్తున్నా ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌మాత్రం ఈసారి కూడా అధికారం మాదేనన్న ధీమాతో ఉన్నారు. ఇక ఛత్తీస్‌ఘర్‌లో ముఖ్యమంత్రి భూపేష్ బాగెల్ తమ ప్రభుత్వం ఏర్పాటుఖాయం అన్న విశ్వాసంతో ఉన్నారు. పోటాపోటీగా సర్వేలున్నప్పటికీ కొంతమేర కాంగ్రెస్‌కే ఎక్కువ స్థానాలు వచ్చాయి. 48వరకూ బిజెపికి రావచ్చని, 53నుంచి 56వరకూ కాంగ్రెస్ పార్టీకే రాగలవని పార్టీశ్రేణులు అంచనాలు వేస్తున్నారు. ఇక తెలంగాణపరంగాచూస్తే ≫2

# మునిగేదెవరో! తేలేదెవరో?



హైదరాబాద్ ఎవి కాలేజీలో కౌంటింగ్ ఏర్పాట్ల దృశ్యం

### ఎడతెగని ఉత్కంఠ మధ్య నేడే ఓట్ల లెక్కింపు

### అనుకూల ఫలితం కోసం ఎవరి లెక్కల్లో వారు

### రౌండ్ రౌండ్‌కు ఆసక్తికరంగా ఫలితాలు

### కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత

### తొలుత భద్రాచలం ఫలితం?

### సిఎం కెసిఆర్, పిసిసి చీఫ్ రేవంత్ రెండు చోట్ల పోటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్2:** తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉత్కంఠంగా ఎదురు చూస్తున్న తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ మరి కొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. ఆదివారం సెలవు దినమైనా ఎన్నికల కౌంటింగ్ ఉండటంతో రాష్ట్ర ప్రజలంతా టీవీలకు అతుక్కుపోనున్నారు. జడ్జిమెంట్ డే కావడంతో అభ్యర్థుల్లో హైరానా మొదలైంది. మునిగేది ఎవరో? తేలేది ఎవరో? అంటూ ఆయా పార్టీల శ్రేణుల్లో టెన్షన్ నెలకొనింది. ఎగ్జిట్ పోల్స్‌పై మిశ్రమ స్పందనలు ఉన్నాయి. దీంతో అసలైన ఫలితాల వెల్లడి కోసం నేతలంతా ఎదురు చూస్తున్నారు. ఓటర్లు ఎవరి తల రాత ఎలా రాసారో ఆదివారం పటాపంచలు కానున్నాయి. 2కోట్ల 33 లక్షల మంది ఓటర్లు నేతల తల రాతలు రాశారు. రెండు రోజులుగా స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రంగా ఉన్న ఈవీఎంలన్నీ తెరుచుకోనున్నాయి. డిసెంబర్ 3న కౌంటింగ్ కేంద్రాలలో ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్లను లెక్కిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 49 ఓటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ≫2

## కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

### బాణాసంచా కాల్చడంపై నిషేధం

**హైదరాబాద్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి గురువారం జరిగిన ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఆదివారం జరగనుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయసాగారు. వాస్తవానికి ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద 144 సెక్షన్ గురువారం రాత్రి నుంచే అమలు చేస్తుండగా ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని ఆయా కేంద్రాలకు శనివారం నాడు అదనపు బలగాలను తరలించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భద్రతను ఆయా జిల్లాల ఎస్‌పి లు, కమిషనర్లు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భద్రతను డిజిపి కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు కూడా సమీక్షించి తగిన సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఏ పార్టీకి చెందిన వారు కూడా బాణాసంచా కాల్చడం లేదా మ్యూజిక్ వంటివి ≫2



గజ్వేల్‌లో కౌంటింగ్ కోసం చేసిన ఏర్పాట్లు

## రాత్రికి గజ్వేల్ ఫలితం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం సర్వం సిద్ధం చేశారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా గత నెల 30న నిర్వహించిన పోలింగ్ కౌటింగ్ కోసం సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల శివారు లోగల ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాలకు చెందిన కౌటింగ్ కోసం ఏర్పాట్లు చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఓట్ల లెక్కింపు కోసం వేర్వేరుగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో ఓట్ల లెక్కింపు కోసం ≫2

# రైతుబంధు నిధులు పక్కదారి!

### కాంట్రాక్టర్లకు అక్రమంగా చెల్లింపులు!

### ధరణి రికార్డులు తారుమారు!

### సిఇఓకు కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

### వికాస్‌రాజ్‌తో రేవంత్ బృందం భేటీ



శనివారం సిఇఓ వికాస్‌రాజ్‌కు వినతి పత్రం అందజేస్తున్న రేవంత్ బృందం

**హైదరాబాద్, డిసెంబర్ 2,ప్రభాతవార్త:** ధరణి రికార్డులు తామరుమారు చేయడంతోపాటు, రైతుబంధు నిధులు కాంట్రాక్టర్లకు మళ్ళిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని తెలంగాణ కాంగ్రెస్ నాయకలు ఆరోపించారు. తెలంగాణ ఎన్నికల కమీషనర్ వికాస్‌రాజ్‌ను శనివారం టిపిసిసిఅధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ప్రచారకమిటీచైర్మన్ మధుయాష్కీగౌడ్,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అంజన్‌కుమార్‌యాదవ్,మహేష్‌కుమార్‌గౌడ్,హర్కర వేణుగోపాల్, నింజన్, రోహిన్‌రెడ్డి,అనిల్‌యాదవ్ కలిసి వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉన్నాకూడా కాంట్రాక్టర్లకు అవుట్‌ఆఫ్ ప్రాతిపదికన డబ్బులు చెల్లిస్తున్నారు. రైతుబంధు పంపిణీని ఇసిఐ అనుమతించనందున ఆ నిధులు తెలంగాణ ప్రభుత్వం దారి మళ్ళించి డబ్బులు తీసుకొని కాంట్రాక్టర్లకు అందజేస్తుందని ఆరోపించారు. రైతుబంధు సంబంధించిన ఆరువేల కోట్ల రూపాయలు బిఆర్ఎస్‌అనుయాయులకు కిక్‌బ్యాక్‌తీసుకొని చెల్లించడానికి యోచిస్తున్నారని వారు ఆరోపించారు. గత రెండు మూడు రోజులుగా అక్రమపద్దతిలో చెల్లింపులు చేపట్టడానికి కసరత్తు జరుపుతున్నారని వారు ఎన్నికల కమీషన్ దృష్టికి తెచ్చారు. రంగారెడ్డి మేడ్చల్,సంగారెడ్డి జిల్లాలో గతంలో ఉన్న భూ రికార్డుల ప్రకారం అసైన్డ్ భూములను ఇప్పుడు ధరణి పోర్టల్ హక్కుదారులుగా మారుస్తున్నారని వివరించారు. ముఖ్యమంత్రి బినామీలకు ఈ భూమలు రాసిస్తున్నారనిపేర్కొన్నారు.

ప్రస్తుత బిఆర్ఎస్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడం జరుగుతన్నది. మేం ఇచ్చిన ఫిర్యాదు చీఫ్‌సెక్రటరీకి పంపాలని కాంగ్రెస్ నాయకులు ఇసిని కోరారు. హైదరాబాద్‌లో పలు చోట్ల రిగ్గింగ్ జరిగినట్లు అనుమానం ఉందని విచారణ జరుపాలని కోరారు. గెలిచిన అభ్యర్థిసర్టిఫికెట్‌ను చీఫ్ ఎలక్షన్ ఏజెంట్‌కు ఇవ్వాలని సిఇవోను కోరారు. అదేవిధంగా భారత ఎన్నికల కమీషనర్‌కు కూడా తెలంగాణ ప్రభుత్వం కమీషన్లు తీసుకొని నచ్చిన కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లిస్తున్నదని కొత్తగా ఎనికైన ప్రభుత్వం ప్రభుత్వ పర్యవేక్షణలో ఆర్థిక లావాదేవిలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం పంపించారు. వేలాది అసైన్డ్‌భూముల రికార్డులు ధరణి పోర్టల్ తారుమారు చేస్తున్నట్లు అనుమానం వఉందని వారు ఆరోపించారు. నాలుగు అంశాలపై ఫిర్యాదులు చేశారు.

# గెలుపు ధీమాతో కెసిఆర్

### 70 నుంచి 75 సీట్లతో అధికారంలోకి వస్తాం: స్పీకర్ పోచారం

### 70 సీట్లకు పైగా గెలుస్తాం: బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

### ప్రగతి భవన్‌కు రంగులు వేస్తున్నారంటూ క్రిశాంక్ ఫొటో ట్వీట్





శనివారం ప్రగతిభవన్‌కు రంగులు వేస్తున్న దృశ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్2:** ఫలితాల వెల్లడికి సమయం దగ్గర పడుతున్న కొద్దీ రాష్ట్రమంతటా ఉత్కంఠ పెరుగుతుండగా భారత రాష్ట్ర సమితి మాత్రం విజయంపై పూర్తి ధీమా వ్యక్తం చేస్తోంది. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు తలకిందులవుతాయన్న విశ్వాసంతో గులాబీ పార్టీ కనిపిస్తోంది. పోలింగ్ సరళిపై వివిధ ఏజెన్సీలతో నివేదికలు తెప్పించి బిఆర్ఎస్ ముఖ్యనేతలు విశ్లేషించారు. బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రగతి భవన్‌లో రెండు రోజులుగా మంత్రులు కెటిఆర్,హరీశ్‌రావు,ఇతర ముఖ్య నేతలతో చర్చిస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్‌తో పరేషాన్ కావొద్దని,మళ్లీ బిఆర్ఎస్ పార్టీనే విజయం సాధించబోతున్నదని ప్రగతి భవన్ వెళ్లిన పార్టీ నేతలతో సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. ఫలితాలపై జరుగుతున్న ప్రచారంతో ఆందోళన చెందవద్దని, రాష్ట్రాన్ని మళ్లీ పాలించబోయేది తమ పార్టీయేనని కెసిఆర్ పార్టీ నేతలతో చెప్పారు. ఫలితాలు వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు చేసుకుందామని అన్నారు. మరోవైపు పోలింగ్‌జరుగుతుండగానే కెసిఆర్ తనసన్నిహితులు, సిద్ధాంతులతో ప్రమాణ స్వీకారంపై చర్చించారు. సచివాలయం ఆవరణలో ప్రమాణ స్వీకారం చేసి, అసైన్డ్ భూములకు హక్కులపై తొలి సంతకం చేయనున్నట్లు సన్నిహితులతో కెసిఆర్ పేర్కొన్నట్లు సమాచారం. కనీసం 70 సీట్లకు తక్కువ రావంటూ కెటిఆర్ ధీమా వ్యక్తం చేయడంతో పాటు ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఎక్కువ చేసి చూపించినా వాస్తవ ఫలితాలు తమకే శుభవార్త ≫2

## ఉద్యోగుల డిఎ విడుదల

### సిఇసి గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీఎన్నికల నేపథ్యంలో నిలిచిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) విడుదలకు తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం అనుమతినిచ్చింది. ఒక డీఏ విడుదలకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని రాష్ట్ర సర్కారుకు తెలిపింది. కాగా గత కొన్ని నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన మూడుడీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. అయితే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తరుణంలో ఒక డీఏను విడుదల చేసేందుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌తో సంప్రదింపులు జరిపింది. డీఏ బకాయిల చెల్లింపు ఎందుకు ఆలస్యం అయిందని కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ సర్కార్‌ను ప్రశ్నించింది. అంతేకాకుండా ఇప్పుడే ఎందుకు ఇవ్వాలని నిర్ణయించుకోవడం ఏమిటని నిలదీసింది. గతంలో డీఏల చెలిలనంపు విధానాలపై వివరణ ≫2

# కెఆర్ఎంబికి శ్రీశైలం, సాగర్!




శనివారం నాగార్జునసాగర్ వద్ద పహారా కాస్తున్న కేంద్ర బలగాలు

### రెండు గేట్లు మూసివేత

### ప్రాజెక్టు అధికారులతో మళ్లీ 6న భేటీ

**హైదరాబాద్/ నాగార్జునసాగర్, డిసెంబర్2,ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ వద్ద చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబాశ్రీ ముఖర్జీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశం వాయిదా పడింది. ఆదివారం ఎన్నికల ఓట్లలెక్కింపు ఉన్నందున తెలంగాణ అభ్యర్థన మేరకు సమావేశాన్ని ఈనెల6కు వాయిదావేసింది. ఎన్ఎస్‌పి,శ్రీశైలం ప్రాజెక్టులకు సంబంధించి తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాలపై ఈ నెల 6న మరోసారి చర్చించనున్నారు. కేంద్రజలశక్తి శాఖ కార్యాలయంలో జరిగిన నేటి సమావేశానికి తెలుగు రాష్ట్రాలకు చెందదిన సిఎస్‌లు సిఆర్‌పిఎఫ్, సిఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైనారు. తమ నీటి అవసరాలను ప్రాజెక్టుల వద్ద పరిస్థితి ఏపి అధికారులు వివరించారు. ఏపి పంపిన ఇండెంట్‌పై ఈనెల 4న నిర్ణయం తీసుకోవాలని కృష్ణా యాజమాన్యబోర్డును జలశక్తిశాఖ ఆదేశించింది. అప్పటి వరకు సాగర్ నుంచి నీటిని నిలిపివేయాలని ఏపికి సూచించింది. అలాగే నాగార్జున సాగర్ శ్రీశైలం జలాశయాలు వాటికి అనుబంధంగా ఉన్న నిర్మాణాలను కృష్ణానది యాజమాన్య బోర్డుకు అప్పగించే ప్రక్రియ కేంద్రజలశక్తి ప్రారంభించింది. గతమూడు రోజులుగా నాగార్జునసాగర్ వద్దచోటు చేసుకున్న పరిణామాలు కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొంది. కెఆర్ఎంబి పర్యవేక్షణలో సిఆర్‌పిఎఫ్ సిఐఎస్ఎఫ్ భద్రత పరిధిలోకి రెండు జలాశయాలను తీసుకొచ్చే యోచన చేస్తోంది. జలాశయాల నిర్వహణ మొత్తం కేఆర్ఎంబికే అప్పగించాలని కేంద్రం ఇప్పటికే కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా నాగార్జునసాగర్ కుడి కాలువ నుండి ఎటువంటి అనుమతి లేకుండా నవంబర్ 29 బుధవారం నుండి విడుదల చేస్తున్న నీటిని శనివారం ≫2



## రంగంలోకి డికె

### ఫలితాల అనంతర వ్యూహంపై కసరత్తు

### ఎమ్మెల్యేలు చేజారకుండా ఏఐసిసి పరిశీలకుల నియామకం

**హైదరాబాద్,డిసెంబర్ 2,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో అధికారం కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ అధినాయకత్వం విశ్వాసంతో ఉన్నప్పటికీ ఎమ్మెల్యేలు చేజారిపోతారేమో అపనమ్మకం అదేస్థాయిలోఉంది. తెలంగాణ ఎన్నికల ఫలితాలు ఆదివారం ప్రకటించనున్న నేపథ్యంలో కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ వ్యూహాత్మకమైన రక్షణ చర్యలు తీసుకుకోడానికి పకడ్బంది ఎత్తులు వేస్తున్నారు. ప్రతీ నియోజకవర్గానికి ఒక ఏఐసిసి పరిశీలకుడిని నియమించారు. వారు అభ్యర్థి వెంట ఉంటారు. ఇప్పటికే హైదరాబాద్‌కు చేరుకున్న డికె శివకుమార్ తాజ్‌కృష్ణా హోటల్‌లో బస చేశారు. గెలిచిన అభ్యర్థులంతా అక్కడికి చేరుకోవాల్సి ఉంటుంది. తీసుకొస్తారు. వారంతా డి.కె.శివకుమార్ పర్యవేక్షణలో ఉండేలా అధిష్ఠానం చర్యలు తీసుకుంది. సంపూర్ణ మెజార్టీ వచ్చినా కూడా ఇదే వ్యూహాన్ని అమలు చేయాలని డికెఎస్ భావిస్తున్నారట. ఎమ్మెల్యే అభ్యర్థులు ఏలాంటి ప్రలోభాలకు గురికాకుండా చూసుకునే బాధ్యత ఇప్పటికే ఆయన స్వయంగా చూసుకుంటున్నట్లు తెలుస్తోంది. మ్యాజిక్ ఫిగర్‌కు అటు ఇటుగా ఫలితాలు ఉంటే పార్టీ ఎమ్మెల్యేలు చేజారి పోకుండా నెగ్గిన వాళ్ళను బెంగుళూరుకు తరలిస్తారని ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. 'తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. మాకు పూర్తి మెజార్టీ వస్తుంది. మేం ఏలాంటి క్యాంపులు రాజకీయాలు పెట్టడం లేదు. కొంత మంది మా ఎమ్మెల్యే అభ్యర్థుల్ని ప్రలోభాలకు గురి చేస్తున్నారు. మాకు సమాచారం ఉంది. కానీ, మా వాళ్ళు పార్టీకి విధేయులు.లొంగరు..” -డికెశివకుమార్ దానిని కొట్టి పారేశారు. ఎమ్మెల్యేలను ఎక్కడి ≫2



కెటానియా సమీపంలోని నికొలొసి వద్ద పర్వత ప్రాంతంలో లావా పెల్లుబికిన దృశ్యం

# కెఆర్ఎంబికి శ్రీశైలం, సాగర్!

కెఆర్ఎంబి ఉన్నతాధికారులు ఆదేశాల ప్రకారం రెండు గేట్లను శనివారం అర్థరాత్రి వరకు మూసివేయనున్నట్లు డ్యామ్ అధికారులకు తెలిపారు. ఇది ఇలా ఉండగా కేంద్ర బలగాలు శుక్రవారం రాత్రి నాగార్జునసాగర్ చేరుకున్నారు. సాగర్ డ్యాంపై పూర్తిస్థాయిలో భద్రతా చర్యలు చేపట్టారు. శనివారం ఉదయం నాగార్జునసాగర్ డ్యాం వద్ద ఇరు రాష్ట్రాలకు చెందిన ప్రాజెక్టు అధికారులతో కెఆర్ఎంబి ప్రతినిధులు సమావేశం జరిపి జలశక్తి విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు కుడికాల్వను ఒకగేటు మూసివేశారు. అర్ధరాత్రి వరకు మరొక గేటును మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో గత మూడు రోజుల నుండి కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది.

**తెలంగాణ పోలీసులపై కేసు నమోదు...**

విజయపురి సౌత్ పిఎస్‌లో తెలంగాణ ఎస్‌పిఎఫ్‌పోలీసులపై రెండు కేసులు నమోదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకై యుద్ధ వాతావరణం కంటిన్యూ అవుతోంది. నిన్న ఏపి పోలీసులపై తెలంగాణ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఇవాళ తెలంగాణ పోలీసులపై ఏపి పోలీసులు కేసు నమోదు చేశారు. ఫల్నాడు విజయపురి పిఎస్‌లో ఏపి ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేశారు. సాగర్ డ్యామ్‌పై తమ విధులను అడ్డుకున్నారని ఏఎస్ఐ సోమల నాయక్ ఫిర్యాదు చేశారు. మేరకు సెక్షన్ 447,341, రెడ్ విత్ 34 సెక్షన్‌ల ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు సెక్షన్ 407, 341,రెడ్ విత్ 34 ఐపిసి సెక్షన్‌ల కింద కేసు నమోదు ఏపి పోలీసులు కేసు నమోదు చేశారు.

**కేంద్ర బలగాలతో సాగర్ డ్యాం పహారా**

నాగార్జునసాగర్ డ్యాం తెలంగాణ ఆంధ్ర రెండు వైపులా సిఆర్‌పిఎఫ్ బలగాలు పహారా కాస్తున్నాయి. గతమూడు రోజుల నుండి పహారాకాస్తున్న పోలీస్ బలగాలు వేణుదిరిగాయి. సాగర్ డ్యాంపై ఎవరికి అనుమతులు ఇవ్వడం లేదు. కేవలం డ్యామ్ అధికారులు మాత్రమే విధులను నిర్వహిస్తున్నారు. ఆరో తేదికి వాయిదా పడిన జలశక్తి సమావేశం కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేవ శ్రీముఖర్జీ నేతృత్వంలో కృష్ణా జల వివాదంపై చర్చించుటకు ఈనెల ఆరో తేదిన నిర్ణయించినట్లు వారు తెలిపారు.

# రాత్రికి గజ్వేల్ ఫలితం

14 టేబుళ్లను వినియోగిస్తున్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తారు. మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కించనున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాల ఫలితాలు మధ్యాహ్నం వరకు వెలబడనున్నాయి. కాగా గజ్వేల్ నియోజకవర్గంలో 44 మంది బరిలో నిలవడంతో 3 ఈవిఎంలను వినియోగించారు. గజ్వేల్‌లో 44 మంది అభ్యర్థులు పోటీ పడగా మొత్తం 2, 74, 654, ఓట్లకు గానూ 2, 31, 086 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. 23 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది. గజ్వేల్‌లో 44 మంది పోటీలో ఉండడంతో ఫలితం ప్రకటన రాత్రి వరకు కొనసాగే అవకాశం ఉంది.

# మునిగేదెవరో!.. తేలేదెవరో?

ఈ పోలింగ్ కేంద్రాలో ఆయా అభ్యర్థుల ఏజెంట్లు, ఎన్నికల అధికారుల సాక్షిగా ఓట్ల కౌంటింగ్ చేయనున్నారు. మొత్తం 119 నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాల్లో మొత్తం 1798 టేబుళ్లు వేయగా, 2417 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరగనుంది. ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లను అధికార యంత్రాంగం పూర్తి చేసింది. హైదరాబాద్ జిల్లాలో 14,రంగారెడ్డి జిల్లాలో 4,నిజామాబాద్ జిల్లాలో 2 ప్రాంతాల్లో లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఒకేచోట కేంద్రం ఉండగా మిగిలిన 28 జిలాల్లో ఒకటి చొప్పున లెక్కింపు కేంద్రాలు ఉన్నాయి. ప్రతి నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం 14 టేబుళ్లు ఏర్పాటు చేయగా, పోస్టల్ బ్యాలెట్ కోసం అదనంగా మరొక టేబుల్ ఏర్పాటు చేస్తారు. 6 నియోజకవర్గాల్లో 500కు పైగా పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. దీంతో అక్కడ లెక్కింపు కోసం 28 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం ఈవీఎంల లెక్కింపు కోసం 1766 టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ కోసం 131న టేబుళ్లు ఉంటాయి.

ఉదయం 5 గంటలకే పోలింగ్ సిబ్బంది, ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రానికి చేరుకుంటారు. మొదట ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లతో ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. అరగంట తర్వాత ఎనిమిదన్నర గంటలకు ఈవీఎంల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా ఉంటే పోస్టల్ బ్యాలెట్,ఈవీఎం లెక్కింపు సమాంతరంగా కొనసాగుతుంది. ఒకవేళ చివరి రౌండ్‌లోపు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తికాకపోతే పూర్తయిన తర్వాతే చివరి రౌండ్ లెక్కింపు ప్రారంభిస్తారు. ప్రతి టేబుల్‌పై మైక్రో అబ్జర్వర్,ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు ఉంటారు.తక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాల్లో ఉదయం పదిన్నర ప్రాంతంలో మొదటి ఆధిక్యం తెలిసే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నామని 144 సెక్షన్ అమలు ఉంటుందని పోలీసు అధికారులు తెలిపారు. తొలి రౌండ్ నుంచే ఓటరు నాడి వెల్లడయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రౌండ్ రౌండ్‌కూ ఉత్కంఠ రేపేలా ఫలితాలు వచ్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. పోలింగ్ బూత్‌ల ఆధారంగా లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుండటంతో... ఇప్పటికే అభ్యర్థులు తమకు ఏ రౌండ్‌లో ఎలాంటి ఫలితాలు వస్తాయన్న లెక్కలు వేసుకున్నారు. వారు ఊహించినట్లుగానే ఓటరు తీర్పు ఉంటుందా లేక ఫలితాలు తారుమారవుతున్నాయా అన్నది రెండు,మూడు రౌండ్లలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. భద్రాచలం నియోజకవర్గంలో 1,17,447 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 14 టేబుళ్లు ఏర్పాటు చేసి 13 రౌండ్లలో లెక్కింపు పూర్తి చేయనున్నారు. రాష్ట్రంలో అత్యంత తక్కువ రౌండ్లలో లెక్కింపు పూర్తయ్యేది భద్రాచలంలోనే. మధ్యాహ్నం 12 గంటల్లోపు లెక్కింపు మొత్తం పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో తొలుత భద్రాచలం నియోజకవర్గం ఫలితం వెలువడుతుందని భావిస్తున్నారు. ఆ తర్వాత అశ్వారావుపేట నియోజకవర్గంలో 14 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది.

**కామారెడ్డిలో 19, గజ్వేల్‌లో 23 రౌండ్లలో లెక్కింపు**

అసెంబ్లీ ఎన్నికల్లో అందరి దృష్టి ఆకర్షించిన నియోజకవర్గాలు గజ్వేల్, కామారెడ్డి, ఈ రెండు చోట్ల సిఎం కెసిఆర్ పోటీ చేయడంతో ప్రాధాన్యత ఏర్పడింది. కామారెడ్డిలో మొత్తం 2,52,460 ఓట్లు ఉండగా..1,90,811 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 14 టేబుళ్లలో మొత్తం 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మొత్తం 2,74,654 మంది ఓటర్లు ఉండగా... 2,31,086 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ ఓట్ల లెక్కింపు కోసం 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 23 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పోటీ చేస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో మొత్తం 2,36,625మంది ఓట్లు ఉండగా.. 1,93,940ఓట్లు పోలయ్యాయి. కొడంగల్‌లో 14 టేబుళ్ల ద్వారా 20 రౌండ్లలో లెక్కింపు పూర్తి చేయనున్నారు. ఓటర్లు ఎక్కువగా ఉన్న ఎల్బీనగర్,శేరిలింగంపల్లి,కుత్బుల్లాపూర్, మేడ్చల్,మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో 28 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేశారు.

## దేశరాజధానిలో మణిపూర్ జంటపై దాడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** మణిపూర్‌నుంచి వచ్చిన ఒక జంటను నడివీధిలోనే దాడులుచేసి పిడిగుద్దులు కురిపించిన సంఘటన శనివారం ఢిల్లీలో జరిగింది. భార్యభర్తలతోపాటు ఆతని సోదరి కూడా ఈ దాడిలో గాయాలపాలయింది. ఆగ్నేయ ఢిల్లీలోని సన్‌లైట్ కాలనీ ప్రనాంతంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. తీవ్ర గాయాలపాలయిన ఆతడిని ఆసుపత్రికి తరలించారు. కిలోకారి గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుందని అంచనా. బాధితుడు జీవన్‌నగర్ నివాసి అని మోకాళ్లపై గాయాలు, కళ్లల్లో ఎరుపుతనం, నీరు కారడం వంటివి కనిపించాయని వైద్యులు చెప్పారు.ముగ్గురు ఆగంతకులు ఒక మహిళతో కలిసి వారితో వాదానికి దిగారు. ఊబేర్ క్యాబ్‌ను బుక్‌చేయాలని తమ ఫోన్ బ్యాటరీ ఛార్జింగ్ అయిపోయినందున మునిర్కాను బుక్‌చేయాలని కోరారు. నిందితుల్లో ఒకరు ముగ్గురిలో ఉన్న భర్తను దూషిస్తు ఆతని భార్యనుసైతం గాయపరిచాడు.

## విమానం ఆలస్యం కావడంతో ప్రయాణికుల గొడవ..

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2:** విమానం ఆలస్యం కావడంతో ఢిల్లీ ఎయిరపోర్టులో సిబ్బందితో గొడవకు దిగారు ప్రయాణికులు. నిన్న రాత్రి జరిగిన ఈ ఘటన తాలూకు వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. స్పైస్ జెట్‌కు చెందిన ఎస్‌జీ -8791 విమానం ఢిల్లీనుంచి పాట్నా వెళ్లాలి. నిన్న ఉదయం 8గంటలకు ఢిల్లీ చేరుకోవాలి. కానీ ఏకంగా 7గంటలు ఆలస్యంగా ఎయిర్‌పోర్ట్‌కి వచ్చింది. అప్పటికే ఎంతో ఓపిగ్గా ఎదురు చూసిన ప్రయాణికులు సహనాన్ని కోల్పోయారు. విమానాశ్రయ సిబ్బందిపై విరుచుకుపడ్డారు. ఆలస్యం గురించి తమకు ముందే ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. దీంతో మధ్యాహ్నం 3గంటలకు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో గందరగోళం నెలకొంది. విషయం తెలుసుకున్న సెక్యూరిటీ సిబ్బంది ప్రయాణికులకు సర్ది చెప్పారు. ఈ ఇష్యూపై స్పందించిన ఎయిర్‌లైన్స్ నిన్న రాత్రి విమానం వేళల్లో మార్పులు చేయాల్సి వచ్చిందని తెలిపింది. అయితే ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ముందుగానే చేరవేశామని చెబుతోంది. సమాచారం పంపి అందుకు తగిన విధంగా ప్రయాణ సమయాల్ని షెడ్యూల్ చేసుకోవాలని కోరినట్లు తెలిపింది. ప్రయాణికుల నిరసన వీడియోలు సోషల్ మీడియోలో వైరల్ అవుతున్నాయి. ఈ నెల ప్రారంభమైన స్పైస్‌జెట్ ఉద్యోగిపై మహిళా ప్రయాణికురాలు అరుస్తున్న వీడియో చిత్రీకరించడం వైరల్ అయ్యింది. అది కూడా విమానం ఆలస్యం కావడానికి సంబంధించినదే కావడం గమనార్హం.

# రంగంలోకి డికె

తరలించబోమని ఆ అవసరం లేదని ఆయన అన్నారు. కర్నాటక ఎన్నికల ఫలితాల సమాయాల్లోను అక్కడ రాజకీయ సంక్షోభాలు తలెత్తినప్పుడల్లా డికెశివకుమార్ పేరు వినిపిస్తుంది. సంక్షోభ సమయంలో అభ్యర్థులను ఏకతాటిపై ఉంచడంలో ఆయన మంచి రాజకీయ దౌత్యం ప్రదర్శిస్తాడనే పేరు ఉంది. ఆయనకు ట్రబుల్ షూటర్ అని పేరు కూడా వుంది. అందుకే ఇప్పుడు తెలంగాణలో ఎన్నికల ఫలితాల వేళ ఆయన హైదరాబాద్‌లోనే మకాం వేశారు.



న్యూఢిల్లీలో శనివారం 'డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ మెమోరియల్ లెక్చర్-23'ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# ధీమాతో కెసిఆర్

చెబుతాయని కెటిఆర్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ప్రగతిభవన్‌కు తాజాగా రంగులు వేస్తున్నారని అదీ కెసిఆర్ ఆత్మ విశ్వాసమంటూ బిఆర్ఎస్ నేత క్రిశాంక్ ఫోటోను ట్వీట్ చేశారు. ఆదివారంనాడు తెలంగాణ భవన్‌లో సంబురాలకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నియోజకవర్గాల్లో అభ్యర్థులు కూడా కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమంటూ ధీమా వ్యక్తం చేశారు. ఫలితాల అంశంపై స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి శనివారం మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్‌కు, ఎగ్జాట్ పోల్స్‌కు చాలా తేడాఅ ఉంటుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ 70 నుంచి 75 సీట్లతో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తమ పార్టీ 1000 శాతం అధికారంలోకి వస్తుందని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ 70 సీట్లకు పైగా గెలుపొంది సింగల్ లార్జెస్ట్ పార్టీగా మళ్లీ అధికారంలోకి వస్తుందని, కెసిఆర్ హాట్రిక్ సిఎం అవుతారని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. పెయిడ్ ఎగ్జిట్ పోల్స్‌తో కాంగ్రెస్ శాడిస్టిక్ ఆనందం పొందుతోందని,రేవంత్,కాంగ్రెస్ లేకితనానికి పరాకాష్టగా మారిందని తెలిపారు.ఆలు లేదు,చూలు లేదు కొడుకుపేరు సోమలింగం అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ లేకితనాన్ని ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. సిఎం కెసిఆర్ మీద బట్టకాల్చి మీదే వేసే చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు, కాంగ్రెస్ పార్టీ అన్ని పెయిడ్ ఎగ్జిట్ పోల్స్ చేసి, ప్రజలను అయోమయానికి గురి చేస్తూ పైశాచికమ ఆనందం పొందుతున్నప్పటికీ మా అంచనాలు, సర్వేలు మాకు ఉన్నాయని, బిఆర్ఎస్ పార్టీ 70 సీట్లకు పైగా గెలుపొంది సింగిల్ లార్జెస్ట్ పార్టీగా మళ్లీ అధికారంలోకి వస్తుందని తెలిపారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

ఏర్పాటు చేయడంపై పోలీసు శాఖ నిషే ధించింది. ఈ నిషేధాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లకు ఉన్నతాధికారులు ఆదేశించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో వుండడంతో ఐదుగురికి మించి ఎవరూ వుండకుండా చూడాలని, ఎవరూ ఎలాంటి హంగామాకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయిలోని పోలీసు లను ఉన్నతాధికారులు ఆదేశించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల లోపల విధి నిర్వహణలో వుండే అధికారులకు కూడా తగిన భద్రత కల్పించాలని, ఇక్కడ ఎవరూ ఇష్టాను సారం వ్యవహరించకుండా చూడాలని క్షేత్రస్థాయిలోని పోలీసులను ఉన్నతాధికారులు ఆదేశించారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన తరువాత గెలుపొందిన అభ్యర్థులు నిర్వహి ంచే విజయోత్సవ ర్యాలీలు సాఫీగా వుండేలా చూడాలని, ఎక్కడా ఇతరులను కించపరిచే విధంగా వుండకుండా చూడాలని, ర్యాలీలో కూడా ఎక్కడా బాణాసంచా కాల్చ కుండా చూడాలని ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లకు ఉన్నతాధికారులు ఆదేశించారు. విజయోత్సవ ర్యాలీలో ప్రత్యర్థి పార్టీలకు చెందిన వారిపై కించపరిచే వ్యాఖ్య లు చేయకుండా, దాడులకు పాల్పడకుండా చూడాలని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలోని పోలీసులను ఆదేశించారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపును పురస్క రించుకుని ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు, కల్లు కాంపౌండ్లు, బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్‌లను మూసివేయాలని పోలీసు శాఖ ఆదేశాలు జారీ చేసింది. మిలటరీ క్యాంటీన్‌లు, స్టార్ హోటళ్లలో కూడా ఆదివారం నాడు మద్యం సరఫరా వుండబోదు. ఈ ఆజ్ఞలను ఉల్లంఘి ంచిన వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసు శాఖ హెచ్చరించింది.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:02/12/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 838391
2nd Prize Rs.7000/- 48386
3rd Prize Rs.3500/-
05765 06414 11610 11707 29184
29326 40983 61392 78309 80625
4th Prize Rs.200/-
3197 3250 3519 4202 5095 5186 5274
5621 7199 7405
5th Prize Rs.100/-
3055 3304 6639 7210 7383 7753 8039
8316 8522 9239
6th Prize Rs.50/-
0027 1704 3125 4722 6026 7080 9435
0065 1759 3455 4843 6068 7248 9492
0106 1891 3539 4853 6105 7251 9690
0206 2117 3699 4987 6158 7344 9697
0265 2168 3727 5062 6357 7853 9716
0269 2170 3778 5202 6379 7862 9762
0375 2248 3886 5204 6474 7981 9819
0561 2259 3953 5305 6542 8326 9871
0765 2425 4021 5351 6559 8472 9877
0838 2541 4122 5655 6673 8614 9981
0887 2647 4149 5740 6764 9114
0916 2651 4183 5847 6771 9180
0960 2912 4409 5855 6804 9242
1256 3037 4459 5863 6917 9336
1328 3066 4707 5973 6949 9378

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 741952
2nd Prize Rs.7000/- 50222
3rd Prize Rs.3500/-
11387 23030 45674 49943 54228
56144 64697 67544 87371 97739
4th Prize Rs.200/-
1817 3551 4472 5972 6258 6653 7449
7580 9411 9620
5th Prize Rs.100/-
0421 1201 1665 3334 3369 4574 5738
7474 7701 9057
6th Prize Rs.50/-
0057 0978 2233 4170 5541 6999 8841
0163 1034 2360 4172 5565 7015 8941
0170 1082 2568 4220 5583 7040 8963
0218 1174 2660 4250 5828 7263 9073
0228 1187 2689 4331 5867 7303 9217
0245 1209 3086 4359 5951 7350 9403
0252 1225 3178 4495 6033 7506 9447
0366 1368 3231 4563 6040 8070 9459
0401 1441 3439 4789 6141 8191 9650
0427 1495 3457 4868 6142 8217 9780
0713 1590 3510 4967 6266 8264
0743 1809 3575 5348 6403 8404
0895 2064 3578 5391 6454 8517
0904 2089 3601 5453 6784 8617
0919 2124 3772 5471 6867 8762

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:02/12/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 497546
2nd Prize Rs.7000/- 51043
3rd Prize Rs.3500/-
02803 04505 08293 12634 29355
33722 69379 71819 81707 97774
4th Prize Rs.200/-
1242 1421 1712 3675 4491 4704 5199
8789 9456 9632
5th Prize Rs.100/-
0523 1913 4098 5579 6849 7105 8419
8988 9238 9560
6th Prize Rs.50/-
0143 1657 4060 5931 6609 8026 9292
0176 2208 4069 5966 6636 8072 9390
0219 2373 4275 6016 6793 8165 9536
0250 2481 4289 6047 6895 8201 9589
0585 2721 4345 6203 6912 8205 9703
0736 2763 4412 6250 6936 8391 9782
0960 2880 4449 6265 6942 8546 9826
0977 3193 4656 6355 7147 8726 9885
1178 3516 4779 6357 7220 8830 9890
1191 3546 5109 6392 7248 9038 9901
1267 3552 5369 6420 7296 9092
1271 3581 5534 6434 7342 9127
1300 3727 5731 6513 7654 9202
1413 3884 5748 6567 7748 9208
1426 3917 5789 6575 7779 9282

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 582379
2nd Prize Rs.7000/- 38845
3rd Prize Rs.3500/-
00546 02053 04954 08633 41619
65767 67976 71276 74855 84298
4th Prize Rs.200/-
1220 1642 1769 2589 3217 4530 6712
6769 8101 8776
5th Prize Rs.100/-
0658 2743 3829 5606 6492 6533 6891
8502 8784 9478
6th Prize Rs.50/-
0177 1348 2616 4184 5781 7101 8768
0296 1379 2692 4187 5993 7107 8990
0326 1395 2702 4218 6006 7217 9264
0377 1517 2802 4344 6092 7360 9410
0465 1524 2878 4732 6096 7375 9420
0539 1813 3139 4765 6155 7457 9626
0677 1842 3197 4906 6231 7505 9703
0718 1934 3289 4940 6351 7537 9706
0726 2121 3300 5113 6412 7828 9723
0737 2160 3303 5480 6593 8044 9900
0827 2187 3445 5533 6640 8118
1021 2241 3852 5571 6657 8350
1045 2445 3951 5623 6708 8473
1281 2488 4002 5630 6807 8544
1294 2523 4167 5720 6845 8681

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:02/12/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 364707
2nd Prize Rs.7000/- 71575
3rd Prize Rs.3500/-
05475 08368 16235 22423 30012
63656 77797 84057 85110 85456
4th Prize Rs.200/-
1361 2364 2728 2884 3593 4211 5805
9436 9442 9960
5th Prize Rs.100/-
1354 2961 3844 4160 4968 6322 6784
7098 8703 9445
6th Prize Rs.50/-
0091 1444 3264 4425 6088 7239 9088
0170 1658 3352 4435 6217 7488 9248
0211 1744 3625 4647 6296 7506 9283
0246 1868 3709 4708 6536 7532 9414
0273 1881 3847 4726 6591 7540 9473
0296 2117 3869 5427 6633 7977 9593
0419 2259 3883 5528 6652 7998 9614
0494 2291 3956 5602 6660 8393 9775
0505 2302 3988 5790 6736 8444 9831
0573 2377 4118 5883 6792 8527 9866
0636 2435 4183 5887 6899 8795
0836 2552 4294 5899 6915 8807
0847 2865 4295 5977 7172 8859
1223 2971 4304 6029 7177 8864
1380 2978 4310 6067 7229 9029

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 475623
2nd Prize Rs.7000/- 80132
3rd Prize Rs.3500/-
03112 30092 57317 63269 63379
63606 65864 84226 94457 99952
4th Prize Rs.200/-
0822 0926 3452 3754 4987 7165 7610
7969 8461 9420
5th Prize Rs.100/-
2223 2859 3021 4876 4956 6696 8629
9186 9197 9786
6th Prize Rs.50/-
0082 0998 2511 4461 5908 7553 9268
0137 1040 2681 4519 6073 7696 9358
0216 1104 2762 4561 6239 7832 9414
0246 1502 2868 4675 6254 7878 9424
0276 1520 2891 4783 6416 8125 9507
0302 1709 3040 4805 6423 8144 9535
0351 1715 3161 4823 6806 8145 9590
0369 1807 3332 4842 6817 8231 9772
0419 1825 3365 5060 6837 8460 9976
0564 1891 3664 5078 6948 8643 9989
0767 1949 3755 5282 7051 8689
0783 1978 3842 5324 7237 8714
0814 2318 3965 5375 7275 9079
0940 2338 4139 5798 7406 9132
0979 2431 4424 5808 7513 9241

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:02/12/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 128425
2nd Prize Rs.7000/- 81366
3rd Prize Rs.3500/-
02757 19842 31512 32076 43390
50843 62472 71757 73733 84187
4th Prize Rs.200/-
0050 1328 1786 3170 4217 7542 8048
8524 8527 8701
5th Prize Rs.100/-
0506 2001 2728 3020 4347 5187 5659
6037 7808 9121
6th Prize Rs.50/-
0095 1479 2863 3972 5634 6722 8871
0123 1593 3026 4117 5734 7635 9327
0146 1623 3031 4142 5799 7770 9377
0187 1722 3083 4268 5875 7831 9576
0249 1977 3097 4346 6018 7904 9769
0263 1995 3222 4550 6270 7960 9824
0293 2068 3378 4576 6306 7966 9898
0502 2105 3379 4600 6414 7973 9902
0674 2439 3485 4648 6446 7990 9905
0715 2474 3503 4961 6458 8416 9945
1012 2475 3722 5430 6473 8429
1048 2487 3820 5440 6598 8486
1176 2526 3825 5468 6650 8495
1213 2565 3871 5477 6656 8649
1314 2824 3963 5531 6680 8702

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 929264
2nd Prize Rs.7000/- 03809
3rd Prize Rs.3500/-
06935 18088 36101 36111 52984
61325 80958 87625 94768 98247
4th Prize Rs.200/-
0052 1077 1222 1831 3901 4241 5718
7035 7751 8993
5th Prize Rs.100/-
0839 1504 2908 3217 4764 4878 5365
7689 7939 9455
6th Prize Rs.50/-
0007 1294 2943 4126 5689 7276 9025
0147 1301 3056 4140 5737 7412 9048
0185 1333 3120 4187 5762 7417 9075
0222 1377 3251 4398 5902 7743 9175
0313 1612 3268 4430 6035 7918 9257
0566 1703 3275 4492 6050 8033 9336
0671 1739 3377 4495 6153 8055 9338
0748 1740 3427 4622 6516 8078 9648
0789 2024 3518 4873 6711 8086 9963
0921 2053 3563 4971 6785 8192 9968
0959 2117 3681 5172 6804 8303
0960 2127 3789 5250 6862 8489
0967 2290 4005 5385 6938 8558
1155 2719 4053 5535 6956 8705
1274 2828 4117 5557 6987 8987

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:02/12/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 939514
2nd Prize Rs.7000/- 26168
3rd Prize Rs.3500/-
16678 20409 24940 27119 27523
52520 57797 73984 87349 90031
4th Prize Rs.200/-
0645 0984 3898 4282 4308 4362 4888
8179 8813 9860
5th Prize Rs.100/-
0433 1329 2850 3617 5476 5645 6019
7662 8527 9055
6th Prize Rs.50/-
0203 1248 3086 5113 6413 7506 8863
0279 1526 3182 5410 6443 7578 9029
0445 1537 3232 5444 6463 7625 9163
0507 1655 3311 5522 6510 7646 9279
0680 1662 3794 5646 6634 7701 9291
0744 1741 3833 5669 6878 7769 9347
0745 1770 3899 5697 6917 8078 9693
0783 1841 3987 5763 6996 8210 9890
1013 1952 4028 5796 7013 8345 9902
1052 2465 4254 5807 7077 8386 9961
1085 2600 4274 6131 7103 8545
1086 2608 4309 6144 7200 8557
1109 2710 4741 6160 7238 8603
1114 2819 4918 6164 7400 8702
1135 3054 4970 6363 7418 8827

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 635215
2nd Prize Rs.7000/- 73602
3rd Prize Rs.3500/-
11067 14640 20010 39408 43035
68203 74276 75030 87922 91616
4th Prize Rs.200/-
1611 2547 2584 3705 6396 7113 8539
9349 9678 9799
5th Prize Rs.100/-
1895 3870 4307 5822 6314 7011 8493
9209 9305 9760
6th Prize Rs.50/-
0570 1512 3111 4200 5599 7752 9556
0715 1519 3146 4209 5783 7773 9560
0821 1630 3414 4213 5908 7951 9605
0825 1841 3426 4279 6049 8077 9677
0996 2067 3430 4499 6400 8523 9734
1019 2088 3527 4515 6526 8563 9777
1025 2196 3535 4592 6655 8666 9792
1227 2288 3644 4620 6766 8741 9820
1239 2444 3647 4626 6843 8746 9919
1269 2453 3836 4627 6994 8987 9921
1285 2574 3844 4634 7116 9159
1320 2715 3851 4729 7209 9227
1325 2756 3882 4956 7319 9242
1409 2925 3904 5159 7592 9522
1434 2973 4055 5245 7644 9554

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:02/12/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 276138
2nd Prize Rs.7000/- 54987
3rd Prize Rs.3500/-
19508 21334 32147 43219 54401
65809 76558 87310 98500 98836
4th Prize Rs.200/-
0412 0716 0931 1614 2083 3213 4742
5718 6944 7864
5th Prize Rs.100/-
3786 3830 5874 6021 7015 7416 7799
7902 8747 9135
6th Prize Rs.50/-
0001 1767 2848 4759 5946 8002 9460
0078 1830 2888 4778 6134 8228 9473
0222 1894 2902 4785 6228 8245 9671
0311 1903 3046 5160 6422 8297 9715
0388 1927 3195 5340 6597 8309 9793
0462 1989 3305 5356 6617 8537 9799
0597 2301 3415 5381 6669 8634 9852
0866 2377 3444 5390 6708 8701 9936
0883 2388 3480 5521 6839 8748 9960
1079 2448 3757 5609 6902 8984 9996
1126 2558 4133 5666 6903 9121
1207 2564 4435 5675 7192 9126
1440 2617 4552 5746 7286 9148
1485 2635 4559 5780 7476 9181
1495 2744 4614 5839 7561 9208

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 218210
2nd Prize Rs.7000/- 86118
3rd Prize Rs.3500/-
18666 29746 31378 42125 53605
64226 75378 86747 86989 97523
4th Prize Rs.200/-
0638 1351 2116 2248 2480 3947 7469
8072 9262 9738
5th Prize Rs.100/-
0366 0765 0866 0890 3463 6249 7209
7255 7589 8977
6th Prize Rs.50/-
0025 2088 3699 5504 6634 8298 9251
0093 2136 3729 5584 6735 8341 9293
0134 2225 4050 5721 6849 8353 9353
0432 2304 4276 5785 6876 8529 9368
0614 2398 4381 5861 6914 8545 9514
0692 2407 4387 5862 6981 8591 9769
0700 2639 4622 5942 7109 8654 9774
0762 3039 4786 6063 7193 8803 9925
0974 3081 4829 6135 7262 8890 9936
1346 3116 4918 6179 7283 8893 9984
1558 3118 4919 6267 7716 8929
1588 3294 5433 6284 7759 8969
1671 3606 5442 6340 7987 9178
1771 3683 5453 6452 7990 9219
1836 3697 5489 6494 8059 9240

## వారం - వర్జ్యం

తేది : 03-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
షష్ఠి రా.7.27, ఆశ్లేష రా.9.35,
వ.ఉ.9.08-10.55,
దు.సా.4.02-4.47
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** పూర్తి అయిందనుకున్న పనుల విషయంలో మళ్ళీ చర్చలు చేయవలసి రావడం జరుగుతుంది.

**వృషభం :** వ్యాపార వరమైన విషయాల్లో తొందర పాటు వల్ల కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి.

**మిథునం :** శ్రమించిన వాడికీ దొంగకు- ఒకే విధమైన స్థానము, సన్మానము లభించడం మీరు సహించరు.

**కర్కాటకం :** అసమర్థులతో కలిసి అందలం ఎక్కడం కన్నా నడిచి వెళ్ళడమే మేలని భావిస్తారు.

**సింహం :** కాంట్రాక్టులు, భూమి సంబంధిత విషయ వ్యవహారాలు లాభిస్తాయి. వాహన యోగం.

**కన్య :** ఆకస్మిక భారం తప్పక పోవచ్చు. ఋణాలు చేస్తారు. క్రీడా రంగంలో మంచి ఖ్యాతి లభిస్తుంది.

**తుల :** సంతాన పురోగతి సంతోషం కలిగిస్తుంది. కుటుంబ ప్రతిష్ఠ పెరుగుతుంది. వస్తులాభం.

**వృశ్చికం :** రాజకీయంగా మీ వల్ల నష్ట పోయిన వ్యక్తులు మీకు అనవసర సమస్యలు సృష్టిస్తారు.

**ధనుస్సు :** మీ ద్వారా లాభం పొందిన వాళ్ళు మీకు అండగా నిలబడకపోగా. వినోదం చూస్తారు.

**మకరం :** వ్యాపారంలో లాభాలు సంతృప్తి కరంగానే ఉంటాయి. విలువైన ఆస్తులను కొనుగోలుచేస్తారు.

**కుంభం :** భాగస్వాముల అసమర్థత వల్ల అధికారులతో ఇబ్బందులు వస్తాయి. శుభకార్యాలు చేస్తారు.

**మీనం :** కుటుంబంలో బంధువుల్లో ఏకాభిప్రాయం సాధించి కొన్ని సమస్యలు పరిష్కరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

## ఉద్యోగుల డిఎ విడుదల

ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగింది. మరోపక్క డీఏ విడుదలకు అనుమతి ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు కూడా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తులు పంపాయి. ఈ నేపథ్యంలో తాజాగా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియ ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ విడుదలకు కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్‌సిగ్నల్ ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు ఒక డిఎ విడుదలకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొంది.

## చౌహాన్, గెహ్లాట్, భాగేల్ భవిత తేలేది నేడే

పోటీ ప్రధానంగా బిఆర్ఎస్, కాంగ్రెస్‌లమధ్యనే నడిచిన సంగతి తెలిసిందే. హ్యాట్రిక్‌వైపు బిఆర్ఎస్ చూస్తుంటే ఖచ్చితంగా ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని కాంగ్రెస్ ఎంతో నమ్మకంతో ఉంది. దీనికి తోడు సర్వేలు కూడా కాంగ్రెస్‌కే అనుకూలంగా రావడంతో పార్టీ అభ్యర్థులు ఎంతో ధీమాతో ఉన్నారు. మధ్యప్రదేశ్‌లో 230, ఛత్తీస్‌ఘర్‌లో 90, తెలంగాణలో 119, రాజస్థాన్‌లో 199 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కర్ణాటక ఎన్నికల్లో బిజెపిని ఓడించి పాలన కాంగ్రెస్‌కు పాలన పగ్గాలురావడంతో ఇపుడు దేశవ్యాప్తంగా జరిగిన ఈ ఐదు రానరష్టాల ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలు, జాతీయ పార్టీలమధ్యనే పోటీ ఎక్కువ ఉంది. మధ్యప్రదేశ్‌తోపాటు రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్‌లలో కూడా పార్టీ అధికారంలోకి వస్తుందన్న ధీమా బిజెపి వర్గాల్లో ఉంది. రాజస్థాన్‌లోని 199 స్థానాలకు మొత్తం 1800 మంది పోటీచేసారు. ప్రతి ఐదేళ్లకోసారి బిజెపి కాంగ్రెస్ పార్టీలు అధికారాన్ని పంచుకుంటున్నాయి.మూడు దశాబ్దాలుగా ఇదే కొనసాగుతోంది. ఛత్తీస్‌ఘర్‌లో అయితే 90 స్థానాల్లోను 1181 మంది పోటీచేసారు. భూపేష్‌భాగెల్, డిప్యూటి సిఎం టిఎస్ సింగ్‌దేవ్, మాజీ సిఎం రమణ్‌సింగ్‌లు బలబలాలు సమీకరించుకోవడంలో నిమగ్నం అవుతున్నారు. తెలంగాణలో అయితే 2290 మందివరకూ పోటీలో ఉన్నారు. 119 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. బిఆర్ఎస్, బిజెపి, మజ్లిస్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 70 సీట్లతో తామే అధికారంలోకి వస్తామని కేడర్‌కు నేతలు దిశా నిర్దేశంచేస్తున్నట్లు సమాచారం. మొత్తంగాచూస్తే మిజోరామ్ మినహాయించి నాలుగు రాష్ట్రాల్లో అభ్యర్థుల భవిష్యత్తు ఆదివారం మధ్యాహ్నానికి తేలిపోనుంది.

# ఉమ్మడి పాలమూరులో 'చేయి'!

## 8 నుంచి 10 స్థానాల్లో ఆధిక్యంలో ఉండే అవకాశం

## ఎవరు గెలిచినా స్వల్ప మెజార్టీయే?

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. ఏ పల్లె, ఏ గల్లీ ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతున్నది. ఎక్కడ ఎవరు గెలుస్తారంటూ అవే గుసగుసలు వినిపిస్తున్నాయి. గత ఎన్నికల ఫలితాలతో పోలిస్తే ఈసారి టఫ్ ఫైట్ జరిగిందని చెప్పవచ్చు. ఉమ్మడి పాలమూరు లోని 14అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ముందంజలో ఉన్నట్లు సర్వేల ద్వారా తెలుస్తు న్నది. అయితే ఎవరు గెలిచినా స్వల్ప మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**హస్తం హవా..**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో హస్తం హవా కొనసాగే అవకాశం ఉన్నట్లు ఎగ్జిట్ పోల్స్ ద్వారా అర్థమవుతున్నది. మొదటి నుంచి పాలమూరు జిల్లా పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ప్రతి సమావేశలో సభల్లో కూడా ఉమ్మడి జిల్లాలో 14స్థానాలు క్లీన్ స్వీప్ చేయాలంటూ ఓ వైపు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూనే ప్రజలకు ఈ విషయం చెబుతూనే వస్తున్నారు. పాలమూరు బిడ్డగా ఆశీర్వదించాలని కోరుతూ వచ్చారు. అభ్యర్థులకు టికెట్ విషయంలోనూ జాగ్రత్తలు తీసుకొని గెలుపు గుర్రాలకే టికెట్ కేటాయించడం ఇందుకు మరింత బలం చేకూరిందని చెప్పవచ్చు. మక్తల్ లాంటి ప్రాంతంలో బీసీ ప్రాబల్యం ఉండడంతో పార్టీలో పేరున్న వాకిటి శ్రీహరికి కేటాయించడం, వనపర్తిలో సీనియర్ అయినా అక్కడ గెలుపు ఇబ్బంది అని భావించి చివరి నిమిషంలో టికెట్ మేఘారెడ్డికి కేటాయించ డంతో టఫ్ ఫైట్ కొనసాగినట్లు తెలుస్తున్నది. ఇలా గద్వాల, కల్వకుర్తి,మహబూబ్‌నగర్‌లో కూడా ఆలోచించి బాగా పట్టున్న నేతలకు సీట్లు కేటాయించడంతో హస్తం ఓ అడుగు ముందే ఉందని చెప్పవచ్చు. ఇలా ఉమ్మడి పాలమూరులో కొడంగల్, కల్వకుర్తి, మక్తల్, కొల్లాపూర్, అచ్చంపేట, నారాయణపేట, అలంపూర్, గద్వాలలో కాంగ్రెస్ ముందంజలో ఉండనున్నట్లు మిగతా స్థానాల్లో కూడా గట్టి పోటీ ఇస్తున్నట్లు ఎగ్జిట్ పోల్స్ ద్వారా తెలుస్తున్నది. అయితే బీఆర్ఎస్ విషయానికొస్తే జడ్చర్ల, దేవరకద్ర, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట స్వల్ప మెజార్టీతో ముందుండే అవకాశం ఉండనున్నట్లు సమాచారం.

**ఎవరు గెలిచినా..**

ఏ నియోజకవర్గం చూసినా స్వల్ప మెజార్టీతోనే అభ్యర్థులు గెలిచే అవకాశం ఉండనున్నది. 10వేల మెజార్టీ లోపే అందులోనే కొన్ని స్థానాల్లో వందల లోపే మెజార్టీ ఆశ్చర్యం పోవాల్సిన అవసరం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఈసారి ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠగానే ఉన్నది. నవంబర్ 30న సాయంత్రం తర్వాత విడుదలైన ఎగ్జిట్ ఫలితాల్లో కాంగ్రెస్ ఆధిక్యం కనబర్చడంతో పార్టీ శ్రేణులు జోష్‌లో ఉన్నారు. దానికి తోడు కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకోవచ్చంటూ టీపీసీసీ అధినేత రేవంత్‌రెడ్డి ప్రకటించడం పార్టీ శ్రేణులకు మరింత ఉత్సాహానిస్తున్నది. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ యువనేత, తాజా మాజీ మంత్రి కేటీఆర్ ఎగ్జిట్ పోల్స్ సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదంటూ మీడియాకు వెల్లడిస్తూ పార్టీ శ్రేణుల్లో భరోసా నింపారు. అధికారం చేపట్టబోయేది మనమే అంటూ తెలుపడంతో ఫలితాలపై మరింత ఉత్కంఠ నెలకొన్నది. ఎవరి ధీమాలో వాళ్ళు ఉన్నారు. మా పార్టీ గెలుస్తుందంటే మా పార్టీ గెలుస్తుందంటూ పలు చోట్ల బెట్టింగ్ కూడా కొనసాగుతున్నట్లు తెలిసింది. ఎన్నికల ఫలితాలకు ఒక్క రోజే ఉండడంతో అందరి దృష్టి రిజల్ట్ మీదే ఉన్నది. వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులతో ఉమ్మడి జిల్లాలో 173మంది బరిలో ఉండగా రేపటితో వారి భవితవ్యం తేలనున్నది. అయితే వనపర్తి, కొల్లాపూర్, కొడంగల్ ఫలితాలపై బెట్టింగులు కూడా నడుస్తున్నట్లు సమాచారం. ఏదిఏమైనా నేటి సాయంత్రంలో అభ్యర్థుల గెలుపోటములు తేలనున్నాయి.

# ఢిల్లీ లిక్కర్ స్కాం.. ఆప్ ఎంపి సంజయ్‌సింగ్‌పై ఇడి ఛార్జిషీట్ దాఖలు

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆప్ ఎంపి సంజయ్‌సింగ్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మొదటి ఛార్జిషీట్‌ను శనివారం ఢిల్లీలోని రౌస్‌అవెన్యూ కోర్టులో దాఖలు చేసింది. లిక్కర్ స్కాంలో ఇడి దాఖలు చేసిన ఐదో ఛార్జిషీట్ ఇది. ఈ ఛార్జిషీట్‌లో మరో నిందితుడు దినేష్ అరోరా పే రును కూడా ఇడి ప్రస్తావించింది. ఢిల్లీ సర్కారు తయారుచేసిన లిక్కర్ పాలసీలో సంజయ్‌సింగ్ కీలక సూత్రధారి అని, ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దినేష్‌అరోరా నుంచి ఆయన రెండుకోట్ల రూపాయలు ముడుపులుగా తీసు కున్నారని ఇడి తన ఛార్జిషీట్‌లో పేర్కొంది. ఇదే సమయంలో ఈ కేసులోని అనేక మంది నిందితులతోనూ సంజయ్‌సింగ్‌కు సంబంధాలు న్నాయని ఇడి పేర్కొంది. 2020-21లో ఢిల్లీ సర్కారు రూపొం దించిన మద్యం పాల సీతోపాటు ఈ సందర్భంగా జరిగిన గోల్‌మాల్ వ్యవహారంలోనూ సంజయ్ సింగ్ ముఖ్యభూమిక వహించారని ఇడి వెల్లడించింది. ఈ కేసులో గత అక్టోబర్ 4న సంజయ్‌సింగ్‌ను ఇడి అరెస్టు చేసి తీహార్‌జైల్లో రిమాండ్ ఖైదీగా తరలించగా ఆయన అప్పటి నుంచి జైల్లోనే ఉన్నారు.



# నేడు టిటిడి కార్తీక వనభోజనం

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో పచ్చని ఉసిరిచెట్ల నీడన ప్రతి ఏటా నిర్వహించే కార్తీకవనభోజనం కార్యక్రమం నేడు (ఆదివారం)తిరుమలలోని వైభవోత్సవ మండపంలో చేపట్టనున్నారు. ఇప్పటికే వాతా వరణంలో మార్పువచ్చి బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా తుఫాన్ హెచ్చరికలతో కార్తీక వనభోజనంలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులు వైభవోత్సవమండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు ఉత్సవర్లకు విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారు ఆలయానికి చేరుకుంటారు.

ఈసందర్భంగా ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

# మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు: తెలంగాణ విప్ సుంకరిరాజు

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణలో ప్రజలు అభివృద్ధికి స్పష్టమైన తీర్పునివ్వనున్నారని, మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకానుందని తెలంగాణా ప్రభుత్వ విప్ సుంకరి రాజు విశ్వాసం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం పార్టీ అనుచ రులతో కలిసి తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోపలకు వెళ్ళారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్ర సాదాలు అందుకున్నారు.

# మాంసం లభ్యతలో తెలంగాణదే అగ్రస్థానం

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త :** మాంసం లభ్యతలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. తాజాగా ప్రాథమిక పశు పోషణ గణంకాల వార్షిక నివేదిక-2023 ఈ విషయాన్ని స్పష్టం చేసింది. దేశంలోని ఇతర రాష్ట్రాలలో కెలా తెలంగాణలో మాంసం లభ్యత విషయంలో మెరుగైన ఫలితాలు, వృద్ధి రేటును సాధించినట్లు అందులో పేర్కొంది. అయితే మాంసం ఉత్పత్తిలో మాత్రం అయిదో స్థానంలో ఉందని వెల్లడించింది. ఇక కోడిగుడ్ల తలసరి లభ్యతలో 2వ స్థానంలో ఉండగా, ఉత్పత్తిలో మాత్రం 3వ స్థానంలోను ఉంది. అంతేకాకుండా కోడిగుడ్ల లభ్యతలో కూడా దేశంలోనే తెలంగాణ 13వ స్థానంలో నిలిచింది.

కాగా తెలంగాణలో గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ పథకం కారణంగా రాష్ట్రంలో మాంసం ఉత్పత్తి, లభ్యతలో పెరుగుదల చోటు చేసుకుందని పశు సంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో గొర్రెల పంపిణీ పథకం కింద ఇప్పటి వరకూ 1.28 కోట్ల గొర్రెలను పంపిణీ చేసింది. అలాగే పౌల్ట్రీ రంగంలో కూడా ఆశించిన పురోగతి ఉంది.

తెలంగాణలో ప్రతీ వ్యక్తికి సరాసరిన సంవత్సరానికి అత్యధికంగా 28.51 కిలోలు లభిస్తోందని అధికారులు పేర్కొంటున్నారు. ఇక ఉత్పత్తి పరంగా దేశంలో ఏటా 9.77 మిలియన్ టన్నులు ఉండగా, తెలంగాణలో 11.06 శాతం చొప్పున 1.08 టన్నులు ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు.

# ఇసి నియమావళి మేరకు సకల జాగ్రత్తలు తీసుకోండి

## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భద్రతపై

## ఎస్‌పిలు, కమిషనర్లకు డిజిపి కీలక సూచనలు

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికలకు సంబంధించి ఆదివారం జరగనున్న ఓట్ల లెక్కింపుపై డిజిపి అంజనీ కుమార్ శనివారం రోజువారి టెలీకాన్ఫరెన్స్‌లో జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లకు కీలక సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎన్నికల కమిషన్ నియ మావళి ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిజిపి సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద వున్న బందోబస్తు గురించి ఆయన ఎస్‌పిలు, కమిష నర్లను అడిగి తెలుసు కున్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల లోపల భద్రత పటిష్టంగా వుండాలని, ఇదే సమయంలో బయట కూడా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఓట్ల లెక్కింపు జరిగే సమయంలో కొన్నిసార్లు చివరి రౌండ్ల సమయంలో ఉత్కంఠ నెల కొంటుందని, ఇటువంటి సందర్భాలలో మరింత అప్రమత్తంగా వుండాలని డిజిపి సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఎవరిని గుమికూడకుండా చూడాలని, పికెటింగ్ ఏర్పాటు చేయాలని, అదనపు బలగాలను రెడీగా వుంచుకోవాలని డిజిపి సూచించారు. కాగా ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ప్రశాంతంగా విజయోత్సవ ర్యాలీలు జరుపుకునేలా చూడాలని, ప్రతీకారదాడులు జరగకుండా ముందుగానే ఆయా ప్రా ంతాల పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి విఘాతం లేకుండా చూడడంలో పోలీసు శాఖ విజయం సాధించిందని, ఓట్ల లెక్కింపు కూడా ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఎక్కడా శాంతి భద్రతల స మస్యలు తలెత్తకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని ఎస్‌పిలు, కమిషనర్లను డిజిపి అంజనీ కుమార్ ఆదేశించారు.

# అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రాలు దాటి బయటకు రావొద్దు

## వర్చువల్ ద్వారా సమావేశమైన రాహుల్.. కీలక ఆదేశాలు జారీ

## సంపూర్ణ మెజార్టీతో కాంగ్రెస్‌కు అధికారం : డికె శివకుమార్

## 49 కేంద్రాలో అభ్యర్థుల వెంట ఎఐసిసి పరిశీలకులు : టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రాలు దాటి రావొద్దని అఖిల భారత కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆదేశించారు. ఏఐసిసి పరిశీలకులు కూడా కేటాయించి కౌంటింగ్ కేంద్రాల వద్దనే ఉండాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా అనుసరించాల్సిన విధి విధానాలపై శనివారం రాహుల్‌గాంధీ రాష్ట్రనేతలతో వర్చువల్ సమావేశాలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా అప్రమత్తంగా వుండాలని కోరారు. కర్నాటక ఉపముఖ్యమంత్రి శివకుమార్‌ను శనివారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకోవాలని సూచించారు. ఆయన తాజ్‌కృష్ణాలో వచ్చి బసచేస్తారు.

మరోవైపు రాహుల్ ఆదేశాల నేపథ్యంలో హైదరాబాద్‌కు రావాలని పిలిచిన అభ్యర్థులను తిరిగి రావొద్దని పిసిసి నేతలు సమాచారం అందించారు. ఈ సమావేవంలో కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్, మంత్రులు జార్జ్, బోసురాజు ,మాణిక్‌రావు ఠాక్రే, రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్క మధుయాష్కీ తదితరులు పాల్గొన్నారు. రేపు మరికొంత మంది ఏఐసిసినేతలు కాంగ్రెస్‌కు వస్తున్నారు. తెలంగాణలో సంపూర్ణమెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతున్నదని కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ అన్నారు. కాంగ్రెస్ గెలిచే అభ్యర్థులను బిఆర్ఎస్ పార్టీ ట్రాప్‌చేస్తున్నారనే సమాచారం తో అప్రమత్తమైనాం.

టిపిసిసి అభ్యర్థి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 49కేంద్రాలలో కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు ఏఐసిసి పరిశీలకులను వెంట ఉంచుతున్నామని అన్నారు. ముఖ్య ఎన్నికల ఏజెంట్‌కు ఎమ్మెల్యే ధృవపత్రాలు తీసుకొనేందుకు వెసులుబాటు ఇవ్వాలని కోరామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని బిఆర్ఎస్ ప్రలోభపెడుతోందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి ఆరోపించారు. ముందు జాగ్రత చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# 11న విశాఖలో కార్తీకదీపోత్సవం

## పటిష్ట ఏర్పాట్లపై జెఇఒ సదాభార్గవి సమీక్ష

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** పవి త్రమైన కార్తీకమాసంలో ఎంతో వైభవంగా నిర్వ హించే కార్తీకదీపోత్సవాన్ని 11వతేదీ సోమ వారం విశాఖపట్నంలో ఏర్పాటుచేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. ఇం దుకోసం విశాఖపట్నంలో వేదికను ఖరారుచేసి అవసరమైన ఏర్పాట్లు చేయాలని టిటిడి జెఇఒ సదాభార్గవి అధికారులను ఆదేశించారు. దాతల సహకారంతో కార్తీకదీపోత్సవాన్ని నిర్వహించేందుకు వేగవంతం చేయాలన్నారు. ఇంజ నీరింగ్ అధికారులు ముందుగా వెళ్ళి వేదిక, క్యూలైన్లను తదితర పనులు పూర్తిచేయాల న్నారు.



విశాఖలో కార్తీకదీపోత్సవం నిర్వహణ, ఏర్పాట్లు,సౌకర్యాలపై శనివారం సాయంత్రం పద్మావతి విశ్రాంతి గృహంలో ఎస్వీవేద విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదా శివమూర్తి, ధర్మగిరి వేదపాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ అవధాని, డిపిపి కార్యదర్శి సోమయా జులు, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, టిటిడి పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవితో జెఇఒ సదాభార్గవి నేరుగా సమీ క్షించగా దాతలు రాజేశ్, హిమాంశుప్రసాద్, కృష్ణప్ర సాద్‌తో ఆమె చర్చించారు. కార్తీక దీపోత్సవం లో భాగంగా ఎస్వీ సంగీతనృత్య కళాశాల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్ర మాలు ఆక ట్టుకునేలా ఉండాలని, రికార్డింగ్ పనులకోసం ఎస్వీరికార్డింగ్‌ప్రాజెక్టు సహకారం తీసుకోవాలన్నారు.



# భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా అభివృద్ధి చెందాలి

## బిజెపి ఎంపి లక్ష్మణ్

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే భారతదేశం అన్నివిధాలా అగ్ర గామిగా అభివృద్ధిచెందే దిశగా అడుగు లేయాలని ఆకాంక్షిస్తూ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకోవడం జరిగిందని బిజెపి ఎంపి కె.లక్ష్మణ్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి,పట్టుదల చారిత్రక రామమందిరం నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభోత్సవ దిశగా అడుగులేస్తూ, స్వామివారి విగ్రహస్థాపన విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ధర్మోరక్షతిరక్షిత: ధర్మాన్ని కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుందని అన్నారు. దేశవ్యా ప్తంగా వున్న ప్రజల్లో భక్తిభావం పెరిగిం దన్నారు. టిటిడి పురాతన ప్రాచీన కట్టడాలు, దేవాలయాలు, పురాతన సంపను పరిరక్షిం చాలని, భవిష్యత్ తరాలకు ఇదీ చెరగని గుర్తులని లక్ష్మణ్ అన్నారు.

తిరుమలలో పురాతనమైన పార్వేటమండపం కూలదోసి పున:నిర్మాణం చేయడం చూస్తుంటే ప్రాచీన కట్టడాలను టిటిడి కనుమరుగుచేసేలా ఉందన్నారు. అలాగే ఆలయ సంపద, పురాతన సంపదను పరిరక్షించే దిశగా టిటిడి పాలకమండలి చర్యలు తీసుకోవాలన్నారు.

పార్వేటమండపం సందర్శించానని, అక్కడ పురాతన కళాఖండాలను పక్కనపడేశారని ఒకింత అసహనం వ్యక్తం చేశారు. కొన్ని వందల సంవత్సరాల నాటి పురాతన కట్టడా లను టిటిడి పరిరక్షించి భావితరాలకు గుర్తుగా ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం ఉదయం ఎంపి లక్ష్మణ్ తిరుమలకు చేరుకుని పార్టీ నాయకులు, అనుచరులు భానుప్రకాష్‌రెడ్డి, వరప్రసాద్ తదితరులతో కలసి విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోపలకు వెళ్ళారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం పార్వేటమండపం సందర్శించారు.

# గణనీయంగా పెరిగిన తేయాకు ఉత్పత్తి

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త :** భారత్‌లో తేయాకు ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ఈ ఏడాది గత నెలలో దేశంలో తేయాకు ఉత్పత్తి 12.06 శాతం పెరిగి 182.84 మిలియన్ కిలోలకు చేరుకుంది. ఇది గత ఏడాది ఇదే కాలానికి 163.15 మిలియన్ కిలోలుగా రికార్డయిందని టీ బోర్డు విడుదల చేసిన డేటాలో వెల్లడించింది. దేశంలోనే అతి పెద్ద తేయాకు ఉత్పత్తి రాష్ట్రమైన అస్సాంలో 104.26 మిలియన్ కిలోలను ఉత్పత్తి చేసింది. ఇది 2022 ఇదే నెలలో 90.72 మిలియన్ కిలోలుగా ఉంది. ఇక పశ్చిమ బెంగాల్‌లో తేయాకు పంట ఉత్పత్తి 54.98 మిలియన్ కిలోలకు పెరిగింది. అదే 2022లో అయితే ఇదే సమయానికి 49.75 మిలియన్ కిలోలుగా నమోదైంది. అయితే దక్షిణ భారత దేశంలో తేయాకు ఉత్పత్తి 18.89 మిలియన్ కిలోలకు స్వల్పంగా తగ్గింది. ఇది గత ఏడాది ఇదే కాలంలో 18.92 మిలియన్ కిలోలుగా ఉంది. అదే వర్గాల వారీగా చూస్తే ఈ ఏడాది గత నెలలో సిటిసి రకం తేయాకు ఉత్పత్తి 167.72 మిలియన్ కిలోలకు చేరుకుంది. ఉత్తర, దక్షిణ భారతదేశంలో అర్థడాక్స్ టీ ఉత్పత్తి 12.98 మిలియన్ కిలోలుగా ఉంది.

# 'కాళేశ్వరం' లోపాలు అనేకం

## ప్రాజెక్టు డిజైన్లకు సిడబ్ల్యుసి ఆమోదం లేదు

## రాష్ట్ర నీటిపారుదల శాఖ డిజైన్లనే డిపిఆర్‌తోపాటు సమర్పించారు

## తెలంగాణ లేఖకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ప్రత్యుత్తరం

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్లకు సిడబ్ల్యుసి ఆమోదం లేదని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథార్టీ తెలిపింది. తెలంగాణ నీటిపారుదల శాఖలోని సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఆమోదించిన డిజైన్లనే డిపిఆర్‌తో పాటు సమర్పించారని తెలిపింది. బ్యారేజి కుంగిన ఘటనపై తాము 20 రకాల డాక్యుమెంట్లు కోరామని, కానీ ప్రభుత్వం కొన్నింటినే ఇచ్చిందని వెల్లడించింది. వాటి ఆధారంగానే తాము నివేదిక ఇచ్చామని స్పష్టంచేసింది.

బ్యారేజి కుంగిననేపథ్యంలో ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన ఎన్‌డి ఎస్ ఏ బృందం ఇరిగేషన్ అధికారులతో సమావేశమై వారు ఇచ్చిన నివేదికపై నివేదిక ఇచ్చింది. రాష్ట్ర సిఎస్ రజత్ కుమార్ ఎన్డీఎస్ఏ ఛైర్మన్‌కు లేఖరాయగా సంస్థ కూడా తాజాగా ప్రత్యుత్తర మిచ్చింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి ప్లానింగ్ క్వాలిటీ కంట్రోల్, నిర్వహణ లోపాలున్నాయని మరోసారి చెప్పింది. అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజిలోని ఏడో బ్లాక్‌లో పిల్లర్ కుంగిపోయినవిషయం తెలిసిందే.

బ్యారేజిలోఎని ఏడో బ్లాక్‌లోని పిల్లరు కుంగిపోయి, వాటికి పగుళ్లు వచ్చాయని ఎన్‌డిఎస్‌ఏ పేర్కొంది. అన్నారం సుందిళ్ళ పునాదుల నుంచి వూట జరిగిందని ఎన్‌డిఎస్‌ఏ పేర్కొంటున్నది. మేడిగడ్డపై సంపూర్ణ అవగాహనతో నివేదిక ఇచ్చామని నిరంతరం పర్యవేక్షణ, నిర్వహణ లోపంతోనే సమస్య తలెత్తిందని తెలంగాణ ప్రభుత్వంకు ఎన్‌డిఎస్‌ఏ ప్రత్యుత్తరం ఇచ్చింది.

# సోన్‌భద్రలో 42 మందిపై మతమార్పిడి కేసులు నమోదు

## తొమ్మిది మందిని అరెస్ట్ చేసిన యుపి పోలీసులు

**సోన్‌భద్ర (యుపి), డిసెంబరు 2:** బలవంతంగా మతమార్పిడిలు చేయిస్తున్నారన్న అభియోగాలపై ఉత్తరప్రదేశ్‌పోలీసులు మొత్తం 42 మందిపై కేసులునమోదుచేసి వారిలో తొమ్మిది మందిని అరెస్టుచేసారు. నిరుపేదలు, గిరిజనులను ప్రలోభాలు పెట్టి బలవంతంగా మతమార్పిడిలు చేయిస్తున్నారని యుపిలోని సోన్‌భద్ర పోలీసులు వెల్లడించారు. వీరినుంచి మతపరమైన పుస్తకాలు, ప్రచారసామగ్రి,లాప్‌టాప్‌లను స్వాధీనంచేసుకున్నారు. చోపన్‌పోలీస్ స్టేషన్‌ప్రాంతంలో పోలీసులకు అందిన ఫిరాయదుతో ఆకస్మిక తనిఖీలునిర్వహించిన అధికారులకు కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అక్రమ పద్దతుల్లో హిందూ సాంప్రదాయాల్లో ఉన్న నిరుపేదలు, గిరిజనులను క్రైస్తవ మతంలోకి బలవంతంగా మార్పిడిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఉత్తరప్రదేశ్ చట్టవనయతిరేక మతమార్పిడి చట్టం కింద వీరందరినీ అదుపులోకి తీసుకున్నారు. జైచెన్నైకి చెందిన జౌఐప్రభు, యుపిలోని రాబర్ట్స్‌గంజ్‌కు చెందిన అజయ్‌కుమార్; విజయాడనుంచి చెక్కా ఇమ్మాన్యుయేల్ వంటి వారున్నారు. రాజేంద్ర కోల్, ఛోటు అలియాస్ రంజన్, పరమానంద్, సోహన్; ప్రేమ్‌నాథ్ ప్రజాపతి, రామ్‌ప్రతాప్‌లుగా నిందితులను గుర్తించారు.

# ఇద్దరు మావోయిస్టు పార్టీ సాంకేతిక నిపుణుల అరెస్టు

## 1.50 లక్షల నగదు, పలు కార్డులు, మొబైల్స్ స్వాధీనం

## వివరాలను వెల్లడించిన పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ



మీడియా సమావేశంలో అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో / గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధి ఇందారంలోని ఓ ఇంట్లో ఇద్దరు మావోయిస్టు పార్టీ సాంకేతిక నిపుణుల టీం సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని రామ గుండం పోలీస్ కమిషనరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో వారి అరెస్ట్ వివరాలను పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ శనివారం వెల్లడించారు. ఇందారంలోని ఓ ఇంట్లో నిషేధిత సిపిఐ (మావో యిస్టు) పార్టీ టెక్నికల్ డిపార్ట్‌మెంట్, సెంట్రల్ టెక్నికల్ టీం క్యాడర్ సభ్యులు ఇద్దరు డి.గంగాధర్‌రావు, అతని భార్య భవానీ ఉన్నారనే పక్కా సమాచారం మేరకు కమిషనరేట్ ప్రత్యేక బృందం ఆ ఇంటిలో తనిఖీచేసి ఆ ఇద్దరిని అదుపు లోకి తీసుకొని వారిపై కేసు నమోదుచేసి, అరెస్ట్ చేసినట్లు సిపి వివరించారు. పట్టుబడిన డి.గంగా ధర్‌రావు అలియాస్ నర్సన్న, అలియాస్ బక్కన్న, అలియాస్ వెంగోదాదా, డివిసిఎం సిపిఎం డికెఎస్ ఐసి-సిపిఐ మావోస్టు పార్టీ సభ్యురాలు భవానీ అలియాస్ సుజాత, అలియాస్ శ్యామలగా తెలియజేస్తూ, వీరు ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, డెల్టా గన్నవరం మండలం నరేంద్రపురానికి చెందిన వారని, ప్రస్తుతం జైపూర్ మండలం ఇందారంలో నివాముంటున్నట్లు తెలిపారు. వారి నుంచి జాలంపల్లి బక్కయ్య పేరు మీదనున్న ఆధార్, పాన్‌కార్డులు, జాలంపల్లి లక్ష్మి పేరు మీద ఉన్న ఆధార్, పాన్‌కార్డులు, ఎస్‌బిఐ బ్యాంక్ పాస్‌బుక్, ఎస్‌బిఐ ఎటిఎం కార్డు, మొబైల్ ఫోన్, 6 మెమొరీకార్డులు, ఒక ట్యాబ్, రెండు పెన్ డ్రైవ్‌లు, పాకెట్‌డైరీ, పెన్, రెండోసెషన్ రిజల్యూషన్‌లు జూన్ 2021 (11) పేపర్లు, రాష్ట్ర రెండోప్లీనరీ తీర్మానాలు డిసెంబర్ 2019 (8) పేపర్లు, రాష్ట్ర కమిటీ సిపిఐ మావోయిస్టు జూన్ 2017 ఆరోసెషన్ (6) పేపర్లు, అదేవిధంగా 1,57,900 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కృష్ణా ట్రిబ్యునల్ -1 బచావత్ ట్రిబ్యునల్ 811టిఎంసిలను కేటాయించింది. ఈ నీటిని ఆంధ్రప్రదేశ్ తెలంగాణకు పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసింది. తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు అంతర్రాష్ట్ర నదీ వివాదాలచట్టం -1956 లోని సెక్షన్ 5(1)12ల కింద జస్టిస్ బ్రిజేష్ కుమార్ నేతృత్వంలోని కృష్ణా ట్రిబ్యునల్ -2 మరిన్ని విధివిధానాలను జారీచేస్తూ ఈ సంవత్సరం అక్టోబర్ 9న ఉత్తర్వులు జారీ చేసింది. పోలవరం ప్రాజెక్టు ద్వారా 80 టిఎంసిలు గోదావరి జలాలు కృష్ణా డెల్టాకు తరలిస్తే దానికి ప్రతిగా నాగార్జున సాగర్ ఎగువ ఉన్న రాష్ట్రాలు 80 టిఎంసిలు కృష్ణాజాలువాడుకోవడానికి వెసులుబాటు కల్పించింది. ప్రస్తుతం ఈ నీటిని కూడా రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయాలని కేంద్రం తాజాగా విధివిధానాల్లో స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే 80టిఎంసిల్లో ఏ రాష్ట్రం వాడుకోని 45 టిఎంసిలను కృషా ట్రిబ్యునల్ -2 కొత్తగా రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయనున్నది. దీనితో మొత్తంగా 856 టిఎంసిలు కృష్ణాజలాలు ఉభయ రాష్ట్రాల మధ్య పంపిణీ కానున్నాయి. రెండు రాష్ట్రాలకు నీటి పంపకాలపై తుది నివేదిక సమర్పించడానికి గతంలో కృష్ణాట్రిబ్యునల్ -2కు ఉన్న గడువు 2024 మార్చి 31 వరకు కేంద్రం పొడిగించింది. ఇప్పుడు అదనపు విధివిధానాలను కూడా ప్రకటించినా గడువు పొడగింపు ఏదీ వెల్లడించలేదు. తెలంగాణ రాష్ట్ర విజ్ఞప్తి మేరకు ఏపి తెలంగాణ రాష్ట్రాల్లో నిర్మాణం పూర్తైన ప్రాజెక్టులతో పాటు నిర్మాణంలో ఉన్న ప్రతి ప్రతిపాదన దశలో వున్న ప్రాజెక్టులకు సైతం కృష్ణాజలాలు పంపిణీ చేయాలని కృష్ణాట్రిబ్యుల్ -2 కు కేంద్రం ఆదేశించింది. పాలమమూరు రంగారెడ్డి, డిండి,ఎస్ఎల్‌బిసి వంటి వాటికి కూడా నీటి కేటాయింపులు జరిపే అవకాశం వుంది. ఇది ఆంధ్రప్రదేశ్‌కు కంటగింపుగా మారింది.

# జ్వలించే జలాల్లో జడలు విప్పుతున్న పగలు

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

"నీరే నిప్పుగా మారితే వెలుగే చీకటి రువ్వితే పొగలో సెగలో మమతల పూవ్వులు కాలిపోయేనా " వడ్డేపల్లి కృష్ణ పెద్దరికం సినిమాలో రాసిన పాట వ్యక్తీకరించినట్లు తెలుగు తల్లి వేదనకు గురవుతున్న తరుణమిది. నాగార్జునసాగర్ డ్యామ్ కట్ట ఇప్పుడు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య వాఘా బార్డర్‌గా మారింది. అక్కడ ఇరు రాష్ట్రాల పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. ఇరు రాష్ట్రాలు పంతాలకు పోయి దురుసుగా వ్యవహరిస్తుండటంతో సామాన్యులకు ప్రాణాంతకంగా మారుతోన్నది. 2023 ఫిబ్రవరి9 విద్యుత్ తయారీ కేంద్రం నుంచి ఆకస్మికంగా ఏ హెచ్చరిక లేకుండా నీటిని విడుదల చేయడంతో కృష్ణానది తీరంలో ఉపనయం వేడుకలో వున్న నాగరాజు చంద్రకాంత్,వాచస్పతి మృత్యువాత పడ్డారు. ఓవైపు గోదావరి కావేరి నదుల అనుసంధానం కోసం ఇచ్చంపల్లి వద్ద బ్యారేజి నిర్మించి 149.93 టిఎంసిల నీటిని కావేరి బేసిన్‌కు తరలించాలని జాతీయ జల అభివృద్ధి సంస్థ నదుల అనుసంధాన టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్ వెదిర శ్రీరాం కసరత్తు వేగంగా జరుగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రత్యక్షంగా నీటి కోసం తలపడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ నాగార్జునసాగర్ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం నిర్వహించాలి. 2014లో శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రం తమ భూభాగంలో వుందనే సాకుతో తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది. అంతేకాదు అదే సాకు తీసుకొని తెలంగాణ ప్రభుత్వం పులిచింతల విద్యుత్ కేంద్రాన్ని సైతం తన ఆధీనంలో తీసుకొంది. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలంగాణ భూభాగంలో వుండటంతో ఆయన సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా ఆ ప్రభుత్వానికి యాజమాన్య హక్కు వుంటుందని మిన్నకుండిపోయారు. కానీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ వచ్చిన నాటినుంచి రాయలసీమ నీటి హక్కులు కోల్పోతుందని పేచి పెట్టడం ప్రారంభించారు. దీనికి తోడు నాగార్జున సాగర్‌లో నీటి నిల్వలు అడుగంటడంతో తాగునీటి అవసరాలు కోసం ఒత్తిడిపెరుగుతోన్నది. కృష్ణాజలాల పున:పరిశీలన అనడంతో ఎపికి తీవ్ర మంటపుట్టింది. కృష్ణానది జలాల పంపిణీ పున:పరిశీలిస్తామని కేంద్రం ప్రకటనచేసినాటి నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరం తెలుపుతోన్నది.తెలంగాణ ప్రభుత్వం కేంద్రప్రభుత్వ నిర్ణయం స్వాగతించింది.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం నుంచి అక్రమంగా తెలంగాణ నీటిని తరలించుకునే అవకాశం వుందని ఏపి ప్రభుత్వం గట్టిగా వాదిస్తున్నది. కృష్ణానది యాజమాన్య బోర్డుకు తెలంగాణ గత మూడు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ తనకు కేటా



యించిన నీటి పరిమాణం కంటే ఎక్కువ మొత్తం వాడుతోన్నదని ఈ యేడు తెలంగాణ అవసరాలకు నాగార్జున సాగర్ నుంచి అంతే మొత్తం నీటిని తీసుకుంటామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంతో వివాదం చెలరేగింది. గుంటూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాలో తాగునీటి అవసరాల కోసం నీటి విడుదల చేయాలనే ఏపి ప్రభుత్వం విజ్ఞప్తిని తెలంగాణ సర్కార్ పట్టించుకోలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాలుగేళ్లుగా కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తున్నది. గుంటూరు పల్నాడు బాపట్ల ప్రకాశంజిల్లాలో చెరువులు నవంబర్ రెండోవారం వరకు పూర్తిగా ఎండిపోయాయి. భూగర్భజలాలు కూడా అడుగంటి ప్రజలు మంచినీటి కోసం అల్లాడుతున్నారు. దీనితో జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం తెల్లవారు జామున సిఇ మురళీనాథ్‌రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు జలవనరులశాఖ అధికారులు నాగార్జున సాగర్‌కు చేరుకొని రాష్ట్రభూభాగంలో వున్న నాగార్జునసాగర్ స్పిల్‌వే 13 క్లస్టర్ గేట్లతో సహా కుడికాలువ హెడ్ రెగ్యులేటర్‌ను సాగర్ సగభాగం తమ ఆధీనంలోకి తీసుకున్నారు. తెలంగాణ పోలీసులు మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి అక్కడికి చేరుకొని ముళ్లకంచెలు తొలగించాలని ఆంధ్రప్రదేశ్ పోలీసులను నీటి పారుదల శాఖ అధికారులను కోరారు వారు ససేమిరా అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదలశాఖ అధికారులు కుడికాలు ద్వారా2,300క్యూసెక్కుల నీటిని దౌర్జన్యంగా విడుదలచేశారు. మరోవైపు నాగార్జున సాగర్ వద్ద ఇరు రాష్ట్రపోలీ సులు పెద్ద ఎత్తున మోహరించడం బారికెడ్ల ఏర్పాటుతో ఉద్రికత్త నెలకొంది. కృష్ణానదిపైఉన్న శ్రీశైలం,పులిచింతల, నాగార్జునసాగర్ జలాశయాలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మధ్యగొడవలకు మూల కారణంగా మారింది. తెలంగాణ సర్కార్ అక్రమంగా నిర్మించే ప్రాజెక్టులను నిలిపివేయాలని జగన్ సర్కార్ కేంద్రప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తుండటంతో వివాదం మొదలైంది. ఆంధ్రప్రదేశ్ కూడా తెలంగాణ ప్రభుత్వంవలే శ్రీశైలంనుంచి 800అడుగుల స్థాయిలో నుంచి నీటిని పోతిరెడ్డి పాడు హెడ్‌రెగ్యులేటర్ లోకి రోజుకు 3టిఎం సిలను ఎత్తిపోసేలా రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టడం తెలంగాణ సర్కార్ అభ్యంతరం చెబుతోన్నది. శ్రీశైలం ఎడమగట్టుపైవున్న విద్యుత్ కేంద్రాలను తెలంగాణ స్వాధీనం చేసుకొని నిరంతరం జెన్‌కో ద్వారా విద్యుత్ తయారీకి పాల్పడుతుంది.అయితే ఆంధ్రప్రదేశ్ మాత్రం సాగర్‌స్పిల్‌వే 13 గేట్లతోపాటు కుడికాలువ హెడ్‌రెగ్యులరేటర్‌ను రాష్ట్రానికి అప్పగించాలని లేదంటే ఉమ్మడి ప్రాజెక్టులను బోర్డు పరిధిలోకి తీసుకోవాలని జగన్ డిమాండ్ చేస్తూవస్తున్నారు. తెలంగాణలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మాకు సంబంధం లేదని కృష్ణానదిలో మా వాటా మాకు కావాల్సిందే అని ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖమంత్రి అంబటి రాంబాబు గురువారంనాటి వివాదంపై స్పందిస్తూ అన్నారు.నాగార్జున సాగర్‌పై దండయాత్ర కొంతమంది చిత్రీకరణ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ పోలీ సులు నమోదుచేసిన కేసులు చెల్లవు అని అన్నారు. నాగార్జున సాగర్ కుడికాలువ నుంచినీరు తీసుకోకుండా ఆపాలని ఏపిప్రభుత్వానికి కృష్ణాబోర్డు ఆదేశించింది. ఏపి జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శికి కెఆర్ఎంబి సభ్య కార్యదర్శి లేఖరాశారు. అక్టోబర్ నెలకోసం అడిగిన 5టిఎంసిల నీటిలో ఇప్పటికే 5.01 టిఎంసిల నీటిని విడుదలచేసినట్లు లేఖలోపేర్కొంది. నవం బర్ 30 తరువాత నీటివిడుదలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఏలాంటి వినతి అందలేదని కెఆర్ఎంబి స్పష్టంచేసింది.కెఆర్ఎంబి ఆదేశాలు ఏపి ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టించుకోలేదని కుడికాలువ నుంచి నీటి విడుదల కొనసాగుతోంది. మరోవైపు నల్లగొండ జిల్లా సాగర్‌డ్యామ్ వద్ద పోలీసులపహారా కొనసాగుతోన్నది.ముళ్లకంచెల నడుమ సాగర్‌డ్యామ్‌పై పోలీసులు బందోబస్తు చేస్తున్నారు.ఏపివైపు భారీగా పోలీసులు మోహరించారు. తెలంగాణ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. కృష్ణాబోర్డు అధికారులు సాగర్ వద్ద పరిస్థితి సమీక్షించారు. నాగార్జునసాగర్ నుంచి నీటివిడుదల విషయంలో యథాతస్థితి కొనసాగించాలని కేంద్ర హోంశాఖ కార్యదరి అజయ్‌కుమార్ భల్లా ఆదేశించారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలప్రభుత్వ కార్యదర్శులు, డిజిపిలతో శుక్రవారం కేంద్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి శనివారం కూడా హైబ్రీడ్‌మోడ్‌లో తెలంగాణఏపి సిఎస్‌లతో అయ్యారు.సాగర్ జలాల విడుదల విషయంలో నవంబర్ 29కి ముందు ఉన్న పరిస్థితి కొనసాగిస్తూ డ్యామ్ నిర్వహణన బాధ్యత కృష్ణానదియాజమాన్య బోర్డుకు, రక్షణబాధ్యతలు సిఆర్‌పిఎఫ్‌కు అప్పగించస్తున్నట్లు కేంద్రహోంశాఖ కార్యదర్శి ప్రతిపాదించారు.ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలు అంగీకరించాయి.తెలంగాణ ముఖ్యకార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ నవంబర్ 29వతేది రాత్రిఆంధ్రకు చెందిన దాదాపు 500 సాయుధ పోలీసులు ఎన్ఎస్‌పి డ్యామ్‌పైకి వచ్చి సిసి కెమెరాలు ధ్వంసం చేయడంతోపాటు 5,7నంబర్‌గేట్లు తెరి దాదాపు ఐదువేత క్యూసెక్కుల నీటిని విడుదలచేశారని ఆరోపించారు. తెలంగాణశాసన సభ ఎన్నికల నిర్వహణలో ఉండగా ఏపి ప్రభుత్వం చేసిన చర్య రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యసృష్టించింది. ఏపిప్రభుత్వం ఈవిధమైన అతక్రమణలకు పాల్పడటం ఇది రెండోసారి. ఏపి చర్యలతో హైదరాబాద్‌నగరంతో పాటు పరిసరప్రాంతాకు చెందిన రెండు కోట్ల మంది ప్రజలతాగునీటి అసరాలపై తీవ్రఆటంకం కలుగుతోందని ఆమె వివరించారు. 2014నుంచి కొనసాగుతున్న మాదిరిగానే స్టేటస్‌కోని కొనసాగించాలని అనిశాంతికుమారి కోరారు హైబ్రీడ్‌మోడ్‌లో ఏపి సిఎస్‌తో కేంద్ర సిఎస్ సమావేశం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కృష్ణానది జలాల వివాదంపై కేంద్ర సిఎస్ ప్రత్యేక దృష్టిసారించింది. ●

# మృత్యుంజయులు..

ఉత్తరాఖండ్

**ఎ.వి.వి ప్రసాద్**

ఆ 41 మంది నిజంగా మృత్యుంజయులే. ఉత్తర కాశీలోని సిల్క్యారా సొరంగంలో చిక్కుకొని 17 రోజులపాటు మృత్యువుతో పోరాడి బయటికి వచ్చిన ఆ కార్మికులందరిని చూసి వారి బంధుమిత్రులే కాదు, దేశ ప్రజలందరు కూడా అమితానందం పొందారు. గత మంగళవారం (28 నవంబరు) రాత్రి ఆ 41 మంది ఒకరొకరుగా బయటకు వస్తుంటే ఆ దృశ్యాన్ని చూడడానికి అంతా టీవీలకు అతుక్కుపోయారు. వారు క్షేమంగా తిరిగి బయటపడినందుకు, దాని వెనుక ఎంతో శ్రమించిన వివిధ ప్రభుత్వ విభాగాల సిబ్బందిని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అందరు ఎంతో అభినందించారు. ఆ కార్మికుల కోసం దేశ ప్రజలందరు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూశారు. చివరికి అవాంఛనీయ ఘటన ఏదైనా జరుగుతుందేమోనని అంతా ఎంతో టెన్షన్ పడ్డారు. అయితే అందరు క్షేమంగా, సురక్షితంగా బయటకు రావడంతో ప్రజలందరు కూడా హాయిగా ఊపిరిపీల్చుకున్నారు. అందుకే అసలైన మృత్యుంజయులంటే వారే అని చెప్పాలి. 17 రోజుల పాటు వారు ఎదుర్కొన్న పరిస్థితిని చూస్తే చివరికి ఏమవుతుందోననే భయం, ఆందోళన అందరిలోను ఆవహించాయి. కేంద్రం, ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఎన్నో మార్గాలను అనుసరించి వారిని బయటకుతెచ్చే ప్రయత్నాలు చేశాయి. అన్నీ విఫలం కావడంతో ఆశలు వదులుకోవలసిన పరిస్థితి కూడా ఏర్పడింది. కానీ చివరగా 'ర్యాట్-హోల్' మైనింగ్ విధానం కూడా అనుసరించి చూద్దామని ప్రయత్నించారు. ఆ విధానం మనదేశంలో గతంలోనే నిషేధానికి గురైంది. అయినా సరే, ఒక ప్రయత్నం చేద్దామని చూశారు. అదే ఫలించి ఆ 41 మంది కార్మికులను జాగ్రత్తగా బయటకు రప్పించిందంటే ఆ తతంగమంతా ఎంతో విచిత్రంగా కనిపించింది. సొరంగాలు తవ్వడం, గనులలో అక్రమతవ్వకాలు జరపడం అప్పుడప్పుడు వినపడుతూనే ఉంటాయి. వాటిలో చిక్కుకొని ఎందరో మరణిస్తూంటారు కూడా. ప్రభుత్వం ఆధికారికంగా తవ్వకాలు జరిపినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొన్నా, అక్రమ తవ్వకాలలో అటువంటి జాగ్రత్తలు ఉండకపోవడంతో వారు తరచుగా ప్రమాదాలను ఎదుర్కొంటూ ఉంటారు. కానీ ఈ సిల్క్యారా సొరంగాన్ని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా నిర్మిస్తుండడంతో చాలా జాగ్రత్తలే తీసుకొని పనులు ప్రారంభించారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 900 కి.మీ 'చార్‌ధామ్ యాత్ర ఆల్‌వెదర్ రోడ్' ప్రాజెక్టులో భాగంగా సిల్క్యారా సొరంగం నిర్మిస్తున్నారు. ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్‌లో భాగమైన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బదరీనాథ్ క్షేత్రాలను అనుసంధానించడానికి కేంద్రం రూ.12000 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. అన్నిరకాల వాతావరణ పరిస్థితులలో నాలుగు క్షేత్రాలను చుట్టి రావడానికి వీలుగా ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఉద్దేశ్యం మంచిదే.



కార్మికులు


ఈ ప్రాజెక్టు అంచనా ప్రకారం 2020మార్చి నాటికే పూర్తికావలసి ఉన్నా, రకరకాల కారణాలవల్ల నెమ్మదిగా సాగి ఇప్పటిదాకా వచ్చింది. ఇంకా చాలా భాగం ఉంది. కానీ మధ్యలోనే తవ్వుతున్న సొరంగం నవంబర్ 12న కూలిపోయింది. అప్పటికి పనిచేస్తున్న 41 మందికార్మికులు ఆ శిథిలాలమధ్య చిక్కుకుపోయారు. అయితే అదృష్టవశాత్తు వారు చిక్కుకొన్న ప్రదేశంలో భారీ మట్టి పెళ్లలేవీ విరిగిపడకపోవడంతో అంతా ప్రాణాలు దక్కించుకొన్నారు. కానీ ఆ 17 రోజులు నరకయాతను అనుభవించారు.చుక్కనీరులేదు. మెతుకు తిండిలేదు. నాలుగైదు రోజులు తర్వాత అధికారులు పైపు ద్వారా చిరుతిళ్లు, ఆప్రదేశానికి పంపగలిగినా వారందరు చాలాతీవ్రమైన ఆకలి,దప్పిక బాధలు అనుభవించారు. తాము అనుభవించిన దారుణ పరిస్థితిని బయటకు వచ్చిన తర్వాత వారు వివరిస్తుంటే విన్నవారికి కళ్లు చెమర్చాయి. ఎన్డీఆర్ఎఫ్,బిఆర్ఓ, ఐటిబిపి, ఇంకా మరికొన్నిసంస్థలు సహాయక చర్యలు ప్రారంభించినా, ఎవరిలోను ప్రాణాలు దక్కుతాయనే ఆశకలగనేలేదు. కొన్ని స్టీలు పైపులను సొరంగంలోకి పంపించినప్పుడు మట్టిపెళ్లలు విరిగిపడడంతోఅయిదో రోజున ఆ ప్రయత్నాన్ని నిలిపివేశారు. తర్వాత అమెరికా నుంచి తెప్పించిన ఆగర్‌మెషీన్‌తో డ్రిల్లింగ్ జరిపారు కానీ అదికూడా తగిన ఫలితం ఇవ్వకపోవడంతో ప్రత్యామ్నాయం అన్వేషించారు. పదిరోజులు గడిచినా ఆశాజనకమైన పరిస్థితి కనిపించలేదు.ఎంతో శక్తిమంతమైన అగర్ మెషీన్‌బ్లేడ్లు కూడా విరిగిపోయాయి. వాటిని బయటకు తీయడం మరో సమస్యగా మారింది. కార్మికులు చిక్కుకున్న ప్రదేశం ఇంకో 12 మీటర్లు ఉండగా డ్రిల్లింగ్ ఆపవలసి వచ్చింది.ఇకవేరే ప్రత్యామ్నాయంలేక 2014లోనే నిషేధించిన 'ర్యాట్ హోల్' విధానం అవలంభించాలని నిర్ణయించి ఆ నిపుణులను రప్పించారు. టన్నెల్‌పై భాగం నుంచి నిలువుగా 36 మీటర్ల మేర రంధ్రం చేయడంతో ర్యాట్‌హోల్ మైనర్లులోనికి ప్రవేశించి కార్మికులందరిని 17వ రోజురాత్రి జాగ్రత్తగా బయటకు తీసుకురాగలిగారు.చిన్నచిన్న పనిముట్లతో గోతుల్లోకి దిగి ఎలుకలా తొలుచుకుంటూ వెళ్లే ర్యాట్‌హోల్ విధానాన్ని ముందే అనుసరించి ఉంటే ఆ కార్మికులు చాలాతేలికగా బయటకు వచ్చిఉండేవారేమో.అధునాతనమైన విదేశీయంత్రాలు చేయలేని పని 'నాటు మందు' తరహాలో ఆ సాధారణ సిబ్బంది అసాధారణ ప్రయత్నం చేసి కార్మికులందరిని రక్షించగలిగారు.ఇటువంటి చాలా అరుదైన ఘటనలు. వాటి నుంచే పాఠాలు నేర్చుకోవలసి ఉంటుంది. సొరంగ తవ్వకాలు వంటి ప్రమాదకరమైన పనులు చేపట్టినప్పుడు అటువంటి 'ర్యాట్ మైనర్స్'ను పక్కనే ఉంచుకోవాలని ఈ ఉదంతంనుంచి గ్రహించవలసి ఉంటుంది. ఇలాంటి ప్రమాదాలు గతంలో కొన్ని జరిగాయి. వాటి నుంచి ఏమీ నేర్చుకోలేదు గనుకనే సిల్క్యారా అనుభవం వచ్చింది. ఇకనైనా తగిన జాగ్రత్తలు తీసుకొంటారని భావించాలి. ●

# జనాభా వృద్ధిపై పుతిన్ ఫోకస్

రష్యా

**గన్ని మోహన్**


పదవీకాంక్షతో ప్రత్యర్థులను ఎలా కట్టడి చేయాలా అన్న ప్రణాళికలతో నిత్యం గడిపే రాజ్యాధినేతలకు ఇప్పుడు జనాభా పెరుగుదలపట్ల ఆసక్తి పెరిగింది. నిన్నమొన్నటివరకూ చైనా జనాభా నియంత్రణను కఠినంగా అమలుచేసి మిలిటరీ తరహాలో అణిచివేత చేసింది. కానీ సామాజిక పరిస్థితులను బేరీజు వేసుకుని దిగివచ్చి ఇద్దరుకంటే ఎక్కువమందిని కూడా కనొచ్చన్న సడలింపులు తెచ్చింది. అయినా కూడా చైనాలోని యువ జనాభా ముందుగా పిల్లల్ని కనేందుకు ఇష్టపడటం లేదు. ముందు జీవితంలో స్థిరపడాలి ఆ తర్వాతనే పిల్లలు అంటూ మొండికేస్తున్నారు.ఇపుడు అదే పరిస్థితి రష్యాలో తలెత్తింది. యువజనాభా తగ్గిపోతుండటంతో కార్మిక శక్తి నిర్వీర్యం అవుతోంది. వృద్ధ జనాభాకు ప్రభుత్వపరమైన సంక్షేమ కార్యక్రమాలు అందించాలంటే ఆర్థికవృద్ధి పెరగాలి. అందుకు ఉత్పత్తిరంగం, సేవలరంగంతోపాటు ఇతరత్రా ఆర్థిక విధానాలు కూడా తోడవుతాయి. ఈలోపు యువజనాభా పెరగాలంటే దేశ ప్రజల్లో సంతానోత్పత్తి పెరగాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ బలంగా నమ్ముతూ ప్రతి మహిళా ఎనిమిది మందివరకూ పిల్లల్ని కనాలని రానున్న తరాల సంక్షేమం కోసం మనం ఇప్పటినుంచే బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. గత ఏడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రకటించినప్పటి నుంచి రష్యాపరంగా మూడు లక్షలమందికిపైగా సైనికులు అమరులయ్యారు. అంతేకాకుండా ఆ యుద్ధం కోసం ఉక్రెయిన్‌ను విలీనం చేసుకోవడం కోసం రష్యాలోని ప్రతి ఇంటినుంచి ఒకరు కనీసం సైన్యంలోకి రావాలని, కుటుంబ పెద్దలు యువతను ఒప్పించాలని పిలుపునిచ్చారు. దీనితో కొందరయితే దేశాన్నే వదిలి వెళ్లిపోయారు. రష్యాలో మన ముందుతరాలు మన నాయనమ్మ,ఆపై తరం కూడా ఎక్కువ మంది పిల్లల్ని కన్నారని, ఎనిమిది అంతకుమించిన సంతానం కూడా కలిగి ఉన్నారని గుర్తుచేస్తూ ఇపుడు మనం కూడా ఆ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.రష్యా ప్రజా మండలిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో 1990నుంచి రష్యాలో సంతానోత్పత్తి రేటు గణనీయంగా పెరుగుతోంది.దీనివల్ల జనాభా సమస్య తీవ్రస్థాయిలో ఎదురవుతోంది. దీనికితోడు ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించినప్పటినుంచి రష్యాలో యువజనాభా పెరగాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. ఇందుకోసమే కాకుండా రష్యా ప్రజల అభివృద్ధి కాంక్షించాలంటే ముందు జనాభా పెరగాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ భావించారు. అనేక జాతుల్లో ఇప్పటికీ బహుళ సంతానాన్ని కలిగి ఉన్నఅంశాన్ని గుర్తుచేస్తూ ఇపుడు రష్యా మహిళలు కూడా ఏడెనిమిది మందికి తగ్గకుండా పిల్లల్ని కనాలని పిలుపునిచ్చారు. రష్యాలో ప్రాచీన కాలంనుంచి వస్తున్న సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని చెపుతూ కుటుంబం అనేది దేశం, సమాజానికి పునాది వంటిదని చెపుతూ సంతానోత్పత్తిపై దృష్టి సారించాలనిపిలుపునిచ్చారు.



వ్లాదిమిర్‌పుతిన్

వాస్తవానికి రష్యాలో ప్రజల సగటు జీవిత కాలం 71.34 సంవత్సరాలుగా ఉంది. మొత్తం జనాభాలో యువ జనాభా తగ్గిపోతోంది. కాగా ప్రస్తుతం జననాల రేటు రష్యాలోప్రతి మహిళకు 1.5గాఉంది. అంటే ఇద్దరు కంటే తక్కువగానే ఉంది.అదే యూరోపియన్ దేశాల్లో అయితే సగటున ప్రతి మహిళ 2.1మందికి జన్మనిస్తున్నారు.ఇక మరణాలు చూస్తే ప్రతి వెయ్యి జనాభాలో 13.1 మంది చనిపోతున్నారు. జననాలు మాత్రం 9 మందిమాత్రమే.శిశుమరణాలు ప్రతి వెయ్యిమందిలో 4.5 నమోదవుతున్నాయి.ప్రతి వెయ్యిమందిలో తొమ్మిది మంది వలసలుపోతున్నారు. ఇపుడున్న జనాభాను నిశితంగాపరిశీలిస్తే రష్యాలో 45నుంచి 64ఏళ్లమధ్య వయసున్న వారే ఎక్కువ మందిఉన్నారు. వీరు జనాభాలో 26.55శాతంగా ఉంది.ఇక 65 ఏళ్లకు పైబడిన వారు15.6శాతంగా ఉన్నారు. అందుకోసమే కార్మికశక్తి పడిపోతోందని, ఉత్పత్తి, అభివృద్ధి కుంటుపడకుండా ఉండాలంటే ఇపుడు సంతానోత్పత్తి పెరగాలని, యువ జనాభా పెరిగితేనే దేశంలో కార్మిక ఉపాధి కల్పన మరింతపెరుగుతుందని పుతిన్ నమ్ముతున్నారు.అందుకోసమే ఇపుడు పదిమందిని ప్రసవించినా పర్వాలేదన్న సడలింపులు ఒక్కసారిగా తెచ్చేసారు. రష్యాపై ప్రపంచ దేశాల ఆంక్షలు, ప్రత్యేకించి అమెరికాతో ఆర్థిక ఆంక్షలు వంటివి దేశ ఆర్థికవృద్ధిని దెబ్బతీసాయనే చెప్పాలి. రష్యా పరంగా ఆయుధసామగ్రి విక్రయాలకు పెట్టింది పేరు.అలాగే ముడిచమురు ప్రధాన వాణిజ్యంగా జరుగుతోంది వీటన్నింటికీ మూల కారణం యువజనాభా. కార్మికశక్తిని మరింతగా పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. ఆర్థికవృద్ధికి, దేశంలో ఉత్పత్తి సేవల రంగం కుదుటపడాలంటే ఇతరులపై ఆధారపడని వ్లాదిమిర్‌పుతిన్ జనాభా పెరుగుదలకు సంతానోత్పత్తి ఒక్కటే మూలమని భావించారు. ఇక రష్యాపరంగా చూస్తే మరణాలు కూడా పెరుగుతున్నాయి. ఇటీవలి కాలంలో కొవిడ్ మహమ్మారి ప్రతాపం కూడా జనాభా లోటుకు కారణం అయింది. లక్షలాది మంది వ్యాక్సిన్ అందక, చికిత్సలు అందక మృతిచెందారు. స్పుత్నిక్‌వి అనే వ్యాక్సిన్‌ను తీసుకువచ్చినా రష్యాలో అప్పటికే అమరులయ్యారు. ఇపుడు కొత్తగా ఉక్రెయిన్ యుద్ధం ఒకటి వచ్చిపడింది. దీనికి తోడు రష్యాకు దోస్తులుగా ఉండే దేశాలకు తరచూ మిలిటరీ సాయం కూడా అందిస్తున్నది. ప్రత్యేకించి కార్మికుల కొరతను ఎదుర్కొంటున్న రష్యాలో యువ జనాభా పెంపొందాలంటే ముందు సంతానోత్పత్తి పెరగాలన్నది రష్యా అధ్యక్షుడి సిద్ధాంతంగా ఉంది. అభివృద్ధి, సామాజిక సమతుల్యత కోసం ఇపుడు దేశాధినేతలు సంతానోత్పత్తిపై దృష్టిసారించారనడానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇచ్చిన పిలుపు ప్రత్యక్ష తార్కాణం అని చెప్పుకోవచ్చు. నిత్యం యుద్ధం, సరిహద్దుల్లో చొరబాట్లు, సామ్రాజ్య విస్తరణ కాంక్షలతో రగిలిపోయే దేశాధినేతలు సొంత దేశంలో సామాజిక సమీకరణలపై దృష్టిసారించడం సంతోషకరమైన అంశం. ●

# మరోసారి బహిర్గతమైన భాగ్యనగర్ ఓటర్ల బాధ్యతారాహిత్యం



యేచన్ చంద్రశేఖర్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3, 2023న గెజిట్ నోటిఫికేషన్ విడుదలచేయడంతో ప్రారంభమైన నామినేషన్ల పర్వం చివరి తేదీయైన 10 నవంబర్ 2023 వరకు కొనసాగింది. నామినేషన్ల ఉపసంహరణ తేదీ నాటికి 4,798 మంది అభ్యర్థులు, 5176నామినేషన్లు దాఖలు చేయగా అందులో 606నామినేషన్లు తిరస్కరించబడి మొత్తం 119 నియోజకవర్గాలకు గాను 2,898 నామినేషన్లు ఆమోదింపబడ్డాయి. అందులో 608 నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 2290 అభ్యర్థులు బరిలో మిగలగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడం కోసం 36,655 పోలింగ్ స్టేషన్లలో 59,779 బాలెట్ యూనిట్లతో ఎన్నికలు నిర్వహించింది. కాగా ఈసారి శాసనసభ ఎన్నికలలో 1,58,71,493 పురుషులు, 1,58,43,339 స్త్రీలు, 2,557 ట్రాన్స్‌జెండర్స్ ఓటర్లు ఉన్నారు. 2,290 అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. నవంబర్ 30వ తేదీన జరిగిన పోలింగ్ ఫలితాలు డిసెంబర్ 3వ తేదీన ఓట్లలెక్కింపు జరుగుతుంది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకు గాను 18 నియోజకవర్గాలు ఎస్సీలకు, 9 నియోజకవర్గాలు ఎస్టీలకు కేటాయించబడినవి. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో నవంబర్ 30, 2023న అక్కడక్కడ చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ పూర్తి కావడంతో ఓట్ల లెక్కింపు కోసం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లను కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన తరువాత కొద్ది గంటల పాటు చురుగ్గా కొనసాగి మధ్యాహ్నానికి కొంత మందగించినప్పటికీ తిరిగి సాయంతానికి వేగం పుంజుకుంది. రాష్ట్రం మొత్తం మీద 70.74 శాతం (2018తో పోలిస్తే మూడు శాతం తక్కువ) పోలింగ్ నమోదు కాగా భాగ్యనగరంలో మాత్రం ఎప్పటిలాగానే అత్యల్పంగా 39.97 శాతం పోలింగ్ నమోదయింది. ఈ విధంగా జంటనగరాల ఓటర్లు ప్రజాస్వా స్ఫూర్తి పట్ల తమకు గల నిర్లిప్తతను అలసత్వాన్ని మరోసారి ప్రదర్శించుకున్నట్లయింది. రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలైన సిద్ధిపేటలో 77.19 శాతం, రాజన్న సిరిసిల్లలో 71.87 శాతం, కామారెడ్డిలో 71శాతం, కరీంనగర్ 69.22 శాతం పోలింగ్ నమోదయింది. కాగా మునుగోడులో అత్యధికంగా 91.50 శాతం,అత్యల్పంగా హైదరాబాద్ పాతబస్తీలోని యాఖుత్‌పురలో 31.60 శాతం పోలింగ్ నమోదయింది. కొన్ని కేంద్రాలలో ఇవిఎంలు మొరాయించడం తదితర కారణాల వలన పోలింగ్ దాదాపు రాత్రి తొమ్మిదిన్నర గంటల వరకు కూడా కొనసాగింది. అయితే ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకుని క్యూలో నిల్చున్న ఓటర్లను మాత్రమ ఓటు వేయడానికి అనుమతించారు. జంటనగరాలలోని వివిధ శాసనసభ నియోజకవర్గాలలో పోలింగ్ శాతం ఈ విధంగా ఉంది. బహదూర్‌పుర 39.11, చంద్రాయన్‌గుట్ట 39, చార్మినార్ 34.02, గోషామహల్ 45.79, జూబ్లీ హిల్స్ 44.20, కార్వాన్ 40.49, ఖైరతాబాద్ 45.50, మలక్‌పేట్ 46.90, ముషీరాబాద్, నాంపల్లి 32.40, సనత్ నగర్ 51.86, సికింద్రాబాద్ 45.01, సికింద్రబాద్ కంటోన్మెంట్ 47.14, యాకుత్‌పుర 31.60 (వివిధ మాధ్యమాల ద్వారా లభించిన సమాచారం ఆధారంగా) జిల్లాలవారీగా చూస్తే యదాద్రి భువనగిరి జిల్లా 90.03 శాతంతో మొదటిస్థానంలో, 39.97 శాతంతో హైదరాబాద్ చివరి స్థానంలో నిలిచాయి. తెలంగాణ లోని మొత్తం 33 జిల్లాల్లో అత్యధికంగా 15 అసెంబ్లీ నియోజక వర్గాలు కలిగిన హైదరాబాద్ జిల్లా పేలవమైన పోలింగ్ శాతంతో మరోసారి వార్తలకెక్కింది. హైదరాబాద్ తర్వాత మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 49.25 శాతం (సుమారు), రంగారెడ్డి జిల్లాలో 59.94 శాతం (సుమారు) పోలింగ్ నమోదైంది. కాగా ఈ మూడు ప్రాంతాలు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్



*చైతన్యవంతులైన ఓటర్ల ద్వారానే విలువలతో కూడిన పటిష్టమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందన్నది నిర్వివాదాంశం. పోలింగ్‌లో పాల్గొనకుండా నిరాసక్తతను ప్రదర్శించే యువత ప్రత్యేకించి అవెరికా 35వ అధ్యక్షుడు జాన్‌ఎఫ్ కెన్నెడి 'మీ దేశం మీ కోసం ఏమి చేయగలదో అడగకండి- మీ దేశం కోసం మీరు ఏమి చేయగలరో అడగండి' అని ప్రసంగించిన చారిత్రాత్మక పదాలు సమాజ హితం కోసం ప్రతి అమెరికన్ ఏదో ఒక విధంగా సహకరించేలా ప్రభావితం చేయడంలో దోహదమయ్యాయన్న విషయాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకుని ప్రజాస్వామ్య పరిపుష్టికి సహకరించాలి.*

కార్పొరేషన్ అంతర్భాగం కావడం గమనార్హం. జంటనగరాల్లోని ఓటర్లలో అవగాహన కల్పించడంతోపాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మెమో నెం.5087/ఇఎల్ఆసిఎస్.ఎ 28.11.2023 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంస్థలకు వేతనంతో కూడిన సాధారణ సెలవుదినంగా ప్రకటించినప్పటికీ హైదరాబాద్‌లో అత్యధికంగా విద్యావంతులైన పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ బూత్‌లకు వెళ్లేందుకు ఆసక్తి చూపకపోవడం ఆశ్చర్యం కలిగించకమానదు. రాజకీయ నాయకులను విమర్శించడంలో వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపడంలో సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టడంలో, దేశ రాష్ట్ర అభివృద్ధి గురించి హేళనగా మాట్లాడడంతో ఎంతో చురుకుగా ఉండే చాలామంది హైదరాబాద్ ఓటర్లు ఓటు వేసే విషయంలో మాత్రం నిర్లిప్తంగా, నిస్సత్తువగా వ్యవహరించడం ఎంత మాత్రం సమర్థనీయం కాదు. ఈ సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు జిహెచ్ఎంసి క్రీడాకారులు, సినీ ప్రముఖులు, స్థానిక ప్రభావశీలుర వీడియోలను సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేయడంతోపాటు ఎంజిబిఎస్, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లోని స్క్రీన్‌లపై కూడా ప్రదర్శించింది. అయితే పోలింగ్ వారాంతం(శుక్రవారం) కావడం, శని, ఆదివారాలు కూడా సెలవు రోజులు కావడంతో చాలా మంది ఐటీ, ఇతర ఉద్యోగులు ఓటింగ్‌కు దూరంగా ఉండి సరదాగా గడిపేందుకు మొగ్గుచూపారు. మొదటిసారి ఓటు హక్కు పొందిన ఓటర్లతో పాటు మరింత మంది యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఇది భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 25 జనవరి 2011 నుండి నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా యువ ఓటర్ల ద్వారా భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్ష పాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభా వితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము అని ప్రతిజ్ఞ చేయిస్తారు. అంతేకాక వివిధ స్వచ్ఛంద సంస్థలతోపాటు భారత్ స్కౌట్స్, బాల భటుల ద్వారా పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంతాలలోని వయోజనులు ఇతర ఓటర్లకు ఓటు హక్కుపై అవగా హనా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సగానికి పైగా హైదరాబాద్ ఓటర్లు అలసత్వంతో పోలింగ్‌లో పాల్గొనక పోగా ములుగు జిల్లా వాజేడు మండలం కొంగాల పంచాయతీ పరిధిలోని పెనుగోలు ఆదివాసీ కుటుంబాలు మూడు గుట్టలు ఎక్కి దిగి, మూడు వాగులు దాటి పదహారు కిలోమీటర్లు నడిచి పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవడం బహుదా ప్రశంసనీయం. 2024 ప్రథమార్థంలో లోక్‌సభ ఎన్నికలు రానున్న నేపథ్యంలో, పట్టణ ప్రాంత ఓటర్లు ప్రత్యేకించి హైదరాబాద్ ఓటర్ల దృక్పథంలో ప్రజాస్వామ్య విలువల పట్ల సానుకూల మార్పు ఏర్పడుతుందని భావిద్దాం. చైతన్యవంతులైన ఓటర్ల ద్వారానే విలువలతో కూడిన పటిష్టమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందన్నది నిర్వివాదాంశం. పోలింగ్‌లో పాల్గొనకుండా నిరాసక్తతను ప్రదర్శించే యువత ప్రత్యేకించి అవెరికా 35వ అధ్యక్షుడు జాన్‌ఎఫ్ కెన్నెడి 'మీ దేశం మీ కోసం ఏమి చేయగలదో అడగకండి- మీ దేశం కోసం మీరు ఏమి చేయగలరో అడగండి' అని ప్రసంగించిన చారిత్రాత్మక పదాలు సమాజ హితం కోసం ప్రతి అమెరికన్ ఏదో ఒక విధంగా సహకరించేలా ప్రభావితం చేయడంలో దోహదమయ్యాయన్న విషయాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకుని ప్రజాస్వామ్య పరిపుష్టికి సహకరించాలి. ●

# జనవరి 22న శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ




## అయోధ్యలో భారీగా ఏర్పాట్లు
## హాజరుకానున్న ప్రధాని మోడీ

**అయోధ్య,డిసెంబరు 2 :** యావత్తు భారతదేశం ఎంతో అసక్తి ఎదురు చూస్తున్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో చేపట్టిన రామమందిరం ప్రారంభోత్స వానికి రంగం సిద్ధమైంది. ప్రాణపతిష్టాపన కార్యక్ర మానికి మొత్తం 6,000 మంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. యావత్తు భారత దేశం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఉత్తర ప్రదేశ్‌లోని ఆయోధ్యలో చేపట్టిన రామ మందిరం ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమైంది. జనవరిలో ఈ ఆలయం భక్తులకు అందుబాటులోకి రానుంది. పదిరోజుల పాటు జరిగే ప్రతిష్ఠ ఉత్సవాలు వచ్చే ఏడాది జనవరి16న ప్రారంభమవుతాయి. ఆలయ గర్భగుడిలో రాముని విగ్రహ ప్రతిష్ఠను 2014 జనవరి 22 మధ్యాహ్నం 12.45-1.00గంట మధ్య నిర్వహించనున్నట్టు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్ఠాప మహోత్సవానికి ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ఇక ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమానికి మొత్తం 6,000 మంది ప్రముఖులు ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ పోస్టు ద్వారా అందరికీ ఆహ్వానాలు పంపినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. పూజారులు, దాతలు సహా దేశంలోని పలువురు రాజకీయ నాయకులు సహా మొత్తం 6,000 మంది అతిథులకు ఆహ్వానం పంపినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న పలువురు పూజారులు, సాధువులేకాదు, ప్రధాని మోడీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో సహా అగ్ర రాజకీయ నాయకులు కూడా జనవరి 22న జరిగే వేడుకుల్లో పాల్గొననున్నారు. అయోధ్య సాధువులు అతిథులను సాదరంగా ఆహ్వానించనున్నారు. మరో వైపు రామమందిర ప్రారంభత్సవం సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జనవరి2024లో రాష్ట్రం లోని ప్రధాన దేవాలయాల్లో అఖండ రామాయణం, హనుమాన్ చాలీసా పారాయణాలను నిర్వహించ నుందని వారు వెల్లడించారు. మరోవైపు ఆలయ నిర్మాణ పనులుకూడా శరవేగంగా జరుగుతు న్నాయి. ఈ ఏడాది చివరికల్లా పూర్తవుతాయని రామజన్మభూమి క్షేత్ర ట్రస్ట్ ఇప్పటికే తెలిపింది.

**15 కల్లా అయోధ్యలో అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధం**

అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రామాలయం ప్రారంభోత్సవానికి ముందే అయోధ్య అంతర్జాతీయ విమానాశ్రయాన్ని సిద్ధంచేయ నున్నట్లు యుపి ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ తెలిపారు. శనివారం ఆయన అయోధ్యలోనిర్మాణ కార్యక్రమాలను సమీక్షించిన తర్వాత మాట్లాడుతూ మొదటిదశ అంతర్జాతీయ విమానాశ్రయం ఈనెల 15వ తేదీకి సిద్ధం అవుతుందని, ఈ ఎయిర్ పోర్టును మర్యాద పురుషోత్తం శ్రీరాం అంతర్జా తీయ విమానాశ్రయంగా పేరుపెడుతున్నట్లు తెలి పారు. ఈ విమానాశ్రయంలో బోయింగ్ 737, ఎయిర్‌బస్ 319, ఎయిర్‌బస్ 320 విమానాలను కూడా లాండింగ్ అయ్యేందుకు వీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కేంద్రపౌరవిమానయాన మంత్రి జ్యోతి రాదిత్య సింధియా, సహాయ మంత్రి మేజర్‌జనరల్ వికెసింగ్‌లు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించిన మొత్తం డిజిటల్ నివేదికలను కేంద్ర మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి సమీక్షించారు. ప్రధాని మోడీ చూపిం చిన ప్రత్యేక శ్రద్ధ వల్లనే అయోధ్యలో రామమందిర నిర్మాణం శరవేగంగా సాగుతున్నదని అన్నారు. నవీన భారతావనికి కొత్త అయోధ్య ఇకపై కనిపి స్తుందని అన్నారు. అయోధ్యలో ఇప్పటివరకూ చిన్నపాటి ఎయిర్‌పోర్టు మాత్రమే ఉందని, ఇపుడు 821 ఎకరాల్లో కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధం అవుతున్నదని అన్నారు. అయోధ్య సందర్శ కులకు అనువైన మౌలికవసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా హనుమాన్‌గర్హి ప్రాంతంలో సిఎం ఆరతి, దర్శన్‌పూజలు నిర్వహిం చారు. హనుమాన్ గర్హితోపాటు రామ్ లల్లా విగ్రహా లకు ప్రముఖులందరూ పూజలు నిర్వహించారు.




## ఆదిత్య-ఎల్1లో రికార్డయిన సౌరగాలులు
### ఫొటో షేర్ చేసిన ఇస్రో

**బెంగళూరు,డిసెంబరు 2 :** సూర్యుడిని అధ్య యనంచేసేక్రమంలో లాగ్రాంజ్ పాయింట్‌కు చేరువ వుతున్న 'ఆదిత్య-ఎల్1'.. సౌర గాలులను రికార్డు చేసింది. ఆ ఫొటోలను ఇస్రో సామాజిక మాధ్య మాల్లో పంచుకుంది. సూర్యుడిని అధ్యయనం చేసేందుకు రోదసిలోకి దూసుకెళ్లిన 'ఆదిత్య-ఎల్1' తన ప్రయాణంలో మరో రాయిని అందుకుంది. ఈ ఉపగ్రహంలోని ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్ తన ఆపరేషన్స్‌ను ప్రారంభించిందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో తాజాగా వెల్లడించింది.ఈ పేలోడ్‌లోని రెండు పరికరాలు పరిశోధనలను విజయవంతంగా కొనసాగిస్తున్నాయిని, ఇవి సౌరగాలులను అధ్య యనం చేస్తున్నాయని తెలిపింది. ఈ ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్‌లో రెండు పరికరాలు ఉన్నాయి. ఇందులోని సూపర్ థర్మల్ అండ్ ఎనర్జిటిక్ పార్టికల్ స్పెక్ట్రో మీటర్‌ను సెప్టెంబరు10న, సోలార్ విండ్ అయాన్ స్పెక్ట్రో మీటర్‌ను నవంబరు 2న యాక్టివేట్ చేశారు. ఈ రెండు తమ కార్యకలాపాలను సజావుగా సాగిస్తు న్నాయని ఇస్రో తమ తాజా ప్రకటనలో వెల్లడిం చింది. స్విస్‌లో ఉన్న రెండు సెన్సర్లు 360 డిగ్రీల్లో తిరుగుతూ పనిచేస్తున్నాయి. ఇవి నవంబరు లోని రెండు తేదీల్లో సోలార్ విండ్ ఆయాన్లు, ప్రైమరీ ప్రోటాన్స్, అల్ఫా పార్టికల్స్‌ను విశ్లేషించి నట్లు ఇస్రో తెలిపింది. ఈ సెన్సర్ సేకరించిన ఎనర్జీ హిస్టోగ్రామ్‌ను పరిశీలించిన తర్వాత ప్రోటాన్, ఆల్ఫా పార్టికల్స్‌లో కొన్ని వైవిధ్యాలు ఉన్నట్లు గుర్తించామని ఇస్రో పేర్కొంది. ఈ తాజా విశ్లేషణతో.. సౌర గాలులు లక్షణాలపై సుదీర్ఘంగా నెలకొన్న ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు దొరికే అవకాశముందని ఇస్రో వివరించింది. అంతేగాక, సౌర గాలుల్లో అంతర్లీనంగా ఉండే ప్రక్రియలు, భూమిపై అవి ఎలాంటి ప్రభావం చూపుతాయనే విషయంపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని తెలిపింది. ఇక, లాంగ్రాంజ్ పాయింట్ వద్ద చోటు చేసుకునే కరోనల్ మాస్ ఎజెక్షన్‌పై ఓ అవగాహనకు రావచ్చని వెల్ల డించింది.

సూర్యుడిపై అధ్యయనం కోసం ఈ ఏడాది సెప్టెంబరు 2న నింగిలోకి దూసుకెళ్లిన 'ఆదిత్య-ఎల్1'తన ప్రయాణంలో దాదాపు చివరి దశను చేరుకుంది. ఈ ఉపగ్రహాన్ని ఎల్1 పాయింట్ ఎల్1లో ప్రవేశపెట్టేందుకు నిర్వహించాల్సిన విన్యాసాలు వచ్చే ఏడాది జనవరి 7వ తేదీ నాటికి పూర్తవుతాయని ఇటీవల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమ నాథ్ తెలిపారు. భూమి నుంచి 15 లక్షల కి.మీ దూరంలో ఉన్న లాంగ్రాంజ్ పాయింట్-1 చేరాక.. దాని కక్ష్యలో పరిభ్రమిస్తూ ఆదిత్య-ఎల్1 సూర్యు డిని అధ్యయనం చేస్తుంది.



### భారత్-బంగ్లా సరిహద్దుల్లో
## చొరబాటుదారులు 716 మంది అరెస్టు

**త్రిపుర, డిసెంబరు 2:** త్రిపురలోని భారత్-బంగ్లాదేశ్ సరిహద్దులో ఈ యేడాది 716 మందిని అరెస్టు చేశారు. చొరబాటుదారుల్లో 112 రోహిం గ్యాలు, 319 మంది బంగ్లాదేశీయులు ఉన్నారని సరిహద్దు భద్రతా దళం అధికారి పేర్కొన్నారు. బిఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా త్రిపుర ఫ్రాంటియర్ హెడ్‌క్వార్టర్స్‌ను ఉద్దేశించి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆర్కే సింగ్ మాట్లా డారు. గతేడాది ఈశాన్య రాష్ట్రాలతో అంతర్జాతీయ సరిహద్దు దాటి అక్రమంగా 150 మంది బంగ్లా దేశీయులు, 160 మంది భారతీయులు, 59 మంది విదేశీయులు ఉన్నారన్నారు.

2023లో 319 మంది బంగ్లాదేశీయులు, 112 మంది రోహింగ్యాలు, 285 మంది భారతీయులను పట్టుకున్నారు. ఈ యేడాది బిఎస్ఎఫ్ రూ. 23.12 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. బంగ్లాదేశ్‌తో బిఎస్ఎఫ్ సరిహద్దు గార్డు లకు మంచి సంబంధాలుఉన్నాయి. ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు తగినస్థాయిలో క్రమం తప్పకుండా చర్చలు జరుపుతున్నాయి. బంగ్లాదేశ్‌తో త్రిపుర 856 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును పంచుకుంటుంది.

## దేశంలో కరోనా తాజా కేసులు-88
### మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబర్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 88 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,02,103కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడిం చింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,407మంది కోలుకోగా 396 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,300కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,71,942కి చేరగా,80,23,367మంది వరకు కోలుకున్నారు.1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,07,961కి చేరింది.అందులో 68,35,654 మంది కోలుకున్నారు. 72,043 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,88,936కి చేరింది.అందులో 40,48,569మంది కోలుకున్నారు. 40,359 మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,744కి చేరింది. అందులో 35,72,667మంది కోలుకున్నారు. 38,081మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,504మందికి కరోనా సోకింది. 21,21, 731మంది కోలుకున్నారు. 23,715మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,26,543కి చేరింది.అందులో 21,04, 986మంది కోలుకున్నారు.

### 'ట్రాక్.. హంట్.. కిల్..'
# యుద్ధం ఆగినా.. ఇదే మంత్రం!



**జెరూసలెం,డిసెంబరు 2 :** వివిధ దేశాల్లో తలదాచు కుంటున్న హమాస్ ఉగ్రవాద సంస్థలోని కీలక నేతల్ని మట్టుబెట్టేందుకు ఇజ్రాయెల్ సరికొత్త వ్యూహాన్ని అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఇజ్రాయెల్-హమాస్ పరిస్థితులు ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. ప్రపంచ దేశాల ఒత్తిడితో ఒక వేళ గాజాపై ఇజ్రా యెల్ యుద్ధాన్ని విరమించినా.. హమాస్ ఉగ్రవాద సంస్థలోని కీలక నేతలను అంతమొందించేందుకు ఇజ్రాయెల్ ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసినట్లు అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఈ విషయంలో ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు.. పూర్వపు ప్రధాని గోల్డా మెయిర్ అడుగు జాడల్లో నడుస్తున్నట్లు తెలుస్తుంది. అప్పట్లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇజ్రాయెల్ శత్రువులను అంతం చేసేందుకు గోల్డా వెయిర్ 'ఆపరేషన్ రేత్ ఆఫ్ గాడ్' పేరుతో ఆపరేషన్ చేపట్టారు. తాజాగా నెతన్యాహు కూడా వివిధ దేశాల్లో ఉన్న హమాస్ కీలక నేతలను ఏరివేసేలా తమ దేశ నిఘా సంస్థ మొసాద్‌కు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం వెలువరించింది. నేతన్యాహు ఆదేశాల మేరకు మొసాద్ కూడా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

హమాస్‌లో కీలక నేతలు ఎవరు? వాళ్లు ఏయే దేశాల్లో ఉంటూన్నారు?తదితర వివరాలు ఇప్పటికే నేతన్యాహు దగ్గర ఉన్నట్లు తెలుస్తోంది. సాధార ణంగా హమాస్‌లోని కీలక నేతలంతా తుర్కియే, లెబనాన్, ఖతార్ దేశాల్లో ఉంటున్నారు. అక్కడి నుంచే కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. వాళ్లను మట్టుబెట్టేందుకు ట్రాక్.. హంట్.. కిల్ (అనుసరించు.. వేటాడు.. చంపు) అనే సూత్రాన్ని ఇజ్రాయెల్ పాటిస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఇజ్రాయెల్ అనుసరించబోయే వ్యూహంపై మొసాద్ మాజీ డైరెక్టర్ ఎఫ్రైమ్ హేలేవి ఆందోళన వ్యక్తం చేసినట్లు వాల్‌స్ట్రీట్‌పేర్కొంది. అలాంటి ఆనాలోచిత చర్యలు తీవ్ర పరిణామాలకు దారితీస్తాయని, ఇజ్రా యెల్ దేశాన్ని మరింత అస్థిరపరుస్తాయని ఆయన హెచ్చరించునట్లు సమాచారం. ప్రపంచ వ్యాప్తంగా హమాస్ లక్ష్యాలను నిర్మూలించేందుకు ప్రయ త్నిస్తే.. ఇజ్రాయెల్‌కు ముప్పు తప్పదని ఆయన అభిప్రాయపడినట్లు వాల్‌స్ట్రీట్ వెల్లడించింది. "ప్రపంచ వ్యాప్తంగా హమాస్ మూలాలను అంత మొందిచాలనుకోవడం ప్రతీకారం తీర్చుకోవడమే తప్ప.. తమ లక్ష్యాన్ని సాధించినట్లు కాదు అని హేలేవి పేర్కొన్నారు. హిట్‌లిస్ట్‌లో ఉన్నద వీళ్లే: 60 ఏళ్ల ఇస్మాయిల్ హనియే గతంలో పాలస్తీనా ప్రధానమంత్రిగా సేవలందించారు.

2017లో హమాస్ పొలిటికల్ బ్యూరో అధిపతిగా ఎన్నికయ్యారు. 2006లో అతడు ప్రధానిగా ఉన్న సమయంలో విషంపూసిన లేఖను ఆయనకు పంపి ..అంతమొందించేందుకు కుట్ర జరిగింది. ప్రస్తుతం హమాస్ కార్యకలాపాలకు దూరంగా తుర్కియే-ఖతార్ మధ్య ప్రాంతంలో ఉంటున్నట్లు సమా చారం. హమాస్ మిలటరీ విభాగానికి మహ్మద్ డెయిఫ్ అధ్యక్షుడు. ఇతడిని అంతమొందించేందుకు ఇజ్రాయెల్ ఇప్పటి వరకు దాదాపు 6 సార్లు ప్రయ త్నించి విఫలమైంది. అమెరికా రూపొందించిన అంతర్జాతీయ ఉగ్రవాదుల జాబితాలో 2015 నుంచి ఇతడి పేరు ఉంది. అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన మారణహోమం సమయంలో బయటపడిన వాయిస్ మెసేజ్‌లో మాట్లాడింది ఈయనేనని ఇజ్రాయెల్ అనుమానిస్తోంది. ప్రస్తుతం ఇతడు ఎక్కడ ఉన్నాడని స్పష్టంగా తెలియక పోయినా.. గాజాస్ట్రిప్‌లోనే ఉంటూ ప్రత్యక్ష యుద్ధంలో పాల్గొంటున్నట్లు ఇజ్రాయెల్ అనుమా నిస్తోంది. 61ఏళ్ల యహ్యా సిన్వార్ .. హమాస్ మిలటరీ విభాగం బ్రిగేడ్స్ కమాండర్‌గా వ్యవహ రిస్తున్నాడు. 2017లో గాజాలోని హామాస్ విభా గానికి సిన్వార్ అధ్యక్షుడిగా ఎంపికయ్యాడు. దాదాపు 23 ఏళ్లకు పైగా ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న ఇతడు .. 2011లో విడుదలయ్యాడు. ఫ్రాన్స్-ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్ షలిత్‌ను అపహ రించిన హమాస్ ఉగ్రవాదులు. అతడిని అప్పగించా లంటే సిన్వార్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఇజ్రాయెల్ అప్పగించింది. ఖలేదా మషల్ ...హమాస్ పొలిట్ బ్యూరో వ్యవస్థాపక సభ్యుడు 2017 వరకు పొలిట్ బ్యూరో ఛైర్మన్‌గానూ వ్యవహించాడు. ప్రస్తుతం ఇతడు ఖతార్‌లో ఉన్నట్లు ఇజ్రాయెల్ అనుమా నిస్తోంది. 1997లో జోర్డాన్ వెళ్లిన ఇతడిపై మొసాద్ ఏజెంట్లు హత్యాప్రయత్నం చేశారు. కెనడా టూరిస్టుల వేషంలో వెళ్లి అతడి కళ్లలోకి ప్రమాద కరమైన స్ప్రే కొట్టడంతో కోమాలోకి వెళ్లిపో యాడు. అతడిని కిడ్నాప్ చేసిన మొసాద్ ఏజెంట్లు రహస్యప్రదేశంలో బంధించారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటర్ జోక్యం చేసుకోవడంతో .. ఆసయంలో మొసాద్ చీఫ్‌గా ఉన్న డానీ విరుగుడు మందుతో జోర్డాన్ రాజధాని అమ్మన్‌కు వెళ్లాల్సి వచ్చింది. మరోవైపు వందలాది మంది ఉగ్రవాదుల ఫొటోలు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం గోడలపై ఉన్నాయని, వాళ్లందరినీ ఎట్టిపరిస్థితుల్లోనూ విడిచిపెట్టేది లేదని రక్షణశాఖ మంత్రి యోవ్ గల్లాంత్ చెప్పడం వాల్‌స్ట్రీ జర్నల్ కథనానికి మరింత బలం చేకూరుస్తోంది.

### ఎథిక్స్ కమిటీ సిఫారసుల లీక్‌పై
## అఖిలపక్ష భేటీలో విపక్షం ఫైర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఈనెల 4వ తేదీనుంచి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం శని వారం పార్లమెంటు భవనం లైబ్రరీ హాలులో నిర్వ హించారు. మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, ప్రహ్లాద్‌జోషి లతోపాటు వివిధ పక్షాల నాయకులు ఈసమా వేశంలో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలు సజా వుగా సాగాలని ఇందుకు విపక్షాలు పూర్తిస్థాయిలో సహకరించాలని మంత్రులు విజ్ఞప్తిచేసారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం, ఐపిసి సిఆర్పీసీ చట్టాల్లో మార్పులుచేస్తున్న బిల్లులు పార్లమెట్‌లో ప్రవేశపెట్టేందుకు వస్తున్నాయి. అంతేకాకుండా సమావేశంలో టిఎంసి సభ్యులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. తమ పార్టీ ఎంపి మహువామైత్రిపై క్రమశిక్షణ వేటును ఎథిక్స్ కమిటీ సిఫారసు చేసిం దన్న వార్తలు లోక్‌సభలోప్రవేశపెట్టడానికి ముందే మీడియాకు ఎలా లీక్ అయ్యాయని ఎంపిలు డెరెక్ ఓబ్రెయిన్, కాంగ్రెస్ నేత ఆధిర్‌రంజన్ చౌదరిలు ప్రశ్నించారు. లోక్‌సభలో చర్చకురాకముందే మీడియాకు లీక్ కాకుండా చర్యలుచేపట్టాల్సింది పోయి ఎలా లీక్‌చేసారని ప్రశ్నించారు. ఎథిక్స్ కమిటీ తాజా నివేదిక ఇప్పటికే మీడియాలో ప్రచు రించారని, కొందరు ఎంపిలు సస్పెన్షన్ అవుతారని ఆ నివేదికలో సిఫారసుచేసినట్లు మీడియా కథనాలు వచ్చాయన్న అంశాన్ని గుర్తుచేసారు. ఉభయసభల్లో చర్చించిన తర్వాత మాత్రమే సభాధ్యక్షులకు ఈ నివేదికపై చర్యలు తీసుకునే హక్కు ఉంటుందని ఎంపి ఓబ్రెయిన్ చెప్పారు.

అలాగే ఐపిసి, సిఆర్పీసి,సాక్ష్యం చట్టాల్లో మార్పులు తెచ్చే బిల్లులను ఇప్పటికిప్పుడు ప్రవేశపెట్టవద్దని పలువురు విపక్షనేతలు సూచించారు. టిఎంసి ఎంపిలతోపాటు కాంగ్రెస్ ఎంపి జైరామ్‌రమేష్ పలు వురు విపక్ష పార్టీల నాయకులు ఈసమావేశంలో పాల్గొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మూడు కీలక బిల్లులను తీసుకువస్తున్న సంగతి తెలిసిందే. అలాగే క్యాష్ ఫర్ క్వెయిరీ (ప్రశ్నలు వేసేందుకు సొమ్ములు) ఆరోపణలు ఎదుర్కొంటున్న టిఎంసి ఎంపి మహువా మొయిత్రాపై ఎథిక్స్ కమిటీ నివేదికకూడా చర్చకు వస్తోంది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఈబిల్లులను అధికారపక్షం ప్రవేశపెట్టలేదు. విపక్షాలనుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఈబిల్లులు మినహాయించి మహిళా రిజర్వేషన్ బిల్లునుమాత్రమే ప్రవేశపెట్టింది. అలాగే చీఫ్ ఎలక్షన్‌కమిషనర్; ఎలక్షన్ కమిషనర్‌ల నియామకాలు, కేబినెట్ సెక్రటరీల నియామకాల పైనా కూడా విపక్షాలు సవరణలపై మండిపడ్డాయి.

## లడఖ్‌లో బంగ్లా భూకంప ప్రభావం
### తీవ్రస్థాయిలోనే ప్రకంపనలు

**ఢాకా, డిసెంబరు 2:** బంగ్లాదేశ్‌లోమరోసారి భూకంపం వణికించింది. రిక్టర్‌స్కేలుపై 5.6 తీవ్రతతో ఈ ప్రకంపనలు సంభవించాయి. శని వారం ఉదయం 9.05 గంటలకు బంగ్లాదేశ్‌లోని చాలాప్రాంతాల్లో భూమి కంపించింది. బంగ్లాకు సరిహద్దుల్లోనే ఉన్న పశ్చిమబెంగాల్‌లోని చాలా ప్రాంతాల్లోకూడా భూమి స్వల్పంగా కంపించింది. ఈఘటనల్లో ఎలాంటి నష్టం జరగలేదని భూకంప తీవ్రతకు సంబంధించి నివేదిక రావాల్సి ఉందని అధికారులు వెల్లడించారు.

కోల్‌కత్తాపోలీసులు మున్సిపల్ అధికారులుసైతం ఇందుకు సంబంధించి ఎలాంటి ప్రాణ,ఆస్తినష్టాలు జరగలేదని వెల్లడించారు. అలాగే ఢాకా భూకంప ప్రభావం సరిహద్దుల్లో ఉన్న లడక్‌ప్రాంతంలో కూడా చూపించింది.

రెండుపర్యాయాలు భూమి వణికించే విధంగా ప్రకంపనలు సంభవించినట్లు అధికారులు తెలిపారు. రిక్టర్ స్కేలుపై 3.4 తీవ్రతతో సంభవించినట్లు తేలింది. పదికిలోమీటర్ల లోతున లడక్‌లో ఈప్రకంపనలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

### రైటైర్డ్ న్యాయమూర్తుల చేతుల్లోనే
## ఆర్బిట్రేషన్ వ్యవస్థ: ఉపరాష్ట్రపతి



**న్యూఢిల్లీ,డిసెంబరు 2 :** దేశ ఆర్బిట్రేషన్ వ్యవస్థ రిటైర్డ్ న్యాయమూర్తుల చేతుల్లో ఉందని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అన్నారు. ఇంటర్నేషనల్ కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్‌లో శనివారం.. జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అర్హులైన ఇతరులకు అవకాశాలు కల్పించడం లేదన్నారు. దేశ ఆర్బిట్రేషన్ వ్యవస్థ రిటైర్డ్ న్యాయమూర్తుల చేతుల్లో ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్ అన్నారు. ఇంటర్నే షనల్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌లో జరిగిన కార్యక్ర మంలో ఈవ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు మనం అత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం వచ్చిందని, అవసరమైన మార్పులు చేయాలన్నారు. అవసర మైతే చట్టాలను సైతం మార్పు చేయాలన్నారు. దేశంలో ఉన్నతంగా రిటైర్డ్ జడ్జిలకు ఆర్బిట్రేషన్ వ్యవస్థపై ఇంత బలమైన పట్టు ఏదేశంలోనూ, మరే ఇతర వ్యవస్థలోనూ లేదని అన్నారు. కార్యక్రమానికి హాజరైన సుప్రీం కోర్టు సీజేఐ జస్టిస్ చంద్రచూడ్‌ను ఉపరాష్ట్రపతి ప్రశంసించారు. ఒక వ్యక్తి ఈ దేశ న్యాయవ్యవస్థలో పెనుమార్పులు తెస్తున్నారని, ఆయే దేశప్రధాన న్యాయమూర్తి అంటూ కితాబిచ్చారు.

కార్యక్రమంలోపాల్గొన్న సిజెఐ ఆర్మిట్రేషన్ వ్యవ స్థలో వైవిధ్యం కొరవడిందని.. రిటైర్డ్ న్యాయ మూర్తిలు ఈ రంగంలో ఆధిపత్యం చెలాయిస్తున్నా రన్నారు. దీనిపై వైస్ ప్రెసిడెంట్ స్పందిస్తూ.. ఆయనకు (సిజెఐకి) సెల్యూట్ చేస్తున్నా నని.. ఇతర అర్హులైన వారిని విస్మరిస్తున్నారన్నారు. సిజెఐ చేసిన ఈ ప్రకటన తనకు చిరకాలం గుర్తుండి పోతుందని, మధ్యవర్తిత్వ ప్రక్రియకు బలం చేకూరుతుందని ఉపరాష్ట్రపతి అన్నారు. భారత్‌లో తగినంత సంఖ్యలో అర్హత ఉన్న వ్యక్తులు ఉన్నారని.. కానీ వారు ఆర్బిట్రేషన్ వ్యవస్థలోకి ఎంపికవడం లేదన్నారు.

## అంతర్జాతీయ మారిటైమ్ సంస్థకు భారత్ ఎన్నిక

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** అంతర్జాతీయ మారిటైమ్ సంస్థ పాలకమండలికి భారత్ రెండోసారి ఎన్నిక యింది. లండన్‌లో జరిగిన ద్వైవార్షిక సమావేశంలో జరిగిన ఎన్నికల్లో భారత్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయింది. అంతర్జాతీయ సముద్ర రవాణా వాణిజ్యం ఉన్న పది దేశాల్లో భారత్ కూడా ఉంది. ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, నెద ర్లాండ్స్, స్పెయిన్, స్వీడన్, యునైటెడ్ అరబ్ దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. బ్రిటన్‌లోని భారత హైకమిషనర్ విక్రమ్ దొరైసామి మాట్లా డుతూ ఈ ఎన్నిక ప్రపంచ మారిటైమ్ కార్యకలా పాలకు భారత్ చిత్తశుదద్ధిని స్పష్టంచేస్తోందని అన్నారు. అంతర్జాతీయ సమాజం భారత్‌కు అందిస్తున్న మద్దతుకు ఆయన ధనయవాదాలు చెప్పారు. ఐఎంఒ మండలి కేటగిరిబిలో భారత్ నిరంతర సేవలు అందిస్తున్నదన్నారు. సత్వర అభివృద్ధి, విస్తరణ వంటి వాటితోపాటు దేశీయ షిప్పింగ్ రంగంనుంచి గ్లోబల్ మారిటైమ్ కార్యకలా పాలు మరింతగా విస్తరించేందుకు వీలుకలుగుతుం దని దొరైసామి చెప్పారు. జలవనరుల రంగంలో ఐఎంఒ అత్యున్నతస్థాయి సంస్థగా నిలుస్తోంది. అంతర్జాతీయ వాణిజ్యం, రవాణ వంటి ఇతర అన్ని మారిటైమ్ కార్యకలాపాలను నియంత్రిస్తోంది. ప్రతిసారి సమావేశాలు ఐఎంఒ కేంద్రకార్యాలయం లండన్‌లో సమావేశం అవుతాయి. మొత్తం 175 దేశాలు ఈ సంస్థలో సభ్యత్వం కలిగి ఉన్నాయి. మరో మూడు అసోసియేట్ సభ్యదేశాలు కూడా ఉన్నాయి. కేంద్రకార్యాలయంలో జరిగే వార్షిక సమావేశాల్లోనే 40 మంది సభ్యులతోకూడిన మండలిని వచ్చే రెండేళ్లకాలానికి ఎన్నుకుంటుంది.

## 4 రాష్ట్రాల్లో గెలుస్తాం: మల్లికార్జున ఖర్గే

**బెంగళూరు,వార్త బెంగళూరు ప్రనినిధి, డిసెంబర్2:** 5రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగుచోట్ల గెలుస్తుందని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గె చెప్పారు.ఆయన శనివారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడారు.తనకు అందిన సమా చారం మేరకు తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్తాన్,చత్తీస్‌ఘర్ రాష్ట్రాల్లో ఈసారి కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయనుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేసిన నాయకులు కార్యకర్తలు ఈసారి పై నాలుగుచోట్ల విజయం సాధిస్తామని ఆత్మ విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.ఈ ఎన్నికల్లో మోదీ ఆటలు సాగలేదని చెప్పారు.తెలంగాణలో కొత్త రాజ్యం ఏర్పాటయ్యాక తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ సర్కారు ఏర్పాటు కానుం దన్నారు.ఈసారి తెలంగాణలో కాంగ్రెస్ నాయకత్వం సమైక్యంగా పనిచేసింది. ఇది పార్టీ విజయానికి దోహదం చేసిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ దేశ సమైక్యత కోసం మానవత్వం ఆధారంగా అందరికి అవకాశాలు పేరిట పనిచేస్తుందని చెప్పారు.దేశ సమగ్రత కోసం మాపార్టీ దేనితో రాజీ పడబోదని చెప్పారు.కాగా బీదర్‌లో జరిగిన కాంగ్రెస్ నాయకుడు మాజీ మంత్రి భీమణ్ణ ఖండ్రె శత జయత్యుత్సవాల్లో పాల్గొన్న సిఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాలుగు రాష్ట్రాల్లో గెలుస్తుందని చెప్పారు.

తెలంగాణలో కాంగ్రెస్ గెలుపుఖాయమని చెప్పారు. అక్కడ పార్టీ ఎంఎల్ఎలను బిఆర్ఎస్ కొనుగోలు చేస్తుందన్న వార్తల్లో నిజం లేదని చెప్పారు. ఆపరేషన్ కమలం మాదిరిగా తెలంగాణలో శాసన సభ్యుల అమ్మకాలు జరక్కుండా పార్టీ నాయకత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందన్నారు. కాగా బెంగళూరులో ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ 72సీట్లు గెలు స్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.తాను హైదరా బాదుకు వెళుతున్నట్లు తెలిపారు.పార్టీ ఎంఎల్‌ఎ లను రక్షించుకునేందుకు అన్నిచర్యలు తీసుకుంటా మని తెలిపారు. అవసరమైతే పార్టీ ఎంఎల్ఎలను బెంగళూరుకు షిఫ్ట్ చేస్తామని ఒక ప్రశ్నకు బదులిచ్చారు.

# అయోధ్య రామమందిర వైభవం అద్వితీయం



పద్మవిభూషణ్ జగద్గురు రామభద్రాచార్యజీ నుంచి ఆశీర్వాదం అందుకుంటున్న జాతీయ తెలుగు దినపత్రిక వార్త సిఎండి, మాజీ ఎంపి డా. గిరీష్‌సంఘీ తదితరులు

## ● జగద్గురు రామభద్రాచార్యజీ అనుగ్రహాభాషణం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 2, ప్రభాతవార్త :** అగర్వాల్ సమాజ్ మహారాజా అగ్రసేన్‌మార్గ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో జల్‌విహార్ నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన పద్మవిభూషణ్ జగద్గురు రామభద్రాచార్యజీ ధర్మ సంవద్ (అనుగ్రహ భాషణం) కార్యక్రమం ఆధ్యాత్మికతను ఫరిడవిల్లింపజేసింది. జగద్గురూజీ బేగంపేట విమా నాశ్రయం నుండి నరాసరి జల్‌విహార్‌కు రాగా కార్యక్రమ ప్రధాన అతిథులుగా శుభం జ్యుయెలర్స్ శశి, మున్నాలాల్ అగర్వాల్, అడ్వర్టైజింగ్ స్పాన్సర్లు రాధాటిఎంటి, ఆనంద్ మసాలా భండార్, సంస్థ బ్రాంచ్ ప్రచార సమన్వకర్త ముకుంద్‌లాల్ అగర్వాల్ తది తర ప్రముఖులు ఆహ్వానం పలికారు. జగద్గురు అనుగ్రహాభాషణ చేస్తూ రామజన్మభూమిలో రామమందిర నిర్మాణానికి సంబంధించిన కోర్టు తీర్పు, చర్యలను వివరించారు.

భాగ్యనగరంలో నివసించే సనాతన ధర్మప్రియులు సహాయాన్ని కోరగా వారిని అయోధ్యకు రమ్మని గురూజీ ఆహ్వానించి పెద్దలందరినీ ఆశీర్వదించారు. ఈ వేడుకను బద్రీవిశాల్ బన్సాల్ ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రముఖులు జగద్గురువుకు పాదపూజ చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖుల్లో అగర్వాల్ సమాజ్ మహారాజా అగ్రసేన్‌మార్గ్ శాఖ అధ్యక్షుడు మున్నాలాల్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు తారాచంద్ బన్సల్, మంత్రి సుభాష్‌కుమార్ అగర్వాల్ ఢిల్లీవాలే, సహమంత్రి కైలాష్‌చంద్ అగర్వాల్, కోశాధికారి సురేష్‌కుమార్ అగర్వాల్, అవుట్‌గోయింగ్ అధ్యక్షుడు మహేష్‌కుమార్ డకోటియా, ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడు సురేష్‌కుమార్ అగర్వాల్ ఢిల్లీ, అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, ప్రముఖ జాతీయ తెలుగు దినపత్రిక వార్త సిఎండి, మాజీ ఎంపి గిరీష్‌సంఘీ, సురేంద్ర గోయల్, రాజేంద్రకుమార్ అగర్వాల్, మన్స్ ప్రమోద్‌కుమార్ ఆగ్రావాలే, మహేష్‌కుమార్ అగర్వాల్ ఢిల్లీ, ఓంప్రకాష్ అగర్వాల్, వేద్‌ప్రకాష్ అగర్వాల్, ప్రమోద్‌కుమార్ సరయ్‌వాలా, గోవింద్‌షా, జన్మత్ పటేల్, సునీల్ సరాఫ్, గోపాల్‌మోర్, కరోడ్‌మల్ అగర్వాల్, మనీష్ అగర్వాల్, డా. దిలీప్‌కుమార్ పసారి, మహావీర్ ప్రసాద్ అగర్వాల్, సంజయ్ పసారి, మోహన్‌మిట్టల్, డా. మోహన్‌గుప్తా, ఢిల్లీ నుండి ముఖేష్ అగర్వాల్, ప్రవీణ్ ఖండేల్వాల్, సురేష్ సింఘాల్, గోపాల్ చంద్ అగర్వాల్, వినోద్ తిక్మాని, అగర్వాల్ సమాజ్ కేంద్ర కమిటీ సభ్యులు, వివిధ సంఘాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరుకాగా పెద్దసంఖ్యలో మహిళలు హాజరయ్యారు. కార్యక్రమానంతరం అందరికీ ప్రసాదాలను పంపిణీ చేశారు.


దివంగత చెన్నారెడ్డికి నివాళులర్పిస్తున్న మర్రి శశిధర్‌రెడ్డి తదితరులు

# చెన్నారెడ్డి సేవలు చిరస్మరణీయం

## వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన పలువురు నేతలు

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, వివిధ రాష్ట్రాలకు గవర్నర్‌గా విధులు నిర్వహించిన మహానేత మర్రి చెన్నారెడ్డి సేవలు చిరస్మరణీయమని పలువురు నేతలు కొనియాడారు. శనివారం చెన్నారెడ్డి 27వ వర్ధంతి సందర్భంగా ఇందిరాపార్కు రాక్ గార్డెన్‌లో మర్రి చెన్నారెడ్డికి సమాధికి, విగ్రహానికి పలువురు నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, ఆకుల ప్రతాప్, వంజాల దయానంద్, రమేష్, విష్ణు, ఆనంద్‌వ్యాస్, సర్వేశ్ మరియు చెన్నా రెడ్డి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ఈ యేడాది చలితీవ్రత తక్కువే

## వాతావరణ శాఖ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** ఈ ఏడాది చలి తీవ్రత తక్కువేనని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో డిసెంబరు నెలలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కన్నా కాస్త అధికంగానే ఉంటాయని తాజాగా పేర్కొంది. డిసెంబరు మొదటి వారంలోకి ప్రవేశించినా ఈ ఏడాది చలి తీవ్రత అంత ఎక్కువగా కనిపించడం లేదు. గత ఏడాది ఇదే సమయానికి చలి తీవ్రత ఎక్కువగా ఉండి దుప్పటిలో నుండి కాళ్లు చేతులు బయట పెట్టాలంటే వణుకు పుట్టేది. ఇక పనులపై బయటకు వెళ్లాలంటే స్వెటర్లు, మఫ్లర్లు, ఇంకా చలితీవ్రను తట్టుకునేలా ప్రయత్నాలు చేసేవారు. అయితే ఈ ఏడాది పరిస్థితి దానికి భిన్నంగా ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెలలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కన్నా కాస్త అధికంగా ఉండే అవకాశం ఉందని తెలియచేసింది. ఉత్తర, వాయువ్య, మధ్య, తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో చలి గాలుల తీవ్రత సాధారణ స్థాయి కన్నా తక్కువగా ఉండే సూచనలు కన్పిస్తున్నాయని భారత వాతావరణ శాఖ డైరక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర అంచనా వేశారు. ఫిబ్రవరి నెల వరకూ కొనసాగే సీతాకాలంలో దేశ వ్యాప్తంగా ఇదే తరహా పరిస్థితి కొనసాగవచ్చని తెలిపారు. ఇదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే దీనికి భిన్నమైన పరస్థితులు ఉండవచ్చని అన్నారు. సగటు వర్షపాతం కూడా సాధారణం కన్నా కాస్త ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.

# రాజీనామాలు సమర్పించేందుకు కేబినెట్ భేటి ఏమో?!: ఉత్తమ్

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** 'కెసిఆర్ సోమవారం కేబినెట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఎందుకు ఏర్పాటు చేశారో తెలియదు. రాజీనామాలు సమర్పించేందుకే కేబినెట్ మీటింగ్ ఏర్పాటు చేసి ఉండొచ్చు' అని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఫలితాల వేళ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోకూడదు. ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండా చూడాలని ఈసిని కోరాం. ఆదివారం గెలుపు ధ్రువపత్రాలు మా చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు తీసుకుంటారు. ఆర్వోలకు ఆదేశాలు ఇవ్వాలని సిఈవోలను కోరాం .మొత్తం నాలుగు అంశాలను ఎన్నికల కమీషన్ దృష్టికి తీసుకెళ్లాం. అసైన్డ్‌భూముల రికార్డులు మార్పు చేయకుండా చూడాలని కోరాం. రైతుబంధు నిధులు మళ్లించకుండా చూడాలని చెప్పాం. హైదరా బాద్‌లో అసైన్డ్ భూములు రిజిస్ట్రేషన్ కుట్రలు చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు.

# నిర్భాగ్యులైన వృద్ధుల కోసం 'హెల్పేజ్ ఇండియా'




**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** నిర్భాగ్యులైన వయోవృద్ధుల కోసం, వారికి మెరుగైన జీవితం కోసం 'హెల్ప్ ఏజ్ ఇండియా' పాటుపడుతుంది. 1978 సంవత్సరం నుంచి ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఈ సంస్థ పాటుపడుతోంది. అమెరికా, ఇతర దేశాలకు చెందిన సంస్థలు వయోవృద్ధుల కోసం చేసిన సేవలకు ఎన్నో అవార్డులను అందించారు. ఎన్నో సంవత్సరాలుగా విద్యార్థులు, వృద్ధులకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించాలనే ప్రేరణతో ఈ సంస్థకు భాగస్వామ్యం ఉంటూ తమవంతు సహాయ సహకా రాలను అందిస్తున్నారు. అందులో భాగంగా మియాపూర్ బ్రాంచ్ జనప్రియ పాఠశాలను సంప్రదించింది. ప్రిన్సిపల్ నివేదిత విద్యార్థులకు పలు అం శాలను వివరించారు. విద్యార్థులకు, సమాజానికి ప్రయోజనం చేకూరుతుందని వివరించి ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులలోనూ ప్రేరణను నింపారు. ప్రేరణ, ఉత్సాహంతో జనప్రియ విద్యార్థులు అంతా కేవలం 15 రోజుల్లో ఎవరూ ఊహించనంత పెద్ద మొత్తం రూ.1,86,642 సేకరించారు. ఈ మొత్తాన్ని నివేదిత విద్యార్థుల చేతులమీదుగా సంస్థ నిర్వాహకులు వి.సుధాకర్‌రెడ్డికి అందించారు. ఈ మొత్తాన్ని సేకరించిన విద్యార్థులకు సరిటఫికెట్లు, బ్యాడ్జీలను అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నివేదిత, కోఆర్డినేటర్ మోహిలారాణి, ఉపాధ్యాయలుకు అభినందనలు తెలిపారు. ఈ మొత్తాన్ని ఉచిత కంటి శస్త్రచికిత్సలు, ఫిజియోథెరిపికి ఉపయో గిస్తామన్నారు.

# బిఆర్ఎస్ రాజకీయ ప్రస్థానం ముగిసింది

## కాంగ్రెస్ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ విజయశాంతి ట్వీట్

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ ప్రచారకమిటీ చీఫ్ కో ఆర్డినేటర్ విజయశాంతి కీలక వ్యాఖ్యలు చేశారు. టిఆర్ఎస్ పార్టీ రాజకీయ భవితవ్యం గురించి తనకు తెలియదు కానీ సర్వేఫలితాలు బట్టి చూస్తే బిఆర్ఎస్ రాజకీయ ప్రస్థానం ముగిసిపోతుంది. తెలంగాణ ప్రజలకు మంచి రోజులు రానున్నాయి. కాంగ్రెస్ విజయం కోసం ఆదివారం కోసం వేచి చూద్దాం అన్నారు. హరహరమహాదేవ, జైతెలంగాణ జై హింద్ అని 'ఎక్స్' వేదికపై ట్వీట్ ద్వారా అభిప్రాయం పంచుకున్నారు. కోట్లాది బిడ్డల జీవితాలు ఎప్పటికి మంచిగా వుండాలని మన స్ఫూర్తిగా నిరంతరం ఒక ఉద్యమకారిణిగా కోరుకుంటున్నాను. పుల్లలమంటివి కదరా ఇదిగో పిల్లాలలై వచ్చినామురా పట్వాంరి కిడకా అనే వీడియో సాంగ్‌ను ఎక్స్‌వేదికపై జోడించారు. ముఖ్యమంత్రిని ఉద్దేశించి సాంగ్ జోడించారని అంటున్నారు.

# నూతన విధానంలో వరి, పత్తి సాగు

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తి, వరి పంటలను నూతన విధానంగలతో సాగు చేసేందుకు వ్యవసాయ శాఖ ప్రణాళికలు రూపొందించింది. ఆధునిక సాంద్రత పద్ధతిలో చైనా దేశంలో ఒక్కో ఎకరంలో 20 నుండి 30 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తున్న నేపథ్యంలో తెలంగాణలోనూ అదే స్థాయిలో పత్తి దిగుబడి తీసకు రావాలని యోచిస్తోంది. ఇప్పటికే తెలంగాణ పత్తికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉంది. దీంతో పత్తిలో అధిక దిగుబడులు సాధించేందుకు గాను ఆధునిక పద్ధతుల్లో వరి, పత్తి పంటనున సాగు చేసేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసినట్లు అధికావర్గాలు వెల్లడించాయి.

# తెలంగాణలో 8.79 శాతం పెరిగిన భూగర్భ జలాలు

## కేంద్ర జలశక్తి నివేదికలో వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో భూగర్భ జలాల్లో పెరుగుదల చోటు చేసుకుంది. రాష్ట్రంలో 8.79 శాతం భూగర్భ జలాలు పెరిగినట్లు కేంద్ర జల్‌శక్తి ఒక ప్రకటనలో తెలిపింది. నేషనల్ కంపైలేషన్ ఆన్ డైనమిక్ గ్రౌండ్ వాటర్ రిసోర్సెస్ ఆఫ్ ఇండియా–2023 నివేదికలో వెల్లడించిన వివరాల ప్రకారం దేశ వ్యాప్తంగా భూగర్భ జలాలు 2.62 శాతం మేర పెరిగాయి. గత ఏడాది 437.6 శతకోటి ఘనపు మీటర్ల (బీసీఎంల) మేర ఉన్న భూగర్భ జలాలు ఈ ఏడాది 449.08 శతకోటి ఘనపు మీటర్లకు చేరాయి. అంటే నికరంగా 11.48 శతకోటి ఘనపు మీటర్ల మేర పెరిగినట్లు నివేదికలో పేర్కొంది. దేశంలో అత్యధికంగా తెలంగాణ, పశ్చిమ బెంగాల్, అస్సాం, ఛత్తీస్‌ఘడ్, కర్నాటక, గుజరాత్, బీహార్‌లలో భూగర్భ జలాలు పెరిగాయని ఈ నివేదికలో తెలిపింది. ఇక వాడుకోదగ్గ జలాలకు సంబంధించి 309.08 శతకోటి ఘనపు మీటర్ల నుండి 407.21 శతకోటి ఘనపు మీటర్లకు భూగర్భ జలాలు పెరిగినట్లు వివరించింది.

కాగా దేశ వ్యాప్తంగా భూగర్భ జలాలల వినియోగం 2022–23 మధ్య కాలంలో 239.16 శతకోటి ఘనపు మీటర్ల నుండి 241.34 శతకోటి ఘనపు మీటర్లకు పెరిగింది. అయితే ఈ నీటిని తోడుకొని వాడుకునే నిష్పత్తి మాత్రం 60.08 శాతం నుండి 59.26 శాతానికి తగ్గినట్లు ఈ నివేదికలో వెల్లడించింది.

# టి.నాబ్‌కు చిక్కిన డ్రగ్స్ స్మగ్లర్లు

## రూ.50 లక్షల రసాయన డ్రగ్స్ జప్తు
## సోషల్ మీడియా ద్వారా అమ్మకాలు.. దండిగా సంపాదన

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్)కు మరో డ్రగ్స్ ముఠా పట్టుబడింది. శివార్లలోని జీడిమెట్లలో గల పారిశ్రా మిక వాడలో రసాయన డ్రగ్స్‌ను తయారు చేస్తున్న ఓ ముఠాను పట్టుకున్న టి.నాబ్ అధికారులు 50 లక్షల రూపాయల విలువచేసే మెథంపెటామైన్ డ్రగ్స్, రసాయన మెథంపెటామైన్ డ్రగ్స్‌ను, ఇంకొన్ని రసాయనాలను, సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ ఎస్‌పి గుమ్మి చక్రవర్తి శనివారం మీడియాకు వెల్లడించారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన కమ్మ శ్రీను అలియాస్ శ్రీను (40) ఓ డ్రగ్స్ స్మగ్లర్, కొం తకాలంగా ఇతను శివార్లలోని జీడిమెట్ల పరిధిలో గల గాజుల రామారంలో ఓ చిన్నపాటి ఫ్యాక్టరీని నడుపుతూ అందులో ఎవరికీ అనుమానం రాకుండా రసాయన డ్రగ్ మెథంపెటామైన్ సహా ఇంకొన్ని రసాయన మాదకద్రవ్యాలను తయారు చేస్తున్నాడు. పలురకాల రసాయనాల మిశ్రమంతో తయారయ్యే మెథంపెటామైన్‌కు మార్కెట్లో మంచి డిమాండ్ వుండడంతో ఇతను దీనిని పెద్ద ఎత్తున తయా రు చేస్తూ అధిక ధరలకు అమ్ముతు దండిగా సంపాదించసాగాడు. గంటల తరబడి మత్తులో వుంచే ఈ డ్రగ్స్‌ను డ్రగ్స్ బానిసలు ఎక్కువగా వాడుతుండడంతో కమ్మ శ్రీ నుకు గిరాకీ బాగా వుంది. 2013లో ఒకసారి 10.90 కిలోల మెథంపెటామైన్ డ్రగ్‌ను తయారు చేస్తుండగా అప్పట్లో నార్కోటిక్ విభాగం పోలీసులు అరెస్టు చేయగా ఈ కేసులో ఇతను అరెస్టయి 2017 వరకు జైల్లో వుండి బెయిలుపై వచ్చాడు. దీని తరువాత తనకు పరిచయం వున్న కోనసీమ జిల్లాకు చెందిన రొయ్యల వ్యాపారి నరసింహరాజు అలియాస్ అజయ్ ఊరఫ్ బాబి (42), తూర్పు గోదావరి జిల్లాకు చెందిన దాట్ల మణికంఠ వీరం వెంకట నాగరాజు అలియాస్ పాండు (32) (ఇతను కొంతకాలంగా శివార్లలోని గాజుల రామారంలో వుంటున్నాడు)లతో కలిసి జీడిమెట్లలోని సూరారంలో పలురకాల రసాయన డ్రగ్స్‌ను తయారు చేస్తూ దేశవ్యాప్తంగా పలు ప్రా ంతాలకు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తూ అమ్మసాగాడు. ఇందులో ఎక్కువగా ద్రవ రూపంలో వున్న రసాయన డ్రగ్స్ తయారీలో కమ్మ శ్రీను సిద్ధహస్తుడుగా పేరొందాడు. కాగా ఈ ముఠా గురించి ప క్కా సమాచారం అందుకున్న టి.నాబ్ అధికారులు శుక్రవారం రాత్రి సూరారంలోని కమ్మ శ్రీను స్థావరంపై దాడి చేయగా అతనితో పాటు ఇద్దరు సహచరులు దొరిక పో యారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 60 గ్రాముల క్రిస్టల్ మెథంపెటామైన్ డ్రగ్స్‌తో పాటు ద్రవరూపంలో వున్న 700 గ్రాముల మెథంపెటామైన్ డ్రగ్స్, 150 మిల్లీలీటర్ల ఎసిటోన్ డ్రగ్స్, మూడు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ రసాయన డ్రగ్స్ విలువ రూ. 50 లక్షలుగా తేలింది. కాగా గడచిన కొన్నేళ్లుగా ఈ ముఠా ఆరుకిలోల రసాయన డ్రగ్స్‌ను విక్రయించినట్లు తేలింది. దీనినికొన్న వారి గురించి ఆరాతీయసాగారు. ఈ సమావేశంలో టి.నాబ్ ఎసిపి శ్రీధర్‌తోపాటు ఇన్‌స్పెక్టర్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పట్టు బడిన నిందితులను, రసాయన డ్రగ్స్‌ను తదుపరి విచారణ నిమిత్తం సురారం పోలీసులకు అప్పగించారు.



టి నాబ్‌కు చిక్కిన రసాయన డ్రగ్స్ ముఠా నుంచి జప్తు చేసిన మాదకద్రవ్యాలను మీడియాకు చూపుతున్న ఎస్‌పి గుమ్మి చక్రవర్తి, చిత్రంలో ఎసిపి శ్రీధర్‌తోపాటు ఇన్‌స్పెక్టర్ రమేష్‌రెడ్డి తదితరులు

# కెసిఆర్ సూట్‌కేసు సర్దుకునే టైం వచ్చింది!

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో కెసిఆర్ పాలనకు ఎండ్‌కార్డ్ పడబోతుందని, కెసిఆర్ ప్యాకప్ చేసుకునే టైం వచ్చిందని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. కెసిఆర్‌కు గిఫ్ట్ ఇస్తున్నాం 2018, 2013 ఎన్నికల్లో కేవలం పదివేల తేడాతో గెలిచిన ఎమ్మెల్యేలు 33మంది మాత్రమే అన్నారు. శనివారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇన్నాళ్లు బిజెపి, బిఆర్ఎస్ కలిసే ఉన్నారని తెలంగాణ ప్రజలు అర్థమైందన్నారు. కెసిఆర్ అవినీతిపై ఒక యాక్షన్ కూడా తీసుకోలేదన్నారు. కెసిఆర్‌కు మించిన అవినీతి పొలిటిషయల్ లేరని కేంద్రహోంమంత్రి అమిత్‌షా చెప్పారు. ఆయన ఏ స్కీంలు చేసినా అవినీతే అని మోడీ చెప్పారన్నారు. మీరు మీరు కలిసి లేకపోతే మేం విచారణ వేయాలని కోరినా ఒక్క చర్య కూడా ఎందుకు తీసుకోలేదన్నారు. బిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీ ఒకటి కాకపోతే ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వకుండా ఉండాలన్నారు. దీని రెఫరాండంగా తీసుకోవాలే తప్ప ఎమ్మెల్యేలను కొనుగోలు చేయవద్దన్నారు. 2014, 2018లో 45 మందిని కెసిఆర్ కొన్నాడని, కెసిఆర్ కొన్న ఎమ్మెల్యేలు 40, ఎమ్మెల్యేల 4, ఒక ఎంపికి కొన్నారన్నారు. ఇది మళ్లీ రిపీట్ కాకూడదని బ్యాక్‌డోర్ పాలిటిక్స్ చేసి అధికారంలోకి వచ్చేలా చేయకూడదని కెసిఆర్‌ను మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రెడిబులిటీ ఉన్న వాళ్ల చాలా మంది ఉన్నారని, ప్రభుత్వం మారాలి, ఎవరు ముఖ్యమంత్రి కావాలన్నది కాంగ్రెస్ పార్టీ నిర్ణయిస్తుందన్నారు. కెసిఆర్ సిఎం కాకూడదని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆర్మీలో పనిచేసిన వ్యక్తి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క దళితుడు, పాదయాత్ర చేశాడన్నారు.

# ప్రజాసంఘాలపై నమోదైన 'ఉపా' కేసులన్నీ ఎత్తివేయాలి

## నిర్బంధ వ్యతిరేక వేదిక డిమాండ్
## హాజరైన నారాయణ, మాడభూషి శ్రీధర్, హరగోపాల్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి



ప్రసంగిస్తున్న సిపిఐ జాతీయ నేత నారాయణ, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 2, ప్రభాత వార్త:** రాష్ట్రంలో ప్రజా సంఘాల నాయ కత్వంపై నమోదు చేసిన 'ఉపా' తదితర అక్రమ కేసులన్నీ ఎత్తివేయాలని నిర్బంధ వ్యతిరేక వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమా వేశం డిమాండ్ చేసింది. శనివారం బాగ్‌లింగం పల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి వేదిక కన్వీనర్ ప్రొఫె సర్ జి.హరగోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సంద ర్భంగా సమా వేశంలో పలు డిమాండ్లను ఆమోదించారు. సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, విశ్రాంత ఐఎఎస్ అధికారి డాక్టర్ ఆకునూరి మురళి, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, జాతీయ సమాచార కమిషన్ మాజీ కమిషనర్ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్, వేదిక కోకన్వీనర్లు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎం.రాఘవాచారి, కె.రవీందర్ తదితరులు పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట పోలీసుస్టేషన్‌లో 'భారత్ బచావో' జాతీయ కౌన్సిల్ నాయకులైన ఎంఎఫ్ గోపినాథ్, గాదె ఇన్నయ్య, జెంజర్ల రమేశ్‌లపై 'ఉపా' తదితర ఐపీసీ సెక్షన్‌లతో నమోదు చేసిన అక్రమ కేసు లను ఎత్తివేయాలని, రాష్ట్రంలో 'ఉపా' చట్టం ఉపయోగించబోమని, కేబినెట్ సమావేశంలో తీర్మానం చేయాలని, శాసనసభలో 'ఉపా' చట్టం ఎత్తివేయాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, ఈ చట్టం శాశ్వతంగా రద్దు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. బిజెపి ప్రభుత్వం అధికారంలోలేని రాష్ట్రాల్లో ఆయా రాష్ట్రప్రభుత్వాల సహకారంతో ఈ చట్టాలను అమలు చేస్తున్నారని, తెలుగు రాష్ట్ర ప్రభు త్వాలు 'ఉపా చట్టం' ప్రయోగిస్తోందని, పాలన విధానాలను ప్రశ్నించక తప్పని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం కింద అరెస్ట్ అయితే కనీసం ఆరు నెలలపాటు బెయిల్ రాకుండా చూడడం, కక్ష సాధింపుగా నెలల తరబడి బెయిల్‌ను అడ్డుకోవడం, ఒక కేసులో బెయిల్ తీసుకుంటే మరోకేసులో బెయిల్ కోసం వేధించడం, బెయిల్ పొందిన వారు కేసులు నడిచినంత కాలం తాము చూడని జిల్లాలకు, రాష్ట్రాలకు కోర్టు వాయిదాలకు తిరగటంతో విచారణ కాలమే శిక్షాకాలంగా గడిపే దుర్మార్గమైన పరిస్థితిని అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.

# ఓరుగల్లు జిల్లాలో కింగ్ మేకర్ ఎవరో?

## కాంగ్రెస్‌లో నయా జోష్
## అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ

**ప్రభాతవార్తప్రతినిధి, హన్మకొండ:** రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న అసెంబ్లీ పోలింగ్ లెక్కింపు నేడు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో ఉత్కంఠత నెలకొంది. రాష్ట్రంలో వెలువడిన ప్రధాన సంస్థల ఎగ్జిట్ ఫోల్స్ ఫలితాలతో గులాభి శిబిరంలో గుబులు నెలకొనగా కాంగ్రెస్ శిబిరంలో నయా జోష్ నెలకొంది. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో వరంగల్ హన్మకొండ జిల్లాలకు చెందిన నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, పరకాల ఐదు నియోజకవర్గాల కోసం అధికారులు కౌంటింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. డోర్నకల్ మహబూబాబాద్ ఓట్ల లెక్కింపు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయగా ములుగు నియోజకవర్గం ములుగు జిల్లా కేంద్రంలో భూపాలపల్లి నియోజకవర్గ ఓట్ల లెక్కింపు, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జనగామ జిల్లా కేంద్రంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఉన్న ఈవిఎంలలో నిక్షిప్తమైన అభ్యర్థుల భవితవ్యం నేడు కొన్ని గంటల్లోనే బహిర్గతం కానుంది. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి పోటీ చేసిన అభ్యర్థుల్లో కౌంటింగ్ దడ నెలకొంది. ఫలితాలు ఎవరికి అనుకూలంగా వస్తాయో ఎవరు విజేతలో, ఎవరు పరాజితులో అన్న ఆందోళన ప్రధాన పార్టీల్లోని అభ్యర్థుల్లో కనిపిస్తుంది. కాగా ఓరుగల్లు జిల్లాలో నువ్వా నేనా అనే విధంగా కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్యలోనే ప్రధాన పోటీ నెలకొన్నది. కాంగ్రెస్ పార్టీ వారి అంచనాల ప్రకారం తాము 8 నుండి 9 నియోజకవర్గాల్లో గెలుపొందుతామని మిగతా నియోజకవర్గాల్లో సైతం టఫ్‌ఫైట్ ఇస్తున్నామని ఎగ్జిట్ పోల్స్ తమకే అనుకూలంగా ఉన్నాయని కాంగ్రెస్ శిబిరం లో నయా జోష్ నెలకొనగా రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ఎగ్జిఫోల్స్ ఫలితాలు గులాభిశిబిరంలోని అభ్యర్థుల్లో గుబులు నెలకొంది. కాగా పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి మూడు పార్టీల మధ్య గట్టి పోటీ ఉన్నప్పటికి కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్యనే ఎవరు గెలిచిన ఐదు వేల ఓట్లతో గెలుస్తామనే ధీమా కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి అటు బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేస్తుండగా బిజెపి నుండి గట్టిపోటీనిచ్చిన డాక్టర్ కాళీప్రసాద్ తనకే పరకాలలో గెలుపు అవకాశాలు ఉన్నాయని ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ తూర్పులో పోలింగ్ సరళి ఆసక్తికరంగా కొనసాగింది. మొదటగా కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య గట్టిపోటి ఉందని భావించినప్పటికి పోలింగ్ రోజు బిఆర్ఎస్ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మూడో స్థానంలో పోగా తూర్పులో కాంగ్రెస్ నుండి పోటీ చేసిన కొండా సురేఖ బిజెపి నుండి పోటీచేసిన ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మధ్య గట్టి పోటీ ఉన్నట్లు తూర్పులో కొండ సురేఖ స్వల్ప మెజార్టీతో గెలువబోతున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు అంచనావేస్తున్నాయి. పశ్చిమలో సైతం దాస్యం వినయ్‌భాస్కర్ గెలుపు తనదే అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నా కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి నువ్వా నేనా అనే విధంగా గట్టిపోటీ ఇచ్చినట్లు చర్చ కొనసాగుతుంది. మిగతా నియోజకవర్గాలైన ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, డోర్నకల్, పాలకుర్తి, జనగామ, స్టేషన్‌గన్‌పూర్, అక్కడి ఓటర్లు కాంగ్రెస్‌కు మొగ్గుచూపుతున్నారన్న వాధనలు వెలువడు తుండగా వర్ధన్నపేట నియోజకవర్గంలో సైతం బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ స్వల్ప మెజార్టీతో బయట పడుతారని బిఆర్ఎస్ శ్రేణులు చెబుతున్నప్పటికి ఇక్కడ కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కేఆర్ నాగరాజు తానే గెలుస్తాననే ధీమాతో ఉన్నారు. 12 నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాలు ఏ పార్టీ గెలిచి కింగ్ మేక్ అవుతుందో నేడు తేలనుంది.



మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

# మంత్రి తమ్ముడిని తక్షణమే అరెస్టు చేయాలి

## మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ ముందు కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

## ఐదుగంటలపాటు ట్రాఫిక్ జామ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 2, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ తమ్ముడిని వెంటనే అరెస్ట్ చేయాలంటూ కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. పీఆర్‌టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు గట్టు వెంకట్‌రెడ్డిపై మంత్రి తమ్ముడు శ్రీకాంత్‌గౌడ్ దాడి చేశారంటూ శనివారం సాయంత్రం 7గంటల ప్రాంతంలో మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వందలాదిగా తరలిరావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. శ్రీకాంత్‌గౌడ్‌ను అరెస్టు చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రధాన రహదారిపైనే బైఠాయించడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. మంత్రి తమ్ముడు శ్రీకాంత్ గౌడ్ అనుచరులు జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఓ కిరాణం దుకాణం వద్ద వెంకట్‌రెడ్డిపై కార్యకర్తలు విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారంటూ ఆరోపిస్తూ మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమకు వెంటనే న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. మంత్రి తమ్ముడు అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తు ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు , ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు.

# రేపు కేబినెట్ సమావేశం ఎందుకు?

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఈ నెల 4న మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. సిఎం కేసిఆర్ ఏ నిర్ణయం తీసుకున్నప్పటికీ అది తీవ్రమైన చర్చకు దారి తీస్తుంది. రాష్ట్ర శాసనసభకు గత నెల 30 న ఎన్నికలు జరిగాయి. ఈ నెల 3 న (ఆదివారం) కౌంటింగ్ జరగనుంది. ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుస్తుందా ? కేసిఆర్ హ్యాట్రిక్ సిఎం అవుతారా ? కాంగ్రెస్ గెలుస్తుందా? అని చర్చోపచర్చలు జరుగుతుండగా మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేస్తూ సిఎం నిర్ణయం తీసుకోవటం చర్చనీయాంశమైంది. ముఖ్యమైన సంస్థలు ప్రకటించిన ఎగ్జిట్ పోల్ స్‌లో ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మెజారిటి సీట్లు రాబోతున్నాయని, కేసిఆర్ పార్టీకి సీట్లు తగ్గుతాయని ప్రకటించాయి. ఈ పరిస్థితుల్లో మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయటంపై రకరకాలుగా వ్యాఖ్యలు, విమర్శలు వస్తున్నాయి.

బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందనే ధీమాతోనే కేసిఆర్ ఈ సమావేశం ఏర్పాటు చేశారనే వాదనను అధికార పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఓడిపోతున్నామని తెలిసి కేబినెట్ మీటింగ్ పెట్టారని కాంగ్రెస్‌తో పాటు బిజేపి ఇతర పక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నిబంధనల మేరకే ఈ సమావేశం జరుగుతోందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. రాష్ట్ర శాసనసభ కాల పరిమితి జనవరి 16 అనే విషయం తెలిసిందే. ఈ లోగా కొత్త శాసనసభ ఏర్పాటుకు వీలుండదు. అసెంబ్లీ గడువు ముగిసిన తర్వాతనే కొత్త శాసనసభ కొలువుతీరాలి. కానీ, గడువు పూర్తి కాక ముందే ఫలితాల ప్రకటన ఉంటున్నందున మంత్రి మండలి రాజీనామా చేయాల్సి ఉంటుంది. అపద్ధర్మ సిఎంగా ఉన్న వ్యక్తి పార్టీ గెలిస్తే ఆ పార్టీ నుంచి లెజిస్లేచర్ పార్టీ నేతను గవర్నర్ ఆహ్వానించడం లేదా మెజారిటి సాధించిన మరో పార్టీ నేతను అహ్వానించడం అనవాయితీ. కానీ, ప్రతి ఎన్నికల సందర్భంగా నిబంధల ప్రకారం జరగాల్సి న విధంగానే కేబినెట్ సమావేశం జరుగుతున్నప్పటికీ, ఫలితాలు ప్రకటన జరగక ముందే కేబినెట్ సమావేశం ఉంటుందని ప్రకటించడమే చర్చకు దారి తీసింది. గతంలో ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మరోమారు గెలిచిన పార్టీ లేదా సిట్టింగ్ సిఎం మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి మంత్రి మండలిని రద్దు చేసి గవర్నర్ వద్దకు వెళ్లి రాజీనామా సమర్పించడం ఆనవాయితీ, ఆ తర్వాత గవర్నర్ మెజారిటి సీట్లు సాధించిన పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించడం సంప్రదాయంగా జరిగేది. ముందే కేబినెట్ సమావేశం విషయం ప్రకటించడంతో పెద్ద చర్చకు దారి తీసింది.

# పరదీప్ రేవులో 220 కోట్ల కొకైన్ పట్టివేత



**పరదీప్(ఒడిశా), డిసెంబరు 2:** ఒడిశా తీరప్రాంతం పరదీప్ ఓడరేవులోని ఒక నౌకనుంచి 220 కోట్ల విలువైన కొకైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోని జగత్‌సింగ్‌పూర్ జిల్లాలో ఈ భారీ కొకైన్ పట్టుబడినట్లు అధికారులు తెలిపారు.

పరదీప్ ఇంటర్నేషనల్ కార్గో టెరిక్మనల్ వద్ద ఒక నౌక లంగరు వేసి ఉంది. ఈ నౌకను తనిఖీచేసిన అధికారులకు 22 అనుమానాస్పద ప్యాకెట్లు లభించాయి. తొలుత క్రేన్ ఆపరేటర్ గుర్తించి వాటిని అధికారులకు తెలిపారు. అయితే ముందు వాటిని పేలుడు సామగ్రి అని భావించిన అధికారులు తనిఖీల్లో కొకైన్‌గా గుర్తించారు. పరీక్షల అనంతరం వాటిని కొకైన్ ప్యాకెట్లుగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. పనామారిజిస్టరు రవాణా నౌక ఎంవి దేబి ఈజిప్టునుంచి భారత్‌కు వచ్చింది. ఇండోనేసియాలోని గ్రెసిక్ ఓడరేవుమీదుగా భారత్‌లోని పరదీప్ రేవుకు వచినచంది. డెన్మార్క్‌కు భారత్ నుంచి స్టీల్ ప్లేట్లను తీసుకువెళ్లాల్సి ఉంది. ఈలోపు కొకైన్ పట్టుబడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ కొకైన్‌ధర 220 కోట్లుగా ఉంటుందని కస్టమ్స్ కమిషనర్ మాధబ్‌చంద్రమిశ్రా తెలిపారు. ఇప్పటివరకూ ఎవ్వరినీ అరెస్టుచేయలేదు. అయితే నౌకలోని క్రూసిబ్బందిని మాత్రం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నౌకలోని సిబ్బంది మొత్తం వియత్నాంనుంచి వచ్చినవారన్నారు. ఆసియా పసిఫిక్ షిప్పింగ్‌కంపెనీ ఈ నౌకను నిర్వహిస్తోందని తెలిపారు.

# ఇబ్రహీంపట్నం ఆర్టీఓ కార్యాలయం వద్ద ఆందోళన

## ఏజెంట్ లేకుండానే తెరిచిన పోస్టల్ బ్యాలట్

## రిటర్నింగ్ అధికారిపై కాంగ్రెస్ నాయకుల మండిపాటు

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 2, ప్రభాతవార్త:** ఇబ్రహీపట్నం నియోజకవర్గంలో జరిరిగిన అసెంబ్లీ ఎన్నికలు ముగిసి నేడు కౌటింగ్‌కు సర్వం సిద్ధం చేసిన అధికారులు పోస్టల్ బ్యాలట్‌ను ఏజెంట్‌లు లేకుండనే ఓపన్ చేయడంపై కాంగ్రెస్ నాయకులు మండిపడారు. పోస్టల్ బ్యాలట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు పంపకుండా ఆర్డీవో కార్యాలయాలనికి ఎందుకు తీసుకొచ్చారని కాంగ్రెస్ నాయకులు ఆదోళన చేపట్టారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసిన అనంతరం సీజ్ చేసిన బాక్సులను ఆర్ఓ ఎలా ఓపన్ చేస్తారంటూ కాంగ్రెస్ నాయకులు ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన చేశారు. సీజ్ చేసిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులకు రక్షణ లేకుండా ఎలా అని ప్రశ్నిచారు. అధికారులు మళ్ళీ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గనికి సంబందించి 3057 పోస్టల్ ఓట్లు నమోద య్యాయి. వీటిని సంబందించిన ఆరు బాక్సులు స్ట్రాగ్ రూమ్‌లో ఉండాలి కానీ ఆరు బాక్సులు ఇర్డీవో కార్యాలయంలో ఎండటంనై కాంగ్రెస్ నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తీరును వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు.

### భారీ స్థాయిలో తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు

పోస్టల్ బ్యాలెట్ ఓపన్ చేసి ఉండడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రానికి గురయ్యారు. ఈ విషయం ఒక్కసారి దవాణంలా వ్యాపించడంతో వేయిలాది మంది కార్యకర్తలు, నాయకులు ఆర్డీవో కార్యాలయానికి తరలివచ్చారు. ఆర్డీవో చాంబర్‌ను ముట్టడించారు. వారిని అదుపు చేయడం పోలీస్ తరం కాలేక పోయింది. మహేశ్వరం డిసిపి శ్రీనివాస్, ఎసిపి కెఎస్ రావు ఆధ్వర్యంలో ఆందోళనకారులను సముదాయించారు.



ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# ఓట్ల లెక్కింపు కోసం 33 జిల్లాల్లో 49 కేంద్రాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 2:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాటు పూర్తయ్యాయి. 33 జిల్లాల్లో 49 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ మేరకు రాష్ట్ర అధికారులు పంపిన ప్రతిపాదనలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోద ముద్ర వేసింది. దీంతో ఆయా కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు కోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రాజధాని హైదరాబాద్‌లో ఎక్కువ సంఖ్యలో 14 లెక్కింపు కేంద్రాలు ఉన్నాయి. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేపట్టనుండగా... మిగిలిన 13 నియోజకవర్గాలకు విడిగా కేంద్రాలు ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లాల్లో నాలుగు లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేశారు. మిగిలిన జిల్లాల్లో జిల్లాలకు ఒకటి చొప్పున ఏర్పాటు చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలు,నియోజవర్గాలు ఇలా.... ఎస్సీ వెల్ఫేర్ గురుకుల కాలేజీ,(సిర్పూర్,ఆసిఫాబాద్), అజీజియా ఇంజనీరింగ్ కాలేజీ(చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల), టెక్నికల్ ట్రైనింగ్ డెవలప్‌మెంట్ (ఆదిలాబాద్, బోథ్), ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ(ఖానాపూర్, నిర్మల్,ముథోల్), ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్(ఆర్మూర్, బాన్స్‌వాడ,నిజామాబాద్ అర్బన్, నిజాబమాబాద్ రూరల్, బాల్కొండ), ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్(బోదన్), ఏఎంసీ గోడౌన్(జుక్కల్,ఎల్లారెడ్డి, కామారెడ్డి), వీర్కే ఇంజనీరింగ్ కాలేజ్(కోరుట్ల, జగిత్యాల,ధర్మపురి), జెన్టీయు ఇంజనీరింగ్ కాలేజీ(రామగుండం, మంథని,పెద్దపల్లి), ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కాలేజీ(కరీంనగర్, చొప్పదండి, మానకొండూరు,హుజురాబాద్), ఎస్సీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల (వేమలువాడ, సిరిసిల్ల), గీతం యూనివర్సిటీ (నారాయణఖేడ్, ఆందోల్,జహీరాబాద్,సంగారెడ్డి, పటాన్‌చెరు), వైపిఆర్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్(మెదక్, నర్సాపూర్), ఇందరూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(హుస్నాబాద్, సిద్దిపేట,దుబ్బాక,గజ్వేల్), సీవీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ(ఇబ్రహీంపట్నం,మహేశ్వరం,కల్వకుర్తి), సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం (ఎల్బీనగర్), లార్డ్స్ ఇంజినీరింగ్ కాలేజీ (రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్), బాలయోగి స్టేడియం(శేరిలింగంపల్లి), ఏఎంసీ గోడౌన్(పరిగి,వికారాబాద్,తాండూరు, కొడంగల్),హోలీమేరి ఇంజనీరింగ్ కాలేజ్(మేడ్చల్, మల్కాజిగిరి,కుత్బుల్లాపూర్,కూకట్‌పల్లి,ఉప్పల్), ఏవీ కాలేజీ(ముషీరాబాద్), ఇండోర్ స్టేడియం (మలక్‌పేట), కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్(సనత్‌నగర్), జెన్టీయు ఫైన్‌ఆర్ట్స్ (నాంపల్లి), ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ (కార్వాన్), తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం (గోషామహల్), కమలానెహ్రూ పాలిటెక్నిక్ కాలేజ్(చార్మినార్), నిజాం కాలేజ్(చంద్రాయణ గుట్ట), సరోజిని నాయుడు వనితా మహావిద్యాలయ (యాకత్ పుర), అరోరా కాలేజీ(బహదూర్‌పుర), డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్(సికింద్రాబాద్), వెస్లీ కాలేజ్ (కంటోన్మెంట్), శ్రీదత్త బృందావన్ ఇన్‌స్టిట్యూట్(నారాయణపేట,మక్తల్), జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్(మహబూబ్‌నగర్, జడ్చర్ల,దేవరకద్ర),ఏఎంసీ గోడౌన్(నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్), ఏఎంసీ గోడౌన్(వనపర్తి), ప్రభుత్వ పాలిటెక్నిక్(గద్వాల,అలంపూర్), వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్(దేవరకొండ, నాగార్జున సాగర్, మిర్యాలగూడ, నల్లగొండ, మునుగోడు, నకిరేకల్) ఏఎంసీ గోడౌన్(హుజూర్ నగర్, కోదాడ, సూర్యపేట, తుంగతుర్తి),అరోరా అకాడమీ (భువనగిరి, ఆలేరు), విద్యాభారతి ఇనిస్టి ట్యూట్ (జనగాం,స్టేషన్‌ఘన్‌పూర్,పాలకుర్తి), ఎ స్పీ బాలికల గురుకుల కాలేజ్(డోర్నకల్, మహబూబాబాద్),ఏఎంసీ గోడౌన్(నర్సంపేట, వరంగల్ తూర్పు,వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట), సీఈఆర్ క్లబ్(భూపాలపల్లి),జిల్లా కలెక్టరేట్ (ములుగు), అనుబోస్ ఇనిస్టిట్యూట్ (పినపాక, ఇల్లందు,కొత్తగూడెం,అశ్వరావుపేట,భద్రాచలం), శ్రీచైతన్య కాలేజ్(ఖమ్మం, పాలేరు, మధిర,వైరా, సత్తుపల్లి) తదితరకేంద్రాల్లో 3నఓట్లను లెక్కిస్తారు.

# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**అనంతపురం, డిసెంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్టు దిశ డీఎస్పీ అంథోనప్ప, అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డిలు తెలిపారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అనంత పురం నగరంలోని నలంద ఇంటర్ కళాశాలలో బొమ్మనహాళ్ మండలం కలుగొళ్ల గ్రామానికి చెందిన సుధ(17) సిఇసి రెండో సంవత్సరం చదువుతోంది. నవంబరు 29వ తేదీన గౌరమ్మ పండుగ నిమిత్తం తన సొంతగ్రామానికి వెళ్లింది. పండుగ ముగించు కుని ఈనెల 1న మధ్యాహ్నం తాను ఉంటున్న లేడిస్ హాస్టల్‌కువచ్చింది. అనంతరం తన రూం నెంబరు 7లో తన స్నేహితులతో మాట్లాడింది. అనంతరం బయటకు వచ్చి సదరు గది తలుపులు బయటి నుంచి గడియ పెట్టి నాలుగో అంతస్తునుంచి కిందకు దూకింది. పాటిల్ సుధా పైనుంచి కిందకు దూకి అక్కడికక్కడే చనిపోయింది. విద్యార్థిని సుధ చనిపోవడానికి గల కారణాలను అన్ని కోణాల్లో పరిశీలించి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ తెలిపారు. విద్యార్థిని మృతి పట్ల ఎస్పీ సీరియస్‌గా పరిగణించారన్నారు. దిశ డీఎస్పీతో విచారణ చేయిస్తున్నామని అన్నారు.



శనివారం హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణలో కాంగ్రెస్ నాయకుల సమావేశం పాల్గొనేందుకు వస్తున్న ఆ పార్టీ నాయకులు

# శివయ్య దర్శనానికి విచ్చేసిన రష్యా భక్తులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** కార్తీక మాసం సందర్భంగా స్థానికులతోపాటు వివిధ ప్రాంతాల నుంచే కాకుండా రష్యాదేశం నుంచి విచ్చేసిన సుమారు 120 భక్తులు శివయ్య దర్శనానికి శనివారం విచ్చేశారు. వీరికి ఆలయ కార్యనిర్వణాధికారి కెయస్.రామారావు, ఆలయ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్లను దర్శించుకోవడంతో పాటు వారికి ఆలయంలో శిల్పకళ, ఆలయంలో వెలసిన వివిధ స్వామిఅమ్మవార్ల గురించి ఆలయ సిబ్బందితో వారు తెలుసుకున్నారు. ఆలయంలో జరిగే మహిమాన్విత రాహుకేతుపూజలు గురించి వివరించారు. దీంతో ఆలయం శిల్పకళను చూసి రష్యాభక్తులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# యాభై లక్షల విలువైన గంజాయి పట్టివేత

**శృంగవరపుకోట (విజయనగరం జిల్లా) డిసెంబర్ 2 ప్రభాతవార్త :** భారీ ఎత్తున అక్రమ గంజాయి రవాణా చేస్తుండగా విజయనగరం జిల్లా సెబ్ పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి సెబ్ జిల్లా అడిషనల్ ఎస్పీ ఎస్.వెంకటరావు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు ప్రాంతం నుంచి విజయనగరం జిల్లా ఎస్.కోట వైపు ఓ బొలేరో వాహనంలో అక్రమ గంజాయి తరలిస్తున్నారని కమిషనర్ ఎం.రవి ప్రకాష్, డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, ఎస్పీ మహేశ్వరరాజుకు అందింది.ఈ మేరకు ఆ యా ఉన్నతాధికారుల ఆదేశాలతో శుక్రవారం రాత్రి బొడ్డవర ప్రాంతంలో బొలొరో వాహనాన్ని పట్టుకునేందుకు జిల్లా టీడీఎఫ్, ఎస్‌కోట ఎస్ఈబీ సిబ్బందితో పహారా నిర్వహిం చామని అడిషనల్ ఎస్పీ వెంకటరావు తెలిపారు. అరుకు నుంచి వస్తున్న బొలొరో వాహనాన్ని తనిఖీ నిమిత్తం బొడ్డవరలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టు పోలీసు సిబ్బంది ఆపినప్పటికీ బొలేరో వాహనం డ్రైవర్ ఆపలేదన్నారు. పైగా వాహనాన్ని తాటిపూడి -విజయనగరం వెళ్ళే రహదారిలోకి మళ్ళించాడని తెలిపారు. తాము ఆ బొలొరో వాహనాన్ని పట్టుకోవడం కోసం పహారా నిర్వహిస్తున్న సిబ్బందితో వెళుతుండగా అతివేగంతో ముందు వెళుతున్న బొలొరో వాహనం అదుపు తప్పి నవోదయ స్కూల్ వద్ద బోల్తా పడిందని తెలిపారు. అక్కడ వాహనాన్ని తనిఖీ చేసి బొలొరో వాహనంలో ఉన్న 434 కేజిల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసు కున్నామని తెలిపారు. అలాగే గంజాయిని తరలిస్తున్న బొలొరో డ్రైవర్ కొర్రా రమేష్‌ను అరెస్టు చేశామని తెలిపారు. అయితే అక్రమంగా తరలిస్తున్న గంజాయిని వేపాడ మండలం బొద్దాం తీసుకెళుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. కాగా ఈ గంజాయి అక్రమ రవాణా మూలాలను గుర్తించేందుకు టాస్క్ పోర్స్‌ను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అలాగే అక్రమ గంజాయి పట్టుకోవడంతో జిల్లా ఎస్పీ దీపికా పాటిల్ ఆదేశాలతో ఎస్.కోట పోలీసు అధికారులు సహాయ సహకారాలు అందించారని ఆయన తెలిపారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు 50 లక్షల పైగా ఉంటుందని అంచనా వేస్తున్నామని పేర్కొ న్నారు. కాగా ఈ కార్యక్రమంలో ఎస్ఈబి సూపరింటెండెంట్ శైలజారాణి, ఎస్.కోట ఎస్ఈబీ సి.ఐ ఎస్.దర్మరావు, డీటిఎఫ్ సి.ఐ రాజేశ్వరి, ఎస్.ఐ ఎస్.రమ్యశ్రీ, ఎస్ఈబి, డీటిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బాల నేరగాళ్ల చోరీల బాట..

# రెండు నెలల్లో 14 ద్విచక్ర వాహనాల చోరీ

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** మైనర్లపై కుటుంబ పెద్దల పర్యవేక్షణ సరిగ్గా లేకుంటే జరిగే పరిణామాలు భయంకరంగా వుంటాయని నగరాలు, శివారు ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాలలో రెండు నెలల వ్యవధిలో ఏక ంగా 14 ద్విచక్ర వాహనాలను దొంగిలించారు. జంట నగరాలు, శివార్లలో వరుసగా పార్కింగ్ కేంద్రాలలో వుంచిన ద్విచక్ర వాహనాలు చోరీకి గురవుతున్న విషయమై కాచిగూడ పోలీసులు నిఘా వుంచగా ఇద్దరు బాల నేరగాళ్ల గురించి తెలిసింది. దీంతో వీరి గురి ంచి కాపుకాయగా శుక్రవారం కాచిగూడ పరిధిలో దొరికిపోయారు. వీరిని విచారించగా 14 ద్విచక్ర వాహనాల దొంగతనం వెలుగు చూసింది. ఇదే సమయంలో రెండు వాహనాలను లక్ష్మణ్ అనే వ్యక్తికి అమ్మిన విషయం కూడా తేలింది. దీంతో ఇద్దరు బాల నేరగాళ్లతో పాటు చోరీ వాహనాలు కొన్న లక్ష్మణ్‌ను అరెస్టు చేసిన పోలీసులు మొత్తం 14 ద్విచక్ర వాహనాలను జప్తు చేశారు.



బాల నేరగాళ్ల నుంచి జప్తు చేసిన ద్విచక్ర వాహనాలు

మరోసారి తేటతెల్లమ య్యింది. మెదక్ జిల్లా మసాయిపేటకు చెందిన ఇద్దరు మైనర్లు చదువులు లేక ఇంట్లో వారి అజమాయిషీ కొరవడి జులాయిలుగా మారి చెడు వ్యసనాలకు బానిసలుగా మారారు. ఈ క్రమంలో వారు తమ అవసరాలకోసం దొంగలుగా మారి జంట ఇందులో రెండు వాహనాలను తాముండే ప్రాంతంలోనే నివసించే టెంట్ హౌజ్ యజమాని గువ్వలపల్లి లక్ష్మణ్ అలియా స్ రాజు (20)కి విక్రయించగా మిగతా వాహనాలు తమ ఇంటి వెనుక భాగంలో, పక్కనే గల పొలంలో దాచివుంచారు. ఈ సం దర్భంగా ఇద్దరు బాల నేరగాళ్లను సైదాబాద్‌లోని జువనైల్ హోంకు, చోరీ వాహనాలు కొన్న లక్ష్మణ్‌ను చంచ ల్‌గూడ జైలుకు తరలించారు. బాల నేరగాళ్లను అరెస్టు చేసిన కాచిగూడ పోలీసులను తూర్పు మండల డిసిపి సునల్‌దత్ అభినందించారు.

# రైతులు వడ్లు అమ్ముకునేదెట్లా?

## కొనుగోలు కేంద్రాల్లో రైతుల తంటాలు

## రోజుల తరబడి తప్పని ఎదురుచూపులు

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. ఇంటిల్లిపాది కష్టించి పండించిన ధాన్యాన్ని అమ్మేందుకు సైతం కష్టాలు తప్పడం లేదు. మరోపక్క వర్షాలు కురిసే అవకాశం ఉందన్న హెచ్చరికలతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో లారీలు, టార్పాలిన్లు, గోనె సంచుల కొరత, భారీగా తరుగు తీసుకోవడం వంటిపట్టి పీడిస్తున్నాయి. ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన కేంద్రాలు రైతుల పట్ల ఉదాశీన వైఖరి అవలంబిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తగినట్లుగా వాతావరణ సమస్యలు, విధానపరమైన లోపాలు, కనీస సౌకర్యాల కల్పనలో వైఫల్యం వెరసి రైతుల పాలిట శాపాలుగా మారుతున్నాయి. ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సి న దుర్భర పరిస్థితులు ఎదురవుతున్నాయి. రోజుల తరబడి దాన్యం కొనుగోలు కేంద్రాల్లో కళ్లు కాయలు కాచేలా ఎదురు చూడాల్సి వస్తోందని పలువురు రైతులు వాపోతున్నారు.

ధాన్యం కొనుగోలు విషయంలో పరిస్థితి భిన్నంగా తయారైంది. ధాన్యం అమ్ముకోవాలంటే రోజుల తరబడి ఎదురు చూడాల్సి ందేనని పలువురు ఆరోపిస్తున్నారు. లారీలు, గోనె సంచులు, టార్పాలిన్ల కొరతతో రోజుల తరబడి ధాన్యాం కొనుగోళ్లు ఆలస్యం కావడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీలు, గోనె సంచులు, టార్పాలిన్ల కొరత ఉన్నట్లయితే వాటిని రైతులకు చెప్పకుండా ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉందని వాటిని ఎండలో ఆరబోసి తీసుకురావాలని చెప్పి పంపించేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. తూకం వేసినా లారీలో లోడింగ్ చేసి రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా అయ్యేంత వరకూ రైతులు వాటి వెంట ఉండాలని, అక్కడ మరోసారి తూకం వేశాకే రశీదు ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో రోడ్ల మీద, కల్లాలోనూ, మార్కెట్ల వద్ద ఉన్న ధాన్యం తడిసి పోయే ప్రమాదం ఉందని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఆరబోసిన ధాన్యం తడవకుండా పెద్ద సంఖ్యలో టార్పాలిన్లు, ఇతర పరదాలు అందుబాటులో ఉంచడం లేదనిచెబుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు ధాన్యాన్ని అమ్ముకోవడం తలకు మించిన భారంగా పరిణమించింది.

# ఊర మాస్ డప్పుల హోరు..

టాలీవుడ్ హీరో నితిన్ తాజాగా ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ అనే చిత్రంతో రాబోతున్నారు. ఈ చిత్రం







ఈనెల 8న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ప్రమోషన్స్‌తో అయితే చిత్రయూనిట్ సభ్యులు పాజిటివ్ వైబ్రేషన్స్ అయ్యేలా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, ట్రైలర్ సాంగ్స్ హైలెట్‌గా నిలిచాయి.. ఈసినిమా మంచి కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు యాక్షన్ ఎలిమెంట్స్‌తో కూడ ఆకట్టుకుకోబోతున్నట్టు తెలుస్తోంది.. నితిన్‌కు జోడీగా శ్రీలీల హీరోయిన్‌గా నటించింది.. ఇక మరొక పాట కూడ త్వరలో విడుదల చేయబోతున్నారు.. ఒలే ఒలే అమ్మాయి అనే పట ప్రోమోను రిసెంట్‌గా విడుదల చేశారు. అద్భుతమైన స్పందన వచ్చింది..ఈ పాటలో నితిన్, శ్రీలీల ఇద్దరూ కూడ మాస్ స్టెప్పులతో ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.. నితిన్ ప్రతిసినిమాలో కూడ డాన్స్‌తో కూడ డిఫరెంట్‌గా ఆకట్టుకుంటున్నారు. ఆయనకు జోడీగా శ్రీలీల కవటంతో వీరి కలయిక విజిల్స్ వేయించేలా ఉందని అన్పిస్తోంది. ఇకహరీష్ జయరాజ్ ఈసినిమాకు సంగీతం అందిస్తున్నారు. రామ్‌మిరియాల పాడిన ఈపాట డిసెంబర్ 4న విడుదల చేయబోతున్నారు..వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఆకట్టుకుంటున్న విశాల్ 'రత్నం' ఫస్ట్‌షాట్ టీజర్

మాస్ హీరో విశాల్ కొత్త సినిమా 'రత్నం'.. స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ , జీస్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈమూవీకి హరి దర్శకత్వం వహించారు. కళ్యాణ్ సుబ్రహ్మణ్యం, అలంకార్ ప్యాండన్ సహనిర్మాతలుగా తెరకెక్కుతున్న ఈచిత్రంలో విశాల్ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్.. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. తాజాగా ఈచిత్రం టైటిల్‌తోపాటు, ఫస్ట్‌షాట్ టీజర్‌ను విడుదల చేశారు. ఇందులోప్యూర్ గూస్ బంప్స్ స్టఫ్‌లా కన్పించింది. తలని



నరికిన రక్తంతో టైటిల్ రావటం, ఆ రక్తమే రత్నం అనే టైటిల్‌గా మారటం మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉంది..వివేక్ పాటలు రాశారు. సముద్రఖని, యోగిబాబు, గౌతమ్ వాసుదేవ్ మీనన్ వంటివారు నటించారు..

# తెలుగు ప్రేక్షకులకు థాంక్స్: దిల్ రాజు

రణ్‌బీర్ కపూర్ రష్మిక హీరో హీరోయిన్లుగా సందీప్ వంగా దర్శకత్వంలో రూపొందిన చిత్రం యానిమల్.. డిసెంబర్ 1న విడుదలై ఈచిత్రం బ్లాక్‌బస్టర్ టాక్‌తో బాక్సాఫీసు వద్ద మంచి కలెక్షన్లు రాబడుతోంది.. ఈసందర్భంగా ఈసినిమాను తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసిన ప్రముఖ నిర్మాత డిస్ట్రిబ్యూటర్ దిల్‌రాజు మీడియాతో మాట్లాడారు.. 2023 తమకెంతో కలిసొచ్చిందన్నారు. మంచి విజయాలు సాధించటం ఎంతో హ్యాపీగా ఉందన్నారు. ఈఏడాది ఇంకా హాయ్ నాన్నను కూడ డిస్ట్రిబ్యూట్ చేయబోతున్నామన్నారు. యానిమల్ సినిమా విషయానికొస్తే బాగా కనెక్ట్ కావటంతోతొలి రోజున మూవీ రికార్డు కలెక్షన్లను సాధించిందన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ తొలిరోజు పదిహేను కోట్ల మేరకు గ్రాస్ కలెక్షనడ్లు వచ్చాయన్నారు. ఇక ఈ రోజు, రేపు కూడ ఫ్లో ఎక్కువగా ఉంటుందన్నారు.సక్సెస్ ను టీం ఎంజాయ్ చేస్తోందన్నారు ఇంతలా సినిమాను ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులు ధన్యవాదాలు తెలిపారు.



ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం పిండం.. ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈచిత్రాన్ని నిర్మించారు. ఈసినిమా డిసెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుందఇ.. ఈ నేపథ్యంలోయూనిట్ ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచింది.. శనివారం నిర్మాత యశ్వంత్ దగ్గుమాటి మీడియాతో మాట్లాడారు.

**'పిండం' ప్రయాణం ఎలా మొదలైంది?**

నా పేరు యశ్వంత్. నాకు యుఎస్‌లో ఐటీ కంపనీలున్నాయి.. ఎప్పటి నుంచో సినిమా చేయాలని ఉంది..మంచి కథతో సినిమా చేద్దామని ఇండియాకు వచ్చాం. మొదటం వేరే కథ అనుకున్నాం.. అయితే దర్శకుడికి అనుకోకఉండా ఈ కథ ఆలోచన వచ్చింది...

## 'పిండం' అద్భుతమైన కథ:



వారం రోజుల్లోనే కథ పూర్తిచేసి పిండం అనే టైటిల్ చెప్పారు. మీ అందరిలాగానే మేంకూడ మొదట టైటిల్ విని ఆశ్చర్యపోయాం.. అయితే ఒక జీవి జన్మించాలంటే పిండం నుంచే రావాలి. మరణం తర్వాత పిండం పెడ తారు.. జననంలోనూ, మరణంలోనూ ఉంటుంది కాబట్టి పిండం టైటిల్ పెట్టడంలో తప్పే ముంది? సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులకు కూడ మనం ఈ టైటిల్ ఎందుకు పెట్టామో అర్థమ వుతుందని దర్శకుడు చెప్పారు.. కథ ఒకే అనుకున్నాక పనులన్నీ చకచకా జరిగిపోయాయి.. జూన్‌లోషూటింగ్ ప్రారంభమైంది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు మొదలు పెట్టాం.

**సినిమా ఎలా ఉండబోతుంది?**

మిగతా హారర్‌చిత్రాలతోపోలిస్తే.. ఇది భిన్నంగా ఉంటుంది. ఈ తరహాలోసినిమా రావటం ఇదే మొదటిసారి.. ఈసినిమాకు పిండం టైటిలే సరైనది.. దానిచుట్టూనే కథ తిరుగుతుంది. సహజంగా ఉంటుంది చిత్రం. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుంది. వరుసగా విభిన్న చిత్రాలు చేస్తాం.

**కొత్త నిర్మాతగా ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొన్నారా?**

100 కోట్లు కాదు.. 1000 కోట్లు ఉన్నా సినిమాచేయటం అంత తేలికకాదు.. వందల మందితో కలిసి పనిచేయాల్సి ఉంటుందఇ. అన్నీ కలిసి రావాలి.. అపుడే వాటంతట అవి పనులు జరుగుతాయి.. లేదంటే ఎన్ని కోట్ల డబ్బులున్నా ఇబ్బందులు పడాల్సి వస్తుంది.. అలాగే షూటింగ్ సమయంలో సినీ కార్మికులకు చూసి బాధ కలిగింది. తెల్లవారుజామున వచ్చి రాత్రి వరకు గొడ్డు చాకిరి చేస్తే వారికి తక్కువ డబ్బులే వస్తాయి.. అయినప్పటికీ సినిమా మీద ఇష్టంతో వారి పనిచేస్తుంటారు.. .నేను వారి జీవితాలను మార్చలేకపోవచ్చు.. కానీ నాతో కలిసి పనిచేసిన ప్రతిఒక్కరినీ నా వాళ్లగానే భావిస్తాను.

**సినిమా అవుట్‌పుట్ చూసుకున్నాక ఏమన్పించింది?**

సినిమా మేం అనుకున్న దానికంటే చాలా బాగా వచ్చింది.. దర్శకుడు మాకు చెప్పిన దానికంటే తక్కువ రోజుల్లోనే పూర్తిచేసి, మంచి అవుట్‌పుట్ ఇచ్చారు..




లేటెస్ట్ ఫొటో షూట్: జాన్వీకపూర్

నాచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ హాయ్‌నాన్న.. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ మొదటిప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈచిత్రంతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బేబీ కియారా ఖన్నా కీలకపాత్రలో కన్పిస్తోంది.. ఈచిత్రాన్ని మోహన్ చెరుకూరి (సివిఎం) , డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీ ఎత్తున నిర్మించారు.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది... ఈచిత్రం ఈనెల 7న తెలుగు, తమిళ,కన్నడ, మలయాళ,హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.ఈ నేపథ్యంలో దర్శకుడు శౌర్యువ్ మీడియాతో మాట్లాడారు.

**మీ నేపథ్యం చెప్పండి? హాయ్ నాన్న జర్నీ ఎలామొదలైంది?**

మాది వైజాగన.. నాన్న రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారు. అమ్మ గృహిణి. తమ్ముడు, చెల్లి ఉన్నారు. నాకు ఎలాంటి సినిమా నేపథ్యం లేదు.. ఇంట్లో వాళ్లు మెడిసిన్ చేయమని చెప్పారు. అయితే సినిమాపై ఇష్టంతో పరిశ్రమలోకి రావటం జరిగింది. కన్నడ, తెలుగు సినిమా జాగ్వార్, అర్జున్‌రెడ్డి రీమేక్ ఆదిత్యవర్మ చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేశాను..నాలుగేళ్ల క్రితం కథ రాసుకున్నాను. వైర ఎంటర్‌టైన్ మెంట్స్ ప్రొడ్యూసర్స్‌కు చెప్పిన పుడు వారికి నచ్చింది.. నాని గారికి పరిచయం చేశారు.. నాని గారికి చెప్పినపుడు ఆయనకు చాలా నచ్చింది.. వెంటనే చేస్తా నని చెప్పారు.. ఆరె నెలల పాటు ప్రీప్రొడక్షన్ వర్క్ జరిగిం ది.. తర్వాత షూటింగ్ మొదలు పెట్టాం.

**నాని కథ ఒప్పుకున్న తర్వాత కథలో మార్పులు చేశారా?**

నాని గారికి కథ చెప్పిన తర్వాత ఆయన ఎలాంటి మార్పులు చెప్పలేదు.. నేను మాత్రం కొన్ని

## 'హాయ్ నాన్న' గుడ్‌ఫ్యామిలీ మూవీ:



మార్పులు చేసుకున్నాను.. ప్రతి సీన్ విషయంలో చాలా కేర్ తీసుకున్నాను.

**నాని కథ ఒకే చేశారంటే కథలో చాలా బలం ఉండాలి.. మీకథలో బలం ఏమిటని భావిస్తున్నారు?**

నా ప్రధాన బలం ఎమోషన్.. తండ్రి కూతురు మధ్య అనుబంధం,.అలాగే మృణాల్ పాత్రలో ఉన్న బాండింగ్ ..అలాగే ఈ కథ అంతా దేనిపై ఆధారపడి వెళుతుందనేది కోర్‌స్టైంత్.. ఆ ఎమోషన్ కారణంగా నాని గారు ఈ కథను ఒప్పుకున్నారని భావిస్తున్నాను..

**ట్రైలర్ చూస్తుంటే హాయ్ నాన్నలో సంతోషం సినిమా ఛాయలు కన్పించాయి? స్ఫూర్తి ఉందా?**

లేదండీ.. సంతోషం కంటే ముందు కుచ్ కుచ్ హోతాహై ఉంది. సింగిల్ ఫాదర్ మళ్లీ ప్రేమలో పడ్డాడని అనగానే ఈ సినమాలన్నీ గుర్తుకు వచ్చేస్తాయి. అయితే హాయ్ నాన్న మాత్రం కంప్లీట్ డిఫరెంట్‌గా ఉంటుంది.. ఇది ఫిక్షనల్ స్టోరీ... అయితే పూర్తిగా ఫిక్షన్ అని చెప్పలేం.. జీవితంలో సమాజంలో పరిశీలించిన అంశాలు ఇందులో ఉంటాయి.

**ఇపుడు వైలెన్స్, గన్స్,యాక్షన్ సినిమాలు వస్తున్నాయి.. ఇలాంటి తరుణంలో హాయ్ నాన్న తీసుకురావటం ఎలా అన్పించింది?**

హాయ్ నాన్న లాంటి క్లీన్ ఎంటర్‌టైనర్ చేయటానికి కారణం ఇదే. మనం చెప్పాల్సిన బలమైన ఎమోషన్ ఇదే.. ఇందులో డబుల్ మీనింగ్ డైలాగులు లేవు.. హింసలేదు.. ఇది చాలా క్లీన్.. ఎమోషనల్ ఫ్యామిలీ మూవీ... న్యూక్లియర్ ఫ్యామిలీ స్టోరీ... ఎమోషనల్‌గా మొద్దుబారుతున్న ఈ సమయంలో హాయ్ నాన్న లాంటి సినిమాలు రావాలి.

**మృణాల్ ఠాకూర్ చాయిస్ ఎవరిది?**

మృణాల్ ఠాకూర్ చాయిస్‌నాదే.. పాత్ర రాసినపుడే ఆమెను అనుకున్నాను.. మృణాల్ నటించిన తుఫాన్ చూశాను. అందులో ఆమె నటన చాలా నచ్చింది. హాయ్ నాన్న లో హీరోయిన్ పాత్రలోచాలా లేయర్స్ ఉంటాయి.. ఇందులో ఏడ్చే సన్నివేశాలు చాలా ఉన్నాయి.. అలా ఏడిస్తే కూడ ఎవరు అందంగా కన్పిస్తారని ఆలోచిస్తున్నపుడు నాకు మృణాల్ ఠాకూర్‌కన్పించింది.

**శ్రుతిహాస్ స్క్రీన్ స్పేస్ ఎలా ఉంటుంది? సర్‌ప్రైజ్‌లు ఉంటాయా?**

ఇందులో శ్రుతిహాసన్ గారికి పాత్రకు ఉండాల్సిన ప్రాధాన్యత ఉంటుంది. ఇప్పటి వరకైతే ఆ పాత్ర గురించి ఇంత మాత్రమే చెప్పాలి.. ఒకటిరెండు సర్‌ప్రైజ్ పాత్రలు ఉంటాయి.

**నిర్మాత సపోర్ట్ ఎలా ఉంది? వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌తోజర్నీ గురించి?;**

నిర్మాతలు చాలా గొప్పగా సపోర్ట్‌చేశారు.మోహన్, విజయేందర్‌గార్ల వంటి నిర్మాతలు దొరకటం చాలా ఆనందంగా ఉంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో జర్నీచాలా మెమోరబుల్. విజయేందర్‌రెడ్డిగారు నాకు బ్రదర్‌లాంటి వారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ మై హోం.

**భవిష్యత్‌లో ఎలాంటి కథలు చేయాలనుకుంటున్నారు? మీ బలం ఏంటి?**

కొన్ని కథలు ఉన్నాయి.. ఈసినిమా విడుదలైన తర్వాత కొంత సమయం తీసుకుని ఆలోచిస్తాను. నా బలం ఎమోషన్... కమర్షియల్ సినిమాల్లో కూడ ఎమోషనే కీలకం.

# 'మెమొరీస్' మ్యూజిక్ వీడియో



నారాయణ అండ్ కో చిత్రం తర్వాత యువనటుడు సుధాకర్ కోమాకుల మెమొరీస్ అనే బహు భాషా మ్యూజిక్ వీడియోతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సాంగ్‌ను సుధాకర్ తన సొంత బ్యానర్ ముఖ మీడియాలో నిర్మించారు.. యుఎస్‌ఏ లో శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో ఈ పాటన రియల్ వరల్డ్ ఫుటేజ్.. 2డి యాని మేషన్‌తో కలిపి చిత్రీకరించారు.. మెమొరీస్ వీడియో సాంగ్‌ను తెలుగు, తమిళ, మలయాళ,కన్నడ హిందీ భాషల్లో నిర్విత్ వైబ్స్ ఫ్యాన్సీ రేటుకు ఈ సాంగ్ రైట్స్‌ను సొంతం చేసుకోవటం విశేషం. వర్ధమాన ఫిలిం మేకర్ అన్వేష్ భాష్యం దర్శకత్వంలో ఈ సాంగ్ తెరకెక్కింది.. రుణ్ చంద్రశేఖర్ కంపోజ్ చేశారు. తెలుగులో ఈపాటకు రాహుల్ సిప్లిగంజ్ గాత్రం అందించగా, కన్నడలో వాసుకి వైభవం పాడారు. సుధాకర్ కోమాకుల నేతృత్వంలో నిర్మించిన ఈ సాంగ్ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసేవిధంగా ఉంది.

# బాక్సాఫీసు బ్లాస్ట్...

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్‌కపూర్ , దర్శకుడు సందీప్‌రెడ్డి వంగ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం యానిమల్.. అంచనాలకు తగ్గట్టుగా విడుదలైన మొదటిరోజు డీసెంట్ టాక్ సొంతం చేసుకుంది. మొత్తానికి బాక్సాఫీసువద్ద సాలిడ్ కలెక్షన్లు రాబట్టుకుంటోంది..తొలిరోజు 100 కోట్లకు పైగా కలెక్షన్స్ అందుకుంటుందని ముందుగానే హడావుడి కన్పించింది. అయితే అంతమించి అన్నట్టు విడుదలైన రోజున ఈసినిమా కలెక్షన్లు రాబట్టటం విశేషం.. గతంలో ఎన్నడూలేని విధంగా రణబీర్‌కపూర్ సినిమా ఓపెనింగ్స్ అందుకుంది.దీంతో మరోవైపు సందీప్‌రెడ్డి రేంజ్ కూడ ఈసినిమా తో మరింత పెరిగిందని అంటున్నారు. అంతేకాదు అత్యధిక స్థాయిలో టాప్ కలెక్షన్లు అందుకున్న హీరోగా కూడరణబీర్ బాలీవుడ్ ఇండస్ట్రీలోఒక సెన్సేషన్ క్రియేట్ చేశారు. మొదటి రోజు యానిమల్ సినిమా ఊహించని స్థాయిలో 116 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ అందుకుందని మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు.దీంతో ఇందుకు సంబంధించిన వివరాలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి..



# సిల్క్‌స్మితగా చంద్రిక రవి

80,90 దశకంలో గ్లామరస్ తారగా సిల్క్‌స్మిత వెలుగొందారు. గ్లామరస్ పాత్రలు, పాటల్లో మెరిసిన ఆమె పీక్ పీరియడ్‌లో బిగ్గెస్ట్ క్రౌడ్ పుల్లర్‌గా అలరించారు.. సిల్క్‌స్మిత అసలు పేరు వడ్లపాటి విజయలక్ష్మి.. ఆమె జయంతి పురస్కరించకుని సిల్క్‌స్మిత బయోపిక్‌ను దర్శకుడు జయరామ్ ప్రకటించారు. ఇటీవల వీరసింహారెడ్డి సినిమాలో స్పెషల్‌సాంగ్‌లో అలరించిన చంద్రిక రవి సిల్క్‌స్మిత క్యారెక్టర్ చేస్తున్నారు. ఎస్‌టిఆర్‌ఐ సినిమాస్ పై ఎస్‌బి విజయ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వి.మ హాస్ట్రీ అమృతరాజ్ సమర్పిస్తున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో ఈ ప్రాజెక్టును ప్రకటిం చటమే కాకుండా మేకర్స్ చంద్రిక రవి పాత్రను సిల్క్‌స్మితగా పరిచయం చేశారు.. ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో అచ్చం సిల్క్‌స్మిత లాగే కన్పించారు. చీర ధరించి, నుదుటిపై బిందీ, సొగసైన కళ్లతో గోళ్ల కొరుకుతూ ప్రజెంట్ చేసిన లుక్‌లో సిల్క్‌స్మితగా ప్రేక్షకులను మురిపించారు. సిల్క్‌స్మిత కుటుంబ సభ్యుల ఆశీర్వాదంతో మేకర్స్ సిల్క్‌స్మిత ' ది అన్‌బోల్డ్ స్టోరీ' ని ప్రపంచానికి చెప్పనున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.



# జోష్ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానం

సినీ, సామాజిక ప్రతిభకు జోష్ ఎక్స్‌లెన్స్ అవార్డులు పట్టంకడుతున్నాయి. తెలుగు ఫిల్మ్‌ఛాంబర్‌లో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు.. తొమ్మిదేళ్లుగా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెయ్యని ఈ అవార్డుల వేడుక ఎంతోమంది కళాకారులను ప్రోత్సహిస్తూ సంజోష్




తగరం చేస్తున్నందుకు గర్వించదగ్గ విషయం అన్నారు.. కార్యక్రమంలో తెలుగు ఫిల్మ్‌ఛాంబర్ వైస్ ప్రెసిడెంట్ ముత్యాల రామదాసు, హీరోయిన్ నేహా, జోష్ అవార్డ్స్ ఎక్స్‌లెన్స్ అధినేత సంజోష్ తగరం మాట్లాడారు. కార్యక్రమంలో జర్నలిస్టు దయ్యాల అశోక్, ప్రొడ్యూర్ ముస ఆలీఖాన్, సోషల్ వర్కర్ శ్రీవేణి, సీనియర్‌నటుడు దొరస్వామి, మైఖేల్ సిద్ధు, సోషల్ వర్కర్ జ్యోతి, నంబూరి లక్ష్మీకుమారి, సంతోషిన చక్ర తులసి తదితరులు పాల్గొన్నారు.

# అందాల ఐశ్వర్యం

దక్షిణాది బ్యూటీ ఐశ్వర్యమీనన్ నటనతోపాటు, అందంతో ప్రేక్షకులను చేరువైంది.. తెలుగులో చాలా కాలంగా ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. ఇటీవల నిఖిల్‌కు జోడీగా స్పై అనే మూవీ నటించింది.. అభినయం, అందంతో ప్రేక్షకులకు కనువిందుచేసింది. హీరోయిన్‌గా సినిమా లతో బిజీగాఉన్నప్పటికీ సోషల్‌మీడియాలో కాస్తంతా యాక్టివ్‌గానే ఉంటుందనే సంగతి తెలిసిందే. తాజాగా ఆమె ఒక తమిళ వెబ్‌సిరీస్‌లోకూడ నటించి అభిమానులకు సర్‌ప్రైజ్‌అందించింది. సోషల్ మీడియాలో అందాల విందు వడ్డించేస్తూనే ఉంది. అంతేకాదు అందంగా కన్పించేందుకు స్కిన్‌షో చేయటం ఈభామకు మాత్రమే చెల్లింది. తాజాగా మరోసారిఅందాలను ఆరబోస్తూ కుర్రకారుకు కనువిందు చేసింది.. పొట్టి స్కర్ట్‌లో జలకాలాడుతూ ఫొటోలకు ఫోజులిచ్చింది. ఇక అభిమానులు ఊరు కుంటారా?.. సముద్రం అందాలతో పోలిస్తే అమ్మడి అందం మరింత ఎక్కువగా ఉందంటూ కామెంట్లు పెట్టటం మొద లెట్టారు. కెరీర్ పరంగా చూస్తే మల యాళంలో ఒక సినిమా, తమిళ,తెలుగు ఫిల్మ్‌మేకర్స్‌తో కొన్ని ప్రాజెక్టులు చర్చల దశలోఉన్నాయని తెలిసింది.



# చలికాలంలో జుట్టు రాలకుండా !



శీతాకాలంలో ఉండే చల్లగాలుల వల్ల కేవలం శరీరంలోనే కాదు. .శిరోజాల్లో కూడా తేమ శాతం బాగా తగ్గిపోతుంది. ఫలితంగా జుట్టంతా అట్టకట్టినట్లు పొడి తయారవుతుంది. అంతేకాకుండా కుదుళ్లు బలహీనపడి జుట్టు రాలిపోయే సమస్య అధికమవుతుంది. కాబట్టి చలి బారి నుంచి శిరోజాలను కూడా సంరక్షించుకుంటూ, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే లల్లాంటి ముంగురులతో అందంగా ఉండచ్చు.

**తరచూ తలస్నానం వద్దు...** కొందరు రోజూ తలస్నానం చేస్తే, మరికొందరు వారానికి మూడు లేదా నాలుగుసార్లు చేస్తూ ఉంటారు. శీతాకాలంలో తలస్నానం మరీ ఎక్కువగా లేదా తక్కువగా కాకుండా వారానికి రెండుసార్లు చేస్తే సరిపోతుంది. అలాగే తలస్నానానికి ఉపయోగించే షాంపూ కూడా శిరోజాలకు సరిపడినదై ఉండాలి.

**కండిషనింగ్ కూడా...** తలస్నానానికి ముందు జుట్టుకు కండిషనర్ (ప్రీవాష్ కండిషనర్స్) తప్పకుండా అప్లై చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కుదుళ్లు బలంగా ఉంటాయి. షాంపూలో ఉండే రసాయనాల ప్రభావం కూడా జుట్టుపై అంతగా ఉండదు.

**అతివేడి వద్దు...** ఈ కాలంలో వాతావరణం చల్లగా ఉండి, వేడినీటితో స్నానం చేయాలనిపించడం సహజం. అయితే స్నానానికి బాగా వేడిగా ఉన్న నీళ్లను



ఉపయోగించకూడదు. గోరు వెచ్చని నీటిని ఉపయోగించాలి. ఎక్కువ వేడిగా ఉన్న నీటిని ఉపయోగిస్తే చర్మం, శిరోజాల్లోని సహజనూనెల శాతం తగ్గిపోయి పొడిగా, నిర్జీవంగా మారిపోతాయి. అలాగే జుట్టుకు సంబంధించి ఎక్కువవేడిని ఉత్పత్తి చేస్తే వస్తువులు కూడా వాడకపోవడం మంచిది. అంటే డ్రయర్స్,కర్లర్స్, స్ట్రయిటనర్స్.. మొదలైన వాటిని దూరంగా ఉంచాలి. టవల్‌తో తుడుచుకుని ఆరబెట్టుకునే విధానానికే పరిమితం కావాలి. లాగే కండిషనర్ పెట్టుకున్న తర్వాత వేడి నీళ్లలో ముంచిన టవల్‌ను తలకు చుట్టుకున్నా కుదుళ్లకు మంచి పోషణ అంది బలం చేకూరుతుంది.

**నూనె కూడా...** చలికాలంలో శిరోజాలకు ఎంత తరచుగా నూనె పెడితే అంత మంచిది. ఇది జుట్టులోని తేమ శాతం ఎక్కువ సమయం నిలిచి ఉండటానికి బాగా ఉపకరిస్తుంది. అలాగే దువ్వుకోవడానికి ఉపయోగించే దువ్వెన కూడా సరైనది ఎంచుకోవాలి. పళ్లు కాస్త దూరంగా, వెడల్పుగా ఉన్నవైతే మంచిది. ❑

# ఫుడ్ సైంటిస్ట్‌గా రాణించి చిన్నారుల కోసం..

**పిల్లలకి ఈ రోజు బాక్సులో ఏం పెట్టాలి? అసలు పిల్లలు తినే ఆహారంలో పోషకా ఉంటున్నాయా? ప్రతి రోజూ అమ్మల ముందుండే సవాళ్లే ఇవి! ఫుడ్ సైంటిస్ట్‌గా రాణించి చిన్నారుల కోసం ప్రత్యేక చిరుతిళ్లని అందిస్తున్న సౌమ్య మందారపు దగ్గర వీటికి సమాధానాలు దొరుకుతాయి. వాటి గూర్చి తెలుసుకుందాం...**

కాకినాడలో అమ్మమ్మ, తాతయ్యల దగ్గర పెరిగాన్నేను. నాన్న మృత్యుంజయ ప్రసాద బిఎస్ఎన్ఎల్‌లో డివిజనల్ ఇంజినీర్. అమ్మ శ్రీలక్ష్మి. కాకినాడలో బిఎస్సీ హోంసైన్స్ చదివాక రాజేంద్రనగర్‌లోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఫుడ్ అండ్ న్యూట్రిషన్‌లో పిజి చేశా. మహబూబ్‌నగర్ జిల్లాలోని యూత్ ఫర్ యాక్షన్ కృషివిజ్ఞాన్ కేంద్ర (వైఎఫ్ఎ-ఎవికే)లో ఫుడ్ సైంటిస్ట్‌గా మూడున్నరేళ్లు పనిచేశా. ఆ సమయంలో స్థానిక మహిళా సంఘాలకు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించేవాళ్లం. గిరిజన మహిళలకు స్థానిక పంటలతో ఆహారోత్పత్తుల తయారీలోనూ శిక్షణనిచ్చేదాన్ని. ఆ తర్వాత పరిశోధనల నిమిత్తం హైదరాబాద్ తిరిగొచ్చేశా. ఇందులో భాగంగా పిల్లల ఎదుగుదలకి అవసం అయిన ఆహారోత్పత్తులపై అధ్యయనం చేసేవాళ్లం. ఆ తర్వాత ఈశాన్య రాష్ట్రాల్లో అత్యంత కారంగా ఉండే మిరపకాయలపై పరిశోధనలు చేపట్టి 85 రకాల కొత్త పదార్థాలు తయారుచేశా. ఇందుకోసం మూడేళ్లు పనిచేసి, స్థానిక మహిళలకు వీటి తయారీపై శిక్షణ ఇచ్చా. ఇలా నా కెరియర్‌లో మొత్తం 120 రకాల ఆహార ఉత్పత్తులను తయారుచేసి.. వందలకొద్దీ మహిళలు స్వయం ఉపాధి బాట పట్టేలా చేశాను.

**.రసాయనాల్లేకుండా....** పిల్లలెక్కువగా ఇష్టపడే జంక్‌ఫుడ్స్ స్థానంలో పోషక విలువలున్న చిరుతిళ్లను తేవాలన్న లక్ష్యంతో 2018లో రూ.15 లక్షల పెట్టుబడితో మిలినోవా' సంస్థని ప్రారంభించా.



సాధారణంగా పిల్లలు తినే చిప్స్ సహా ఇతర చిరుతిళ్ల వల్ల ఊబకాయం. మధుమేహం వస్తోంది. ఆసమస్య రాకుండా చిరుధాన్యాలు, పండ్లు, కూరగాయలతో వీటిని తయారుచేస్తున్నా. క్యారెట్, చెర్రీ బార్స్, చాకో బ్రేక్‌ఫాస్ట్, ఎనర్జీ బార్స్, ఉసిరి, అల్లం ప్రోబయోటిక్ ఇమ్యూనిటీ ఎనర్జీ బార్స్‌తోపాటు వివిధ రకాల మిల్లెట్స్‌కు అరటిపండు, ఖర్జూరం, తేనె కలిపిన బనానా బూస్టర్స్ వంటి 15 రకాలకుపైగా ప్రొడక్ట్స్‌ని తయారుచేస్తున్నా. వీటిని పీచు.. ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజాలవణాలు పుష్కలంగా ఉండేలా రసాయనరహితంగా తయారుచేస్తున్నాం. ఇవి ఆరు నుంచి ఎనిమిది నెలలు నిల్వ ఉంటాయి.

**సవాళ్లు దాటి....** రసాయనాలు లేకపోవడం, పోషకభరితం కావడంతో మార్కెట్‌లో త్వరగానే పేరొచ్చింది. 120 స్టోర్స్‌లో మా ఉత్పత్తులు అమ్మేవాళ్లం. కానీ కొవిడ్ ప్రభావం మా అమ్మకాలపై బాగా పడింది. ఆ సమయలో నిరాశపడకుండా కొత్తరకాల ప్రొబయోటిక్ స్పోర్ట్స్ న్యూట్రిషన్ బార్స్‌పై పరిశోధనలు చేపట్టా. మా నాణ్యతని గమనిచిన



ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రిసెర్చ్ (ఐఐఎమ్మర్) మాకు అండగా నిలిచింది. ప్రభుత్వ సెమినార్లు, కార్యక్రమాలప్పుడు ఈ ఉత్పత్తులు అమ్మేందుకు ప్రోత్సహించింది. అలాగే రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ద్వారా రూ.23 లక్షలు నిధులు అందాయి. జీ-20 సదస్సులకు ఏటా మూడు వేల బార్స్‌ని మా సంస్థ అందిస్తోంది. ఇక్రిశాట్‌కూ అందిస్తున్నాం. మా వార్షికాదాయం రూ.50 లక్షల్లోపు ఉంది. ఐఐఎమ్మార్ నుంచి బెస్ట్ మిల్లెట్ స్టార్టప్ అవార్డు, ఇక్రిశాట్, ఐఎస్‌బిల నుంచీ పురస్కారాలందాయి. ఎంతోమంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లో భాగంగా శిక్షణనిస్తున్నా. చిరు వ్యాపారులు, కొత్తగా స్టార్టప్ ప్రారంభించినవారికీ 'డిలైట్ ఫార్మోనేషన్స్' పేరుతో కన్సల్టెన్సీ సేవలందిస్తూ, ఉత్తత్తుల తయారీలో సమస్యలను పరిష్కరిస్తున్నా. ❑

# బరువు తగ్గాలంటే..!

**కొంత మంది మహిళలు బరువు తగ్గాలని, నడక, వ్యాయామాలు చేస్తారు అయితే అనుకున్నంతగా సన్నబడటం లేదనే నిరాశ వారిలో ఉంటుంది. లక్ష్యాన్ని చేరడానికి తమకి తాము ప్రేరణ కలిగించుకుంటూ, అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు నిపుణులు.**

బరువు తగ్గాల్సిన అవసరం లేదా ఆలోచన వచ్చినప్పుడు దాని గురించి డైరీలో పొందుపరచాలి. పెళ్లికి ముందు సన్నబడాలని



కాబోయే వధువులు కోరుకుంటారు. తాము వెళ్లనున్న వేడుకలో అనుకున్న దుస్తులు ఫిట్ అవడమే గోల్ ఇంకొందరిది. మరికొందరికి ఆరోగ్యరీత్యా బరువు తగ్గాల్సిన ఆవశ్యకత ఉంటుంది. ఇలా ఎవరి లక్ష్యాలు వారివి. ఎవరైనా బరువు తగ్గాలనుకునే వారు ముందుగా ఎందుకు, ఎంత తగ్గాలనుకుంటున్నారు, దానికి ఎన్ని నెలలను గడువుగా పెట్టుకుంటు న్నారు వంటి వివరాలన్నీ ఆ డైరీలో రాయాలి. అదే ప్రస్తుత లక్ష్యంగా భావించాలి. రోజూ నిద్రలేచిన వెంటనే ఆ పేజీలను తిరగేసి, లక్ష్యాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి. అప్పుడే ఆసక్తి పెరుగుతుంది.

**సహజంగా..** నెలలోనే 20 కేజీలు తగ్గిపోవాలంటే ఏం చేయాలి. అనే ఆలోచనలు పక్కన పెట్టి, వాస్తవానికి దగ్గరగా ఆలోచించాలి. జిమ్‌లో చేరితే త్వరగా సన్నబడొచ్చు అనేది కూడా అపోహే. శాస్త్రీయంగా ఎంత బరువు తగ్గాలంటే ఎన్ని రోజులు పడుతుందనేది తెలుసుకోవాలి. రోజూ వ్యాయా మాలకు సమయాన్ని కేటియించుకోవాలి. శిక్షకుడి సూచనలను పాటించ దానికి సిద్ధంగా ఉండాలి. జిమ్‌కు వెళుతున్నాం కదా అని.. అమితంగా ఆహారం తీసుకోవడం లేదా పూర్తిగా తిండి మానేయడం.. ఈ రెంటి వల్లా ప్రయోజనం లేదు. వ్యాయామాలకు తగిన ఫలితం దక్కా లంటే పోషకాలన్నీ అందేలా, మితంగా ఆహారాన్ని తీసుకోవడం లేదా పూర్తిగా తిండి మానేయడం..ఈ రెంటివల్లా ప్రయోజనం లేదు. వ్యాయామాలకు తగిన ఫలితం దక్కాలంటే పోషాకాలన్నీ అందేలా, మితంగా ఆహారాన్ని తీసుకోవడంపై నిపుణుల సలహాలు పాటించాలి. లేదంటే సన్నబడటం మాట అటుంచి, అనారోగ్య సమస్యలెదుర్కోవలసి ఉంటుది.

**ప్రోత్సాహం...** బరువు తగ్గాలనే ప్రణాళిక నెరవేరాలనుకునే వారు వెంటనే అనుకున్నది జరగడంలేదని నిరాశ పడకూడదు. తమని తాము ప్రోత్సహించుకుంటూ, కెలోరీలు తగ్గించుకోవడమెలాగో అవగాహన పెంచుకోవాలి. నచ్చిన ఆహారానికి సైతం దూరంగా ఉండటానికి సిద్ధపడాలి. ఆ రోజు చేసిన వ్యాయామాలు, తీసుకున్న ఆహారం వంటి వివరాలను డైరీలో పొందుపరచాలి. ఈ వెయిట్‌లాస్ జర్నల్ మీలో స్ఫూర్తిని నింపుతుంది. లక్ష్యాన్ని చేరడానికి తోడవుతుంది. బరువు తగ్గడంతో పాటు దానికోసం పాటించిన నియమాలు మరిన్ని ఆర్యోపరమైన ప్రయోజనా లను అందేలా చేస్తుంది. అనుకున్నట్లుగా లక్ష్యాన్ని చేరుకున్న తర్వాత, అదే బరువును కొనసాగించడానికి ప్రయత్నించాలి. ❑

## చెలి చిట్కా

గోధుమపిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగిపాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# కార్తీకంలో ప్రసాదాలు

**చాలా విశిష్టమైన మాసం కార్తీకం. దీపాలు, వెలిగించి, ఉపవాసం ఉంటారు. అన్నానికి బదులుగా నైవేద్యంగా సమర్పించినవే ప్రసాదంగా సేవిస్తారు. ఎప్పుడూ చేసే పాయసం, పులిహోరకు బదులు ఈసారి ఈ ప్రత్యేక పదార్థాలు నివేదించి చూడండి.**

## చిలకడదుంప కట్లెట్..

కావలసినవి : చిలకడ దుంపలు-3, ఉప్పు-పావు చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు, మొక్కజొన్న పిండి-3 చెంచాలు, పచ్చిమిర్చి-2 నిమ్మరసం, కారం, అల్లం తరుగు-చెంచా చొప్పున,జీలకర్ర పొడి, గరం మసాలా, ఛాట్ మసాలా-అర చెంచా చొప్పున, నూనె-2 చెంచాలు.

తయారీ : చిలకడదుంపలు ఉడికించి, పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో మొక్కజొన్నపిండి, పచ్చిమిర్చి ముక్కలు నిమ్మరసం, ఉప్పు, అల్లం తరుగు, జీలకర్ర పొడి, గరం మసాలా, ఛాట్ మసాలా, కారం. అన్నీ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని చేత్తో చిన్నగా ఒత్తుకోవాలి. కడాయిలో కాస్త నూనె వేసి బంగారు రంగు వచ్చే దాకా వేయించుకోవాలి. అంతే ఘుమఘుమలాడే చిలకడదుంప కట్లెల్లు సిద్ధం.



## గుజియా .....



కావలిసినవి : కండెన్స్‌డ్ మిల్క్-పావు కిలో, మైదాపిండి, ఉప్మారవ్వ-అరకప్పు చొప్పున, కొబ్బరి తురుము-కప్పు, నెయ్యి-2 చెంచాలు, జీడిపప్పు, బాదం పలుకులు, కిస్‌మిస్-అన్నీ కలిపి అర కప్పు, యాలకుల పొడి-పావు చెంచా, నూనె-వేయించేందుకు సరిపడా

**తయారీ :** ముందుగా రవ్వను నేతిలో వేయించాలి. అది దోరగా వేగాక.. కొబ్బరి తురుము జీడిపప్పు, బాదం కిస్‌మిస్, యాలకుల పొడి వేసికాస్త వేయించాలి. ఒక నిమిషం తర్వాత అందులో కండెన్స్‌డ్ మిల్క్ వేసి.. కలియ తిప్పుతుండాలి. దగ్గరగా అయ్యాక దించేయాలి. ఒక పాత్రలో మైదాపిండి, కాస్త నూనె, కొన్ని నీళ్ల వేసి కలిపి.. శుభ్రమైన వస్త్రం చుట్టి, ఓ పావుగంట పక్కనుంచాలి. తర్వా ఈ పిండిని చిన్న ఉండలుగా తీసుకుని చపాతీల్లా చేసుకోవాలి. వాటి మధ్యలో నిమ్మకాయంత క్బొరి మిశ్రమాన్ని ఉంచి, మధ్యలోకి మడవాలి. అంచులకు రెండు చుక్కల నీళ్ల తడి రాస్తే విడిపోకుండా తేలిగ్గా అతుక్కుంటాయి. చివర్లలో ఫోర్క్‌తో నొక్కి కాగుతున్న నూనెలో వేయిస్తే సరి పోతుంది. తియ్యటి ఈ గుజియాలు శక్తినీ ఇస్తాయి.

## పాల్‌పోలీ ...



**కావలసినవి :** గోధుమపిండి 3 కప్పులు, పాలు-మూడున్నర కప్పులు, ఉప్మారవ్వ-అరకప్పు, యాలకుల పొడి, కుంకుమ పువ్వు-పావు చెంచా చొప్పున, పంచదార-పావు కప్పు, నూనె- వేయించేం దుకు సరిపడా బాదం పలుకులు- చారెడు.

**తయారీ :** ఒక పాత్రలో గోధుమపిండి, రవ్వ, కాస్త నూనె వేసి.. తగినన్ని నీళ్లతో పిండి కలిపి, కొంతసేపు నానబెట్టి, పూరీలు చేసుకోవాలి. చక్కగా పొంది, బంగారు రంగులోకి మారిన పూరీలను పక్కనుంచాలి. అడుగు మందంగా ఉన్న పాత్రలో పాలు కుంకుమ పువ్వు వేసి మరిగించాలి. మధ్యమధ్యలో కలియ తిప్పుతుండాలి. పాలు చిక్కబడ్డాక.. పంచదార, యాలకుల పొడి వేసి సన్నసెగ మీద ఐదునిమిషాలుంచి దించేయాలి. ఇప్పుడు పూరీలను సగానికి మడిచి లేదా అలాగే పాలల్లో వేసి.. బాదం పలుకులు చల్లాలి. అంతే రుచికరమైన పాల్‌పోలీ రెడీ.

## రాజ్‌గిరా షీరా...



**కావలసినవి :** నెయ్యి, బెల్లం, రాజ్‌గిరా లేదా అమ్రంత్ పిండి- కప్పు చొప్పున , జీడిపప్పు, బాదం, పిస్తా పలుకులు-అన్నీ కలిపి అర కప్పు.

**తయారీ :** అడుగు ముందంగా ఉన్న పాత్రలో రెండు కప్పుల నీళ్లలో కప్పు బెల్లం వేసి పల్చటి సిరప్ చేసి పక్కనుంచాలి. కడాయిలో కప్పు నెయ్యి రాజ్‌గిరా పిండి వేసి కలియబెట్టాలి. అది గోధుమ రంగులోకి వచ్చాక బెల్లం సిరప్ వేసి.. ఉండ కట్టకుండా కలియ తిప్పుతుండాలి. చివర్లో జీడిపప్పు బాదం, పిస్తా పలుకులు వేసి దించేస్తే సరి. నోరూరించే రాజ్‌గిరా షీరా తయార్.

## కోట్‌పీఠా..



**కావలసినవి :** బియ్యపి ండి రెండు కప్పులు, బెల్లం-అర కప్పు, అరటిపండ్లు-మూడు, ఉప్పు- చిటికెడు. నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** ఒక పాత్రలో బియ్యప్పిండి బెల్లం, ఉప్పు, మెత్తగా చితిపిన అరటిపండ్ల గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చే వరకూ వేయించుకోవాలి. అంతేకోట్ పీఠాలు తయారైపోతాయి. ఎంతో సులువు కదూ! ఇవి ప్రసాదంగా నివేదించేందుకూ బాగుంటాయి ప్రత్యేకమైన రుచితో అందరికీనచ్చుతాయి కూడా. ❑

# వాన్నా ప్రార్థన గొప్పది..





హాన్నా అనే ఒక స్త్రీ సంతానం లేక బాధపడుతున్నది. ఆమె షిలోహులో ఉన్న సైన్యములకధిపతియగు యెహోవాకు ఆమె ప్రార్థన చేసింది. తాను దేవుడికి ప్రార్థన చేశానని ఏలీకి హాన్నా చెప్పినప్పుడు ఏలీ పైవిధంగా చెప్పాడు. హాన్నా ఆ మాటల్ని విశ్వసించింది. ఆనాటి నుంచి ఆమె దుఃఖపడలేదు కాని, దేవుడిపై నమ్మకంతో ఆనందంగా, ఆహారాన్ని భుజిస్తూ వచ్చింది. ఆమె విశ్వాసం బట్టి గర్భం ధరించి, సమూయేలును కన్నది. దేవుడికి ఇచ్చిన మాటను బట్టి, సమూయేలును సేవకు సమర్పించింది. సమూయేలు షిలోహులో ఉన్న మందిరంలో దేవుడి పరిచర్యను చేశాడు. నిజమే మనం కూడా హాన్నాలా కన్నీటితో, భారంతో ప్రార్థిస్తుంటాం. కానీ హాన్నాలాంటి విశ్వాసం మనలో ఉన్నప్పుడే మనం అడిగినవాటిని పొందగలం.

'అంతట ఏలీ నీవు క్షేమముగా వెళ్లుము, ఇశ్రాయేలు దేవునితో నీవు చేసికొనిన మనవిని ఆయన దయచేయును గాక అని ఆమెతో చెప్పగా' (1సమూ 1:17). ఈ మాటల సన్నివేశ సందర్భం ఏదనగా అంతేకాదు హాన్నా 'దేవా! నీవు నాకు కుమారుడిని ఇస్తే, అతడిని తిరిగి నీ సేవకే సమర్పిస్తాను' అని మొక్కుబడి చేసుకుంది. ఇచ్చిన మాట ప్రకారం సమూయేలును దేవుడి సేవ కోసం మందిరంలోనే బాలుడిగా ఉన్నప్పుడే వదిలేసింది. ప్రార్థన అనేది విశ్వాసపు పునాదిపై ఆధారపడి పనిచేస్తుంది. 'నా హృదయములో నేను పాపమును లక్ష్యము చేసిన యెడల ప్రభువు నా మనవి వినకపోవును' (కీర్తన 66:18). మన మనసులో పాపం పెట్టుకుని, దేవుడికి వ్యతిరేక మైన పనులు చేస్తుంటే మాత్రం దేవుడు మన ప్రార్థన వినడు. కాబట్టి మనం దేవుడి సన్నిధిలో ప్రార్థన చేస్తున్నప్పుడు మొదటగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. దేవుడికి వ్యతిరేకమైన పాపం మన జీవితంలో ఉంటే, సరిచేసుకుని, చక్కదిద్దుకుని, వాటిని విడిచిపెట్టి, ప్రార్థన చేస్తే, తప్పకుండా దేవుడు మన ప్రార్థనకు జవాబు ఇస్తాడు. కాబట్టి ఎప్పటికప్పుడు దేవుడి పరిశుద్ధతలో మన ప్రవర్తనను గమనిస్తూ, పరిశుద్ధంగా జీవించేందుకు ప్రయత్నిద్దాం. దేవుడితో సరైన సంబంధాన్ని, ఆయనకు సన్నిహితంగా ఉండేందుకు మన విశ్వాసపోరాటం ఉండేలా చేసుకుందాం.

-పి.వాణిపుష్ప

# పిల్లలు ఇబ్బంది పడుతుంటే..

**కొంత మంది పిల్లలు రోజూ ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి తీవ్ర ఇబ్బంది పడుతుంటారు. గంటలతరబడి వాష్ రూంలోనే ఉండిపోతుంది. ఆకలి లేదంటారు . కొన్ని రోజులుగా చదువూ, ఆటలపై కూడా శ్రద్ధ తగ్గుతుంది. ఈ జీర్ణ సమస్యకు పరిష్కారంగా నిపుణులు కొని చిట్కాలు చెబుతున్నారు.**

ఉదయంపూట తీర్చుకునే కాలకృత్యాలు సవ్యంగా సాగితే జీర్ణశక్తి పెంపొందడమేకాదు, నిండైన ఆరోగ్యం సొంతమవుతుంది. రాత్రిపూట ఆరు ఎండు ద్రాక్షలను గ్లాసు నీటిలో నానబెట్టాలి. ఉదయాన్నే వాటిని ఆ నీటితో సహా తాగితే మంచిది. ఆలానే, రోజూ ఆరేడు గ్లాసుల నీటిని తాగడం పిల్లలకు అలవాటు చేయాలి. దీనివల్ల డీహైడ్రేషన్‌కి గురి కాకుండా ఉంటారు.



**వ్యాయామం..** ఉదయం లేదా సాయంత్రం పిల్లలను కాసేపు ఆరుబయట ఆడుకునేలా చేయాలి. ప్రస్తుతం స్మార్ట్ స్క్రీన్‌లకు అలవాటుపడిన చిన్నారుల శరీరానికి తగిన వ్యాయామం లేక కండరాల్లో కదలిక తగ్గింది. ఆడుకోనివ్వండి లేదా అర గంటసేపు స్కిప్పింగ్, సైక్లింగ్ వంటివి అలవరిస్తే చాలు. వీటితో పలురకాల ఆరోగ్య కరమైన ప్రయోజనాలు చిన్నారులకు అందుతాయి. వారి కిష్టమైన క్రీడలు లేదా డ్యాన్స్ వంటి వాటిలో ప్రోత్స హించినా మంచిదే.

**నెయ్యితో..** ఆరోగ్యకరమైన కొవ్వు పుష్కలంగా ఉండే నెయ్యి ప్రతి రోజు పిల్లలకు రెండు చెంచాలు ఆహారంతో కలిపి అందించాలి. కప్పు గోరువెచ్చని పాలల్లో అరచెంచా నెయ్యి కలిపి ఉదయాన్నే పట్టిస్తే మంచిది. ఇందులోని పోషకాలు పేగుల్లోని వ్యర్థాలను బయటకు పంపించడానికి తోడ్పడతాయి. అలాగే కప్పు గోరువెచ్చని పావుచెంచా శొంఠిపొడి లేదా చెంచా తేనె కలిపి పొద్దున్నే తాగించినా ప్రయోజనం ఉంటుంది.❑

# ప్రొటీస్‌తో సిరీస్‌కు షమీ డౌటే!




**ముంబయి:** దక్షిణాఫ్రికాతో టూర్‌కువెళుతున్న టీమిండియాలో స్టార్ పేసర్‌మహ్మద్ షమీ దూరం అవుతుండటంతో భారత జట్టుకు షాక్ తగిలిందనే చెప్పాలి. టెస్ట్ సిరీస్‌కు మాత్రమే ఎంపికయినషమీ ప్రస్తుతం చీలమండ గాయంతో బాధపడుతున్నాడు. ప్రస్తుతం ఆతడు ముంబయిలోని స్పోర్ట్స్ ఆరోథపెడిక్ స్పెషలిస్టువద్ద చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం. దక్షిణాఫ్రికాతో టీమిండియా రెండు టెస్టులు ఆడనుండగా తొలిమ్యాచ్ ఈనెల 26న ప్రారంభం అవుతుంది. ఈ బాక్సింగ్‌డే టెస్ట్‌కు షమీ అందుబాటులో ఉండటం అనుమానంగా మారింది. ఈ సిరీస్‌కు 16 మంది సభ్యులతోకూడిన జట్టును అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ ప్రకటించింది. బిసిసిఐ ప్రకటనలోనే మహ్మద్‌షమీ ఫిట్‌నెస్ అంశం ప్రస్తావించింది. ఆతడు పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తేనే మ్యాచ్ ఆడతాడని కూడా ప్రకటించింది. అయితే చీలమండ గాయం మైదానంలో అయింది కాదని కొన్నాళ్లుగా చీలమండలో పెరిగిన గాయం స్పోర్ట్స్ ఆర్థోను కలిసేందుకు షమీ ముంబయికి వచ్చాడు. చికిత్స తర్వాత నేరుగా ఎన్సీయేకు వెళ్లి రిహ్యాబిలిటేషన్ తీసుకుంటున్నాడని కొందరు చెపుతున్నారు. బాక్సింగ్‌డే టెస్ట్ సమయానికి కోలుకోకపోతే సెలక్టర్లు ఆతడిని జట్టునుంచి తప్పించక తప్పదు. అందువల్లనే పరిమిత ఓవర్ల సిరీస్‌కు షమీని ఎంపికచేయలేదు. వన్డే ప్రపంచకప్‌లో 24 వికెట్లు తీసిన షమీ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇక దక్షిణాఫ్రికాకు భారత్ టీమ్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్; రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్‌కిషన్, కెఎల్‌రాహుల్; రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహనమద్ సిరాజ్, ముఖేష్‌కుమార్; మహనమద్ షమీ, జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణలుంటారు.




## నాలుగైదేళ్లు నా కెరీర్‌లో బ్లాక్‌డేస్!

-రవిచంద్రన్ అశ్విన్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా పర్యటనకు టీమిండియా సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ ఎంపికయ్యాడు. పరిమిత ఓవర్ల సిరీస్‌లకు కాకుండా టెస్టులకు మాత్రమే ఎంపికయ్యాడు. వరల్డ్‌కప్ టీమ్‌లో ఉన్నప్పటికీ కేవలం ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడాడు. మెగా టోర్నీకి ఎంపికవుతాడని ఎవ్వరూ అనుకోలేదు. నాలుగేళ్లనుంచి జట్టులో సుస్థిరమైన స్థానం సాధించడంలో ఇబ్బందులు పడుతున్నాడు. తాను మానసికంగా ధృఢంగా మారేందుకు నిపుణులసాయం కూడా తీసుకున్నట్లు అశ్విన్ తెలిపాడు. క్లిష్టపరిస్థితులు ఎదురయినపుడు ఇబ్బంది పడకుండా తట్టుకోగల సమర్థుడినేమీ కాదు. నాలుగైదేళ్లు నా కెరీర్‌లో గడ్డురోజులను చవిచూసానని అన్నాడు. మానసికంగా లంగా మారేందుకు నిపుణులు, ఇతరుల సాయం తీసుకున్నా. తానిప్పుడు ఎంతో ఆత్మవిశ్వాసంతో ఉన్నానని, క్రరికెటర్‌గా వచ్చే ఐదేళ్లు ఎలా ఉండాలనే దానిపై ఎప్పటికప్పుడు సిద్ధమవుతానని అన్నాడు. దానికోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటానన్నాడు. బానయంటింగ్‌లోనూ నాభాగస్వామ్యం అవసరమని భావించినపుడు యుఎస్‌ఎ వెళ్లి బేస్‌బాల్‌తోకూడా ప్రాక్టీస్‌చేసానన్నాడు ఎప్పుడయితే ఆసక్తి పోతుందే ఆక్షణమే గేమ్‌కు వీడ్కోలు చెపుతానన్నాడు. అందరికీ ధనయవాదాలు చెప్పేసి జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభిస్తానని అశ్విన్ అన్నాడు. వన్డేప్రపంచకప్‌ఫైనల్‌లో అశ్విన్‌కు ఛాన్స్‌వస్తుందని భావించినా కెపన్టెన్ రోహిత్‌మార్పులు లేకుండా సెమీస్ జట్టుతోనే బరిలోకి దిగాడు. ఫైనల్‌లో ఆడకపోవడంపై వందలాదిగా సందేశాలు వచ్చాయని, ఒకదశలో ఫోన్ పక్కన పెట్టేశానని అన్నాడు ఛాన్స్‌వస్తే ఫైనల్‌లో ఆడేందుకు తానెప్పుడూ సిద్ధమేనన్నాడు.

# మహిళా ప్రీమియర్‌లీగ్‌కు సర్వంసిద్ధం

### వేలానికి 30 స్లాట్లు

### 165 మంది పేర్లనమోదు

**న్యూఢిల్లీ:** టాటా మహిళాప్రీమియర్‌లీగ్ రెండో ఎడిషన్ వేలానికి సంబంధించి జాబితాలను విడుదలయ్యాయి. మొత్తం 165 మంది క్రికెటర్లు తమ పేరు నమోదుచేసుకున్నారు. ఈనెల 9న ముంబయి వేదికగా ఈ వేలం జరుగుతుంది.మొత్తం 165 మందిలో 104 మంది భారత క్రికెటర్లు కాగా 61 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు.మరో 15 మంది అసోసియేట్ దేశాలనుంచి కూడా తమ పేర్లు నమోదుచేసుకున్నారు. అయితే 56 మంది మాత్రమే క్యాప్డ్ ప్లేయర్లు అయితే 109 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు ఉన్నారు. జాతీయ జట్టు తరపున ఆడినవారిని క్యాప్డ్‌ప్లేయర్లు, నేషనల్ టీమ్‌కు ఆడనివారిని అన్‌క్యాప్డ్‌గా పరిగణిసానతరు ఐదు ఫ్రాంచైజీ జట్లు వేలంలో పాల్గొంటాయి. 30 స్లాట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. వీటిలోనూ 9 స్లాట్లుఓవర్సీస్ ప్లేయర్లవే. ఢిల్లీకేపిటల్స్ మూడు స్లాట్లకోసం 2.25 కోట్లు, గుజరాత్ జెయింట్స్ పది స్లాట్లకోసం 5.95 కోట్లు, ముంబయి ఇండియన్స్ ఐదు స్లాట్లకోసం 2.1 కోట్లు, ఆర్సీబీ ఏడు స్లాట్లకోసం 3.35 కోట్లు, యూపి వారియర్స్ ఐదు స్లాట్లకోసం నాలుగు కోట్లను వెచ్చించనున్నాయి. దీంద్రా డాటిన్, కిమ్ గార్త్ అత్యధికంగా రూ.50 లక్షలతో వేలంలోకి వస్తున్నారు. గత ఏడాది డాటిన్‌ను 60 లక్షలకు గుజరాత్ కొనుగోలుచేసింది. డాటిన్‌ప్లేస్‌లో జట్టులోకి వచ్చిన గార్త్‌ను కూడా గుజరాత్ వదిలేసింది. మరో నలుగురు ప్లేయర్లు 40 లక్షలతో తమ పేరునమోదుచేసుకున్నారు. కనీసం పదిలక్షలతోకూడిన క్రికెటర్లు వేలంలోకి వచ్చారు.




## ఒకే ఇంటినుంచి ఇద్దరు గ్రాండ్ మాస్టర్లు




**చెన్నై:** అంతర్జాతీయ చదరంగంలోభారత ప్లేయర్లు ప్రజ్ఞానంద, ఆతడి సోదరి వైశాలిలు అరుదైన ఘనత సాధించారు. ఒకే ఇంటినుంచి ఇద్దరు గ్రాండ్ మాస్టర్లుగా అవతరించి రికార్డు సృష్టించారు. అంతర్జాతీయ చెస్ ఫెడరేషన్ ర్యాంకులప్రకారం వైశాలి 2500ప్లస్ రేటింగ్ పాయింట్లు సాధించి గ్రాండ్ మాస్టర్‌గా వచ్చింది. ఇప్పటికే ఆమె సోదరుడు ప్రజ్ఞానంద గ్రాండ్ మాస్టర్‌గా మారాడు. దీనితో ఒకే ఇంటినుంచి ఇద్దరు గ్రాండ్ మాస్టర్లు ఉన్నట్లయింది.

చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్, కోనేరు హంపి, హారిక ద్రోణవల్లి, బారువా, పెండ్యాల హారికృష్ణ తదితరుల చెంత ఇపుడు వైశాలిచేరింది. తెలుగు చెస్ ప్లేయర్లు హంపి, హారిక తర్వాత మూడో మహిళాగ్రాండ్ మాస్టర్‌గా వైశాలి నిలిచింది. తమిళనాడునుంచి తొలి మహిళా గ్రాండ్ మాస్టర్ మాత్రం వైశాలినే. తమిళనాడు సీఎం వైశాలికి శుభాకాంక్షలు తెలిపారు. వీరిద్దరూక్యాండెట్స్ టోర్నీకి అర్హత సాధించి రికార్డు సృష్టించారన్నాడు. చెస్‌ను క్రీడగా ఎంచుకోవాలనే వారికి నువ్వే స్ఫూర్తి అని తమిళనాడులోమహిళా సాధికారతకు నీవే నిదర్శనమని స్టాలిన్ కొనియాడారు.

## 100 మీటర్ల దూరం వెళ్లిన రింకూ సిక్సర్

**రాయ్‌పూర్:** టీమిండియా నయాబ్యాటింగ్ సెన్సేషన్ రింకూసింగ్ కొత్త రికార్డు సాధించాడు. నాలుగో టి20లో రింకూసింగ్ 29 బంతులతో నాలుగు ఫోర్లు రెండు సిక్స్‌లతో 46 పరుగులుచేసాడు. శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ వంటి బలమైన వికెట్లు పడిన సమయంలోక్రీజులోకి వచ్చిన రింకూ అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. టీమిండియా 174 పరుగులుచేయడంలో కీలకం అయ్యాడు. అయితే ఆమ్యాచ్‌లో రింకూ కొట్టిన ఓ సిక్సర్ ఏకంగా 100 మీటర్ల దూరం వెళ్లింది. దీనితో ఈసిరీస్‌లో భారీ సిక్సర్ కొట్టిన ఆటగాడిగా రింకూ సింగ్‌నిలిచాడు.

మ్యాచ్ అనంతరం తన పవర్‌హిట్టింగ్‌కు గల సీనరకెట్‌ను రింకూ బయటపెట్టాడు. రోజూ వ్యాయామం చేయడం, మంచి ఆహారాన్ని తీసుకోవడమే తన బలానికికారణమని అన్నాడు. మ్యాచ్‌ముగిసాక రింకూసింగ్, జితేష్ శర్మలు పరస్పరం మాట్లాడుకుంటూ నేను నీతో కలిసి జిమ్‌చేస్తున్నానని, మంచి ఫుడ్ తీసుకుంటున్నానని, బరువులు ఎత్తడంకూడా నాకిష్టం. అందుకే సహజంగా నాలో అంతపవర్ ఉంది అని రింకూ జవాబిచ్చాడు. మొత్తంగాచూస్తే 100 మీటర్ల దూరం రింకూసింగ్‌చేసిన సిక్సర్ అందరినీ ఆకట్టుకుంది.

# ఎగుమతులపై భారత్ ఫోకస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** నైజీరియా, ఇథియోపియా, ఘనా వంటి సహారా ప్రాంత ఆఫ్రికా దేశాలు, ఇతరత్రా గల్ఫ్ దేశాలకు ఎగుమతులను పెంచుకోవడంపై భారత్ మరింతగా దృష్టిపెడుతోంది.

ఇందులో భాగంగా టారిఫ్‌యేతర అవరోధాలను తొలగించడంపై కేంద్ర వాణిజ్య శాఖ కసరత్తు చేస్తోంది. దీనికోసం గణనీయస్థాయిలో ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలున్న సహారా ప్రాంత దేశాలు, గల్ఫ్ దేశాల్లోని భారతీయ మిషన్‌లతో వర్చువల్ సమావేశాలు నిర్వహించినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఆయా దేశాలతో ఆర్థిక, వ్యాపార సంబంధాలు, ఎగుమతుల స్థితిగతులు, టారిఫ్‌యేతర అడ్డంకులు మొదలైన వాటి గురించి చర్చించినట్లు వివరించారు. సహారా ప్రాంత దేశాలకు సంబంధించి దక్షిణాఫ్రికా, భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2022-23లో దక్షిణాఫ్రికాతో మొత్తం 18.9బిలియన్ డాలర్ల వాణిజ్యం నమోదైంది. ఇందులో 8.5బిలియన్ డాలర్ల ఎగుమతులు ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో నైజీరియా 11.85బిలియన్ డాలర్ల వాణిజ్యం, 5.15 బిలియన్ డాలర్ల ఎగుమతులు, టోగో 6.6 బిలియన్ డాలర్ల వాణిజ్యం, 6 బిలియన్ డాలర్ల ఎగుమతులు, టాంజానియా 6.5 బిలియన్ డాలర్ల వాణిజ్యం, 3.93 బిలియన్ డాలర్ల ఎగుమతులు ఉన్నాయి. మిగతా ఆఫ్రికన్ దేశాల్లో మొజాంబిక్, అంగోలా, కెన్యా ఉన్నాయి. గల్ఫ్‌లో సౌదీ అరేబియా 52.76 బిలియన్ డాలర్లు, ఖతర్ 18.77 బిలియన్ డాలర్లు తదితర దేశాలతో అత్యధికంగా వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. ఎగుమతులకు ఊతమిచ్చే క్రమంలో ప్రధానంగా ఆహారం, ఎలక్ట్రానిక్స్, ఇంజినీరింగ్ వంటి రంగాలు, ప్రధాన మార్కెట్లపై దృష్టిపెట్టాలంటూ ఎగుమతిదార్లకు వాణిజ్య శాఖ సూచించింది. అలాగే అంతర్జాతీయంగా మరిన్ని ఎగ్జిబిషన్స్ వంటివి నిర్వహించవచ్చని పేర్కొంది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో ఎగుమతులు 7శాతం తగ్గి సుమారు 245 బిలియన్ డాలర్లకు, దిగుమతులు దాదాపు 9శాతం తగ్గి 392 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి.



## ముడిచమురుపై తగ్గనున్న విండ్‌ఫాల్ ట్యాక్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2 :** ముడిచమురుపై విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను ప్రతి టన్నుకు తగ్గిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. టన్నుకు 1300 నుంచి ఐదువేల రూపాయల వరకూ తగ్గించనున్నట్లు కేంద్రం సూచన ప్రాయంగా వెల్లడించింది. ముడిపెట్రోలియంపై 1300 రూపాయలుగాఉంది. ఈ మొత్తం ఇపుడు ఐదువేల నుంచి 6300 వరకూ తగ్గించేందుకు కేంద్రం కసరత్తులుచేస్తోంది. అలాగే జెట్ ఇంధనంపై సుంకం కూడా కిలో లీటరుకు 1.06 లక్షలుగా ఉంది. ఇపుడు ఆ మొత్తాన్ని 1.11 లక్షలుగా పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేసింది. నడుస్తున్న ధరలను పరిగణనలోనికి తీసుకుని ప్రతి పక్షం రోజులకు ఒకసారి విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను సరిచేస్తుంటారు. ప్రస్తుతం ముడిచమురు ధరలు బ్యారల్‌కు 82 డాలర్లుగా నడుస్తున్న సంగతి తెలిసిందే. గత పక్షంలో ప్రభుత్వం ఈ పన్నును పెట్రోలియంపై 6300 నుంచి 9800 వరకూ తగ్గించింది. అదే డీజిల్‌పై లీటరుకు రెండు రూపాయల నుంచి రూపాయికి తగ్గించింది. ఇక ఎగుమతి చేసే జెట్ ఇంధనంపై పెట్రోలును ఎలాంటి మార్పులు చేయకుండానే ఉంచింది. కేంద్ర ప్రభుత్వం మొదటిసారిగా 2022 జులైలో ఈ పన్ను విధించింది.




పెరుగుతున్న ముడిచమురు ధరలను పరిగణనలోనికి తీసుకుని ఈ పన్ను వసూలు చేసింది. దేశీయ ముడిచమురుపై ఈ ట్యాక్స్‌ను ప్రపంచస్థాయి బెంచ్‌మార్క్ ధరలు బ్యారల్‌కు 75 డాలర్లు దాటి పెరిగితే వసూలుచేసానతరు. డీజిల్, ఎటిఎఫ్ పెట్రోలు ఎగుమతులపై సుంకం పడుతుంది. ఉత్పత్తుల మార్జిన్‌లు బ్యారెల్‌కు 20 డాలర్లు దాటితే ఈసుంకం పడుతుంది. ఆసియా ట్రేడ్‌లో శుక్రవారం ధరలు నష్టాల్లోనే ఉన్నాయి. బ్రెంట్ ముడిచమురరు ఫ్యూచర్లు ఫిబ్రవరినాటి ధరలనుచూస్తే 0.2శాతం దిగజారి బ్యారెల్‌కు 80.72 డాలర్లుగా ఉన్నాయి. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియేట్ ముడిచమురు ధరలు 0.2శాతం తగ్గి 75.84 డాలర్లుగా నడుస్తున్నాయి.

## సావరిన్ గోల్డ్ బాండ్లను ఇలా రిడీమ్ చేయండి!

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశంలోని దాదాపు అందరూ గోల్డ్‌లో ఇన్వెస్ట్ చేయడానికి ఆసక్తి చూపుతారు. అయితే ఫిజికల్ గోల్డ్ స్టోరేజ్, ఇన్సూరెన్స్ వంటి అదనపు బాధ్యతలు ఉంటాయి. కానీ ఇలంటి ఇబ్బందులు ఏవీ లేకుండా ఫిజికల్ గోల్డ్‌కి ప్రత్యామ్నాయంగా వచ్చిన సావరిన్ గోల్డ్ బాండ్‌లు చాలా పాపులర్ అయ్యాయి. సావరిన్ గోల్డ్ బాండ్లు ఒక ప్రత్యేకమైన ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్. ఇందులో పెట్టుబడిదారుల ఫిజికల్ గోల్డ్ లేకుండానే గోల్డ్‌లో ఇన్వెస్ట్ చేయవచ్చు. ప్రభుత్వం జారీచేసిన, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్వహించే ఈ బాండ్లు మెచ్యూరిటీ తర్వాత నగదు అందిస్తాయి. పెట్టుబడిదారులు ఎస్‌జిబిలతో రెండు రిడమ్షన్ ఆప్షన్‌లు పొందుతారు. అవి ప్రీమెచ్యూర్ రిడమ్షన్, రిడమ్షన్ ఆన్ మెచ్యూరిటీ. బాండ్ జారీ చేసిన తేదీ నుంచి ఐదు సంవత్సరాల తర్వాత ప్రీ మెచ్యూర్ రిడమ్షన్ సాధ్యమవుతుంది. అయితే ప్రామాణిక మెచ్యూరిటీ పీరియడ్ ఇష్యూ తేదీ నుంచి ఎనిమిది సంవత్సరాలు. పూర్తి కాలానికి ముందు పెట్టుబడి నుంచి నిష్క్రమించాలని చూస్తున్న వారికి, ప్రీ మెచ్యూర్ రిడమ్షన్ ఆప్షన్ ఉంటుంది. కూపర్ పేమెంట్ తేదీకి ముప్పై రోజుల ముందు పెట్టుబడిదారులు సంబంధిత బ్యాంకు, ఎస్‌హెచ్‌సిఐఎల్ ఆఫీసులు, పోస్టాఫీసు లేదా ఏజెంట్‌ను సంప్రదించవచ్చు. కూపన్ పేమెంట్ తేదీకి కనీసం ఒక రోజు ముందు ఈ ప్రాసెస్ ప్రారంభించడం అవసరం. ప్రీమెచ్యూర్ రిడమ్షన్ ద్వారా వచ్చే ఆదాయం పెట్టుబడిదారు అందించిన బ్యాంకు అకౌంట్‌లో జమ అవుతుంది. బాండ్ మెచ్యూర్ కావడానికి ఒక నెల ముందు పెట్టుబడిదారులు ముందస్తు నోటీసు అందుకుంటారు. మెచ్యూరిటీ తేదీలో, మునుపటి మూడు పని దినాలలో బంగారం సగటు ముగింపు ధర ఆధారంగా లింక్ చేసిన బ్యాంకు అకౌంట్‌కు రిడమ్షన్ మొత్తం క్రెడిట్ చేస్తారు. రీపేమెంట్ తేదీకి ముందు మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛతతో బంగారం ముగింపు ధర సాధారణ సగటు ద్వారా రిడమ్షన్ ధర నిర్ణయిస్తారు. ఇండియా బులియన్ అండ్ జ్యుయెల్లర్స్ అసోసియేషన్ లిమిటెడ్ ఈ ధరలను ప్రచురిస్తుంది. ఎస్‌జిబిలకు టాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ ఉండదు. అయితే పన్ను చట్టాలను పాటించడం పెట్టుబడిదారుల బాధ్యత. ఎస్‌జిబి సురక్షితమైన పెట్టుబడి మార్గాన్ని అందిస్తున్నప్పటికీ, బంగారం మార్కెట్ ధర తగ్గితే కేపిటల్ లాస్ అయ్యే ప్రమాదం ఉంది. అయితే పెట్టుబడిదారులు మొదట్లో చెల్లించిన బంగారం యూనిట్లపరంగా నష్టపోరని గమనించడం చాలా ముఖ్యం.




## దేశంలో తగ్గిన నిరుద్యోగ రేటు..

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశవ్యాప్తంగా సెప్టెంబర్ త్రైమాసికంలో పట్టణ ప్రాంతాల్లో 15 యేళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారి నిరుద్యోగిత రేటు 6.6శాతానికి తగ్గింది. గతేడాది ఇదే కాలంలో ఇది 7.2శాతం నమోదైంది. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఒ) ప్రకారం, గత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో నిరుద్యోగిత రేటు 6.8 శాతంగా ఉండగా, ఏప్రిల్-జూన్‌లో 6.6శాతంగా ఉంది. పట్టణ ప్రాంతాల్లోని స్త్రీలలో 15 యేళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో నిరుద్యోగం రేటు 2023-24 ఆర్థిక సంవత్సరం జులై-సెప్టెంబర్‌లో 8.6శాతానికి వచ్చి చేరింది. యేడాది క్రితం ఇదే త్రైమాసికంలో 9.4శాతంగా ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్‌లో 9.1శాతం, జనవరి-మార్చిలో 9.2 శాతం, అక్టోబరు- డిసెంబర్ 9.6శాతం నమోదైంది. పట్టణ ప్రాంత పురుషులలో నిరుద్యోగిత రేటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై-సెప్టెంబర్‌లో 6శాతానికి తగ్గింది. యేడాది క్రితం ఇదే త్రైమాసికంలో ఇది 6.6శాతంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్‌లో 5.9శాతం ఉంది. 2022-23 జనవరి-మార్చిలో 6శాతం, అక్టోబర్-డిసెంబర్‌లో 6.5శాతంగా నమోదైంది. 2023 జులై-సెప్టెంబర్‌లో పట్టణ ప్రాంతాలలో 15 యేళ్లు, అంతకంటేఎక్కువ వయస్సు గల వ్యక్తుల్లో క్రియాశీల శ్రామికశక్తి 49.3శాతానికిపెరిగింది. యేడాది క్రితం ఇదే కాలంలో ఇది 47.9శాతంగా ఉంది. 2023 ఏప్రిల్-జూన్‌లో 48.8శాతం, 2022-23 ఆర్థికసంవత్సరం జనవరి-మార్చిలో 48.5శాతం, అక్టోబర్-డిసెంబర్‌లో 48.2శాతం నమోదైంది.



# వాణిజ్యం


## కస్టమర్లకు పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు గుడ్‌న్యూస్

**ముంబై, డిసెంబరు 2:** బ్యాంకులో డబ్బులు దాచుకోవాలని భావించే వారికి గుడ్‌న్యూస్ అందించింది. స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ గడువును మరింత కాలం పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. దీని వల్ల బ్యాంకులో డబ్బులు ఎఫ్‌డి చేయాలని భావించే వారికి ఊరట కలుగుతుందని చెప్పుకోవచ్చు. ప్రభుత్వ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటిగా ఉంటూ వస్తున్న పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు తాజాగా గుడ్ న్యూస్ అందించింది. బ్యాంకు స్పెషల్ ఎఫ్‌డి స్కీమ్ టెన్యూర్ 444 రోజులు. ఈ పథకం గడువు సాధారణంగా నవంబరు 30తో ముగియాల్సి ఉంది. అయితే ఇప్పుడు దీని గడువును 2024 జనవరి 31వరకు పొడిగించారు. అంటేమరో రెండు నెలల పాటు ఈస్కీమ్ అందుబాటులో ఉంటుందని చెప్పుకోవచ్చు.




## 5 బ్యాంకులపై ఆర్‌బిఐ జరిమానా

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించే సంస్థ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గత కొన్ని నెలలుగా ఆర్‌బిఐ చిన్న తప్పులను కూడా అస్సలు ఉపేక్షించడం లేదు. తాజాగా దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకుగా కొనసాగుతున్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బ్యాంకు ఆఫ్ అమెరికాతో పాటు మరో మూడు కో-ఆపరేటివ్ బ్యాంకులపై నిబంధనలు ఉల్లంఘించినందుకు చర్యలు చేపట్టింది. ఎన్‌ఆర్‌ఐల నుంచి డిపాజిట్లు సేకరణ విషయంలో రూల్స్ అతిక్రమించినందుకు హెచ్‌డిఎఫ్‌సి, బ్యాంకు ఆఫ్ అమెరికాలపై రూ.10వేల చొప్పున ఫైన్ విధించింది. ఇవి ఫెమా చట్టాలను ఉల్లంఘించాయని సెంట్రల్ బ్యాంకు పేర్కొంది. మానిటరీ పెనాల్టీ విధించడానికి ముందు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సదరు సంస్థలకు ముందుగా షోకాజ్ నోటీసులు జారీచేసింది. దీనికి సదరు బ్యాంకింగ్ సంస్థలు రాతపూర్వకంగా బదులిచ్చిన తర్వాత చర్యలు వచ్చాయి. ఇక కో-ఆపరేటివ్ బ్యాంకుల విషయానికి వస్తే ఇతర బ్యాంకులతో డిపాజిట్లను ఉంచడం విషయంపై గుజరాత్‌లోని ధృంగాధ్ర పీపుల్స్ కో-ఆపరేటివ్ బ్యాంకుపై రూ.లక్షజరిమానా విధించబడింది. అలాగే నిబంధనలు పాటించనికారణంగా బీహార్‌లోని పాట్లీపుత్ర సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకుపై రెగ్యులేటర్ రూ.1.50 లక్షల జరిమానా విధించింది. చివరిగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని మండల్ నాగరిక్ సహకారి బ్యాంకుకు నిబంధనలు పాటించనందుకు రిజర్వ్ బ్యాంకు 1.50 లక్షల రూపాయల జరిమానాను విధించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.